అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం1-5-2024 సమగ్ర తెలుగు దినపత్రిక


సంపుటి: 10 సంచిక: 71 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల: 6.50

మోడీ తెలంగాణకిచ్చింది గాడిదగుడ్డే

బీజేపీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు


ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలే..ఆలోచన చేయాలే..

- సెమీఫైనల్‌లో కేసీఆర్‌ను చిత్తుగా ఓడించాం
- ఫైనల్స్‌లో మోడీని గుజరాత్‌కు, బీజేపోళ్లను సూరత్‌కు పంపాలే..
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందానికి కేసీఆర్ వ్యాఖ్యలే నిదర్శనం
- ఇది గమనించే కాంగ్రెస్‌కు కమ్యూనిస్టుల మద్దతు : జమ్మికుంట, రేగొండ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కరీంనగర్‌లో రాజేందర్‌రావును, వరంగల్‌లో కడియం కావ్యను గెలిపించాలని విజ్ఞప్తి



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జమ్మికుంట/భూపాలపల్లి

"పదేండ్లలో మోడీ తెలంగాణకు ఇచ్చింది గాడిదగుడ్డే.. బీజేపీ మళ్లీ గెలిస్తే దేశానికే ప్రమాదకరం.. రిజర్వేషన్లను ఎత్తేస్తారు.. 400 సీట్లలో గెలిపిస్తే రాజ్యాంగాన్నే మారుస్తామని చెబుతున్నారు.. సెమీ ఫైనల్లో కేసీఆర్‌ను ఓడించాం.. ఫైనల్లో గుజరాత్ గులాములను ఓడిస్తాం.. మోడీని గుజరాత్‌కు, బీజేపోళ్లను సూరత్‌కు పంపాలి.. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం జరిగిందనేందుకు ...2లో





మీ గుర్తుగా మా గుండెలల్లో నెత్తుటి స్థూపాలు కడతాం

చికాగో అమరులకు ఈ మేడే సందర్భంగా ఇంతకు మించిన నీరాజన మేముంటుంది? ఓ యువ కవి రాసిన పై గీత చరణం వయసు తక్కువే. కాని దానిలో దాదాపు ఒకటిన్నర శతాబ్దాల చరిత్ర ప్రతిధ్వనిస్తోంది. పెట్టుబడి పొట్టన పెట్టుకున్న ఆ వీరులను ఇన్నేండ్లుగా ప్రపంచ కార్మికోద్యమం కంటిపాపలకన్నా భద్రంగా చూసుకుంటున్నది. ఉరితీయబడ్డ ఆ శిరస్సులు అస్తమించిన రోజు నుండే ప్రశ్నలెన్నో ఉదయిస్తూనే ఉన్నాయి. దానికి ముందూ, ఆ తర్వాత కూడా ఎందరో కార్మిక నాయకుల్ని, సాధారణ కార్మికులను రాజ్యం మట్టుబెట్టింది. యంత్రాల విధ్వంసానికి పాల్పడ్డ లుడ్డైట్‌లను 1812, 1813లో కాల్చిచంపింది బ్రిటన్ ప్రభుత్వం. ఆ దేశ సిఆర్‌పీసీనే సవరించి యంత్రాన్ని ధ్వంసం చేసినా ఉరిశిక్షలు ఖాయం చేసింది. 1971లో పారిస్ కమ్యూన్‌ను అణిచివేసేందుకు విమానాల ద్వారా బాంబులు కురిపించింది ఫ్రెంచ్ ప్రభుత్వం. ఇవి 1886కు ముందు ఘటనలు. 1940ల్లో నాజీ నరహంతకులను ఎదిరించేందుకు సోవియట్ పౌరులు రెండు కోట్ల మంది ఆహుతయ్యారు. వారి రక్తతర్పణే లేకుంటే వలస వ్యవస్థ కూలిపోయేఉండేది కాదు. మన దేశంతో సహా ఎన్నో దేశాలు సామ్రాజ్యవాద దాస్య శృంఖలాల నుండి విముక్తి పొందేవేగావు. వేటికవే సాటిలేని త్యాగాలవి.

అయినా, మేడే అమరులెందుకు చిరస్మరణీ యులుగా నిలిచారు? ఎందుకంటే, వారు సవాలు చేసింది పెట్టుబడిదారీ వ్యవస్థను. ఆ వ్యవస్థకు ఇంధనం అదనపు విలువ. ఆనాడు అదనపు విలువ పిండుకోవడానికి అధిక పనిగంటలు ప్రధాన సాధనం. అందుకే దాన్ని

> కేంద్ర పాలకుల పుణ్యాన సాధించుకున్న హక్కులు, పెట్టుబడి కోసం వధ్య శిలపై ఎక్కించబడ్డాయి. ఇప్పటికే ఎన్నో బలయ్యాయి కూడా. సాంకేతి కంగా రేపు "మోడీ 3.0" పాలన వస్తుందా లేదా అనేదాని కంటే కార్పొరేట్ స్వామ్యాన్ని అంతమొందించే దిశగా కార్మికోద్యమం సాగాలి.

రక్తపుటేరుల్లో ముంచెత్తారు ఆనాటి అమెరికన్ పాలకులు. పెట్టుబడిదారులు తమ దోపిడీ పద్ధతులను ఎప్పటికప్పుడు పదును చేసుకున్నట్లే, కార్మికవర్గమూ రాటుదేలాలి కదా! ప్యారిస్ కమ్యూన్ వైఫల్యం తర్వాత కార్మిక, కర్షక ఐక్యత కీలకంగా ముందుకొచ్చింది. కార్మికవర్గం తనను తాను విముక్తి చేసుకోవాలంటే ఇతర కష్టజీవుల్నీ విముక్తి చేయాలి. "మధ్యయుగాల్లో మున్సిపాలిటీలను, కమ్యూన్‌లను ఉపయోగించుకుని ఫ్యూడల్ ప్రభువులపై విజయవంతంగా తిరగబడింది పెట్టుబడిదారీ వర్గం. అలానే ట్రేడ్ యూనియన్‌లను ఉపయోగించి పెట్టుబడిదార్లపై కార్మికోద్యమం దాడి చేయాల"ని మార్క్స్ ఆశించాడు. మన ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఏ స్థాయిలో ఉందో నేడు మనం సమీక్ష చేసుకోవడం మేడేకు శోభనిస్తుంది.

తెలుగు రాష్ట్రాలకు మే 13 కీలకం. విశ్వ గురువు వేషధారణో, జి-20 పటాటోపమో, 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్న ప్రచారమో విని, చూసి ఆ ఒక్క రోజూ ఏమరుపాటుకు లోనైతే దేశ ఆర్థిక వ్యవస్థ కార్పొరేట్ల వశమవడమేకాదు, భారత రాజ్యాంగమే మనువు పాలబడ్తుంది. ప్రభుత్వరంగ పరిశ్రమలు, ప్రభుత్వ సేవలు కలికానికి కూడా కనపడకుండా పోతాయి.

ఇటీవల ప్రచురితమైన సీఎస్‌డీఎస్-లోక్‌నీతి సర్వే ఈ ఎన్నికల్లో ఆర్థికాంశాలే కీలకం కానున్నాయని తేల్చింది. పరిమితమైన ఉపాధి అవకాశాలు, ఆకాశాన్నంటుతున్న ధరలు, పెచ్చరిల్లిన అవినీతి, పెరిగిన గ్రామీణ దారిద్ర్యం, దిగజారుతున్న గృహ వినియోగం కీలకంగా మారనున్నాయని ఆ సర్వే తేల్చింది.

మరోసారి ఎన్నికల సమరాంగణాన మేడే వచ్చింది. కేంద్ర పాలకుల పుణ్యాన సాధించుకున్న హక్కులు, పెట్టుబడి కోసం వధ్య శిలపై ఎక్కించబడ్డాయి. ఇప్పటికే ఎన్నో బలయ్యాయి కూడా. సాంకేతికంగా రేపు "మోడీ 3.0" పాలన వస్తుందా లేదా అనేదానికంటే కార్పొరేట్ స్వామ్యాన్ని అంతమొందించే దిశగా కార్మికోద్యమం సాగాలి. పోరాడేవారికి ఉరికొయ్యలు కొత్తకాదు. మేడే వీరులను ఉరితీసిన కొయ్యలే భగత్‌సింగ్‌నూ ఉరితీశాయి. వాటి సూక్ష్మ రూపం ఒక్కటే. ఆ వ్యవస్థనే రద్దుచేసి ఆ మృతవీరుల ఆశయాలకు కొత్త ఊపిరి పోస్తుంది రేపటి ఉదయం.

అబద్ధాల ప్రధానిది డంబాచారమే


అసలు సినిమా ముందుందట..అదేంటో బీజేపీ చెప్పాలి...

నిజానిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బీజేపీ బందిఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం బుక్‌లెట్ ఆవిష్కరణలో బీవీ రాఘవులు 11లో..

కాంగ్రెస్-బీఆర్ఎస్ తోడు దొంగలే..

రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలుతో మోసం

- రాజ్యాంగాన్ని గౌరవించే మొదటి వ్యక్తిని నేను..
- రాజ్యాంగంపై రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం మానుకోవాలి : మెదక్, జహీరాబాద్ ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మోడీ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ తోడు దొంగలని, తెలంగాణను దోచుకోవడంలో ఒకే గూటి పక్షులని, తెలుగులో వచ్చిన ట్రిపుల్ ఆర్ సినిమాలా రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో అధిక ట్యాక్స్‌లు వసూలు చేసి నల్ల ధనాన్ని ఢిల్లీకి పంపిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ...11లో

టెన్త్‌లో 91.31 శాతం ఉత్తీర్ణత

గతేడాది కంటే 4.71 శాతం పెరుగుదల

- బాలికలదే పైచేయి
- బాలుర కంటే 3.81 శాతం అధికంగా పాస్
- 8,883 మందికి పదికి పది సీజీపీఏ
- గతేడాది కంటే 2,720 మంది ఎక్కువ
- జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఫలితాలు విడుదలచేసిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్టీ ప్రాంగణంలో మంగళవారం విడుదల చేశారు. ఈ ఏడాది 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది 86.60 శాతం ఉత్తీర్ణత వచ్చింది. రాష్ట్రంలో పదో తరగతి ఫలితాల్లో గతేడాది కంటే ఇప్పుడు 4.71 శాతం ఉత్తీర్ణత పెరగడం గమనార్హం. రెగ్యులర్ విద్యార్థులు 4,94,207 మంది పరీక్షలకు హాజరుకాగా, 4,51,272 (91.31 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. బాలురు 2,48,999 మంది పరీక్షలు రాయగా, 2,22,656 (89.42 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. బాలికలు 2,45,208 మంది పరీక్షలకు హాజరైతే ...10లో

మోడీ తెలంగాణకిచ్చింది గాడిదగుడ్డే

(మొదటిపేజీ తరువాయి)

ఇటీవల కేసీఆర్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం.. బీఆర్ఎస్ ఎప్పటికైనా బీజేపీతో పోతుందని గమనించే బీజేపీని ఓడించేందుకు, దేశాన్ని రక్షించేందుకు కమ్యూనిస్టులు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు.." అని తెలంగాణ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం కరీంనగర్, వరంగల్, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గాల్లోని జమ్మికుంట, రేగొండ, బాలాపూర్, బడంగ్‌పేట, ఆర్కేపురం, సరూర్‌నగర్ సభల్లో మాట్లాడారు.

"నన్ను అరెస్టు చేసిన కేసీఆర్‌ను ఓ మూలకు పండబెట్టా. కారును తూకం వేయాల్సిందే. కారు షెడ్డుకు పోయింది.. అందుకే కేసీఆర్ బస్సు యాత్ర చేస్తుండు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయి. పార్లమెంట్ ఎన్నికల్లో ఒకరి మీద ఒకరు బలహీన అభ్యర్థులను పెట్టుకున్నారు. బీజేపీ ఓడిపోతేనే ప్రజలు గెలుస్తారు' అని అన్నారు. గుండు, అరగుండును గెలిపిస్తే.. ఏం చేశారని జమ్మికుంట సభలో రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి.. ఆలోచించి దేశం బాగు కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ తెలంగాణ ఏర్పాటునే పార్లమెంటులో అవమానించినా స్పందించని బండి సంజయ్‌కి సిగ్గూశరం లేదని అన్నారు. కర్నాటకకు చెంబు, ఆంధ్రప్రదేశ్‌కు మట్టి, నీళ్లు ఇచ్చినట్టే తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు.

హిందుత్వాన్ని వ్యాపార వస్తువు చేసిన మోడీ

కేంద్రంలో బీజేపీ తన రాజకీయం కోసం రాముడిని, హిందుత్వాన్ని వ్యాపార వస్తువుగా చేసి ఓట్లు అడుగుతోందని, హిందూధర్మాన్ని అవమానపరుస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కల్యాణం కాకుండానే రాముడి తలంబ్రాల పేరుతో నెల రోజుల ముందే బీజేపీ వాళ్లు పసుపు కలిపిన బియ్యం ఇంటింటికీ పంచారని గుర్తు చేశారు. ఇది హిందూ సంప్రదాయాలను, శ్రీరాముడిని అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. ఐదేండ్లు ఎంపీగా వెలగబెట్టిన కరీంనగర్, నిజామాబాద్ ఎంపీలు చేసింది ఏమీ లేక రాముడి ఫొటోతో ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. హిందుత్వాన్ని రాజకీయ వ్యాపార వస్తువుగా వాడుకుంటున్న మోడీని గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం

తిక్కలోడు తిర్నాళ్లకు పోయినట్టుగా.. కేసీఆర్ బస్సు యాత్ర సాగుతోందని, కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా రావని, బీజేపీకి 200 సీట్లు వస్తాయని నిన్న ఖమ్మంలో చెప్పిన ఆయన.. వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో నామ నాగేశ్వర్‌ను మంత్రిని చేస్తానని అన్నారన్నారు. ఆ మాటల్లోనే రాబోయే రోజుల్లో బీజేపీకి మద్దతు ఇస్తానని ఒప్పుకున్నారని, అందులో భాగంగానే రాష్ట్రంలో సగం సీట్లలో బీజేపీ గెలుపునకు సహకరిస్తూ కాంగ్రెస్‌ను ఓడించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

దేశంలో బీజేపీ పాలనను అంతం చేద్దాం

దేశంలో బీజేపీ పాలనను అంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ సభలో రేవంత్ రెడ్డి అన్నారు. భూములు మింగిన అనకొండ ఆరూరి రమేష్‌ను ఓడించి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, అప్పుల కుప్పగా మార్చిందని, యువతను నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. అమిత్‌షాను కేసీఆర్ ఆవహించినట్టున్నారని, అందుకే గాంధీభవన్‌కు ఢిల్లీ పోలీసులను పంపిస్తున్నారని అన్నారు. తనను అరెస్టు చేయడానికి ఢిల్లీ పోలీసులు వచ్చినా, సరిహద్దులో ఉన్న సైనికులు వచ్చినా భయపడేది లేదన్నారు. హామీల గురించే అడుగుతుంటే అక్రమంగా కేసులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. గుజరాత్ పెత్తనానికి, తెలంగాణ పౌరుషానికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. పదేండ్లు ఏమీ చేయని కేసీఆర్‌కు కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు లేదని బడంగ్‌పేటలో అన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాలేడన్నారు. షెడ్డుకు పోయిన కారు ఇక రాదన్నారు.

ప్రశ్నించే తత్వం నుంచే విజ్ఞానం

- సైన్సును నిర్ణయించే స్థితిలో రాజకీయాలు
- దేశాభివృద్ధికి ఏఎస్‌రావు కృషి మరువలేనిది : సుందరయ్య విజ్ఞాన కేంద్రం చైర్మెన్ బీవీ రాఘవులు
- హైదరాబాద్‌లో 'మహామనిషి ఏఎస్‌రావు' టెలిఫిలిమ్ ప్రదర్శన



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రశ్నించే తత్వం నుంచే విజ్ఞానపు ఆలోచనలు వృద్ధి చెందుతాయని సుందరయ్య విజ్ఞాన కేంద్రం చైర్మెన్ బీవీ రాఘవులు నొక్కి చెప్పారు. ప్రశ్నించని చోట విజ్ఞానం పురోగమించదనీ, ఆ తత్వాన్ని చంపేస్తే దేశం ముందుకు పోదని స్పష్టం చేశారు. దేశంలో అశాస్త్రీయ భావజాలం వేగంగా విస్తరిస్తుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యువతలో ప్రశ్నించేతత్వాన్ని పెంచడమే లక్ష్యంగా ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ హోమిజే బాబా కమ్యూనిటీ హాల్‌లో ఏఎస్‌రావుపై చిత్రించిన 'మహామనిషి ఏఎస్‌రావు' టెలిఫిలిమ్‌ను ఈసీఐఎల్ ఎమ్‌డీ, చైర్మెన్ అనురాగ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం చిత్రాన్ని ప్రదర్శించారు. అంతకుముందు బీవీ రాఘవులు మాట్లాడుతూ..విదేశాల్లో ఉన్నత చదువులు చదివిన ఏఎస్‌రావు అక్కడ ఎన్నో అవకాశాలున్నప్పటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్‌ను ప్రపంచ దేశాల ముందు సూపర్ పవర్‌గా నిలపాలనే ధృఢ సంకల్పంతో స్వదేశానికి తిరిగొచ్చారని కొనియాడారు. సొంత ఆస్తులు కూడబెట్టుకోకుండా ఎలక్ట్రికల్ రంగంలో ఒక బ్రాండ్ ఇమేజ్‌ను ఈసీఐఎల్ ద్వారా సృష్టించారని ప్రశంసించారు. కానీ, మన దేశంలో నేటి పాలకులు ఒక్కో ప్రభుత్వ రంగ సంస్థను మింగేస్తున్నారని చెబుతూ.. ఐడీపీఎల్‌తోపాటు పలు సంస్థల స్థితిగతులను ప్రస్తావించారు. దేశంలో ఇంకా ప్రజాస్వామ్యం బతికి ఉండటం వల్లనే ఇప్పటివరకూ ఈసీఐఎల్ సంస్థ ఉండగలిగిందనీ, లేకపోతే దాన్ని కూడా ఎప్పుడో స్వాహా చేసేవారని చెప్పారు. దేశ ఎన్నికలకు అవసరమైన ఈవీఎంలను తయారు చేసిన ఘనత కూడా ఈసీఐఎల్‌దేనని గుర్తు చేశారు. రాజకీయ నేతలు తాము గెలిస్తే ఈవీఎంల గురించి మాట్లాడటం లేదనీ, ఓడిపోతే మాత్రం ట్యాపరింగ్, హ్యాకింగ్ అంటూ దాటవేస్తున్నారని చెప్పారు. రాజకీయాలను సైన్సు శాసించేస్థాయి మన దేశంలో పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాజకీయాలే సైన్సును నిర్ణయించే స్థితికి వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. అశాస్త్రీయ భావజాలం వేగంగా వ్యాప్తి చెందుతోందనీ, దీన్ని అడ్డుకోవాల్సిన అవసరం సమాజం ముందుందని నొక్కి చెప్పారు. మూఢ నమ్మకాలను తాటికాయంత అక్షరాలతో ప్రచారం చేసిన బాబారాందేవ్‌ను అంతే సైజు అడ్వర్టయిజ్‌మెంట్‌తో దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలంటూ సుప్రీం కోర్టు ఆదేశించటాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అనురాగ్ కుమార్ మాట్లాడుతూ..తన ముందు ఎన్నో మంచి అవకాశాలున్నా వాటన్నింటినీ వదులుకుని దేశం కోసం పరితపించిన మహోన్నతుడు ఏఎస్‌రావు అని కొనియాడారు. దేశం ఎలక్ట్రానిక్ రంగంలో ఈ స్థాయికి ఎదగడానికి వెనుక ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు. నేడు సంస్థల అధిపతుల్లో దేశభక్తి తరిగిపోయి కోశభక్తి పెరిగిందన్నారు. హైదరాబాద్ అంటే సైబర్‌సిటీ, రియల్ ఎస్టేట్‌గా మాత్రమే చూడొద్దనీ, ఎన్నికలకు అవసరమైన సామగ్రిని తయారు చేసిన, టీవీని అందించిన ఈసీఐఎల్ ఉందనే విషయాన్ని మరువొద్దని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీతో ఒరిజినల్ ఇంటలిజెన్సీపై ఎఫెక్ట్ పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్‌కు మానవత్వాన్ని అద్దేలా చూడాలని కోరారు. ప్రస్తుతం వస్తున్న కొన్ని బయోపిక్‌లు భయంగొల్పేలా, చరిత్రను వక్రీకరించేలా ఉంటున్నాయని వాపోయారు. వాటిని ఫక్తు రాజకీయ, మార్కెట్ కోణంలో తీసుకురావడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేశ్ మాట్లాడుతూ...104 ఇండియన్ నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌లను నిర్వీరామంగా నిర్వహించిన మనదేశంలో ఈ ఏడాది ఆ కార్యక్రమాన్ని ఆపేసిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సూడో సైన్స్ ప్రచారానికి నిధులు మళ్లించడమే దీనికి కారణమని తెలిపారు. అణురియాక్టర్‌కు అవసరమైన పరికరాలను తయారు చేసే శాస్త్ర సాంకేతిక స్వావలంబనను సాధించడంలో ఏఎస్‌రావు కృషి మరువలేని దన్నారు. దాశరథి ఫిలిం సొసైటీ అధ్యక్షులు ఎస్.వినయకుమార్ మాట్లాడుతూ..మహామనిషి ఏఎస్‌రావు టెలిఫిలిమ్ చిత్ర నిర్మాణంలో తమ సొసైటీ కీలక పాత్ర పోషించిందన్నారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల పదిన ఆ ఫిలిమ్‌ను ప్రదర్శిస్తామని, ఐదో తేదీన భగత్‌సింగ్‌పై నిర్మించిన ఫిలిమ్‌ను ప్రదర్శిస్తామని తెలిపారు. ఏఎస్‌రావుతో తాను చేసిన ఇంటర్వ్యూను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. ఏఎస్‌రావు నిరాడంబర జీవితాన్ని గడిపారని కొనియాడారు. అభ్యుదయ ఆర్ట్స్ ఈసీఐఎల్ శాఖ ఆధ్వర్యంలో పాండు, సోమయ్య, రుక్కయ్య ప్రదర్శించిన తులసి తీర్థం నాటకం ఆలోచింపజేసింది.

అంటరానితనం, కులం,మతం ప్రాణాలను రక్షించవు.. సాటిమనిషితో కలిసిమెలిసి ఉంటూ మానవత్వాన్ని ప్రదర్శించాలి అనే సందేశాన్ని ఆ నాటకం ఇచ్చింది. కార్యక్రమంలో ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పి.బి.చారి, అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు, మోగల్లు వాస్తవ్యులు బి.బలరాం, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మహామనిషి ఏఎస్‌రావు టెలిఫిలిమ్ డైరెక్టర్ రఘురాంచందర్, విజ్ఞాన వేదిక నాయకులు వెంకటసుబ్బయ్య, శివరామకృష్ణ, మల్లేశం, చల్లా లీలావతి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధమే..

- మోడీవన్నీ మోసపూరిత మాటలే.. : కూసుమంచి కార్నర్ మీటింగ్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



అబద్ధాల పునాదులపైనే బీఆర్ఎస్ పార్టీ నిర్మితమైందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే చెప్పేవన్నీ అబద్ధాలేనని అన్నారు. మోసపూరిత మాటలు, కట్టు కథలతో ఈ దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కూసుమంచి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి భట్టి ప్రసంగించారు. కేసీఆర్ చెప్పే అబద్ధాలను నమ్మని తెలంగాణ ప్రజలు బండకేసి కొట్టి మరీ ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకు న్నారని చెప్పారు. ఈ దేశ సంపద, వనరులను ప్రజలకు చెందకుండా తన సన్నిహితులైన క్రోని క్యాపిటలిస్టులకు మోడీ కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఈ పదేండ్లలో దేశ సంపదను ప్రధాని మోడీ, రాష్ట్ర సంపదను కేసీఆర్ దోచేశారని తెలిపారు. మరోసారి బీజేపీతో బీఆర్ఎస్ చేతులు కలిపి సంపదను దోపిడీ చేసే ప్రయత్నం చేస్తోంద'ని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన మోడీ ఒకవైపు.. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, దేశ సంపదను కాపాడాలనే రాహుల్ గాంధీ మరొకవైపు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. మనమంతా రాహుల్ గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురా ంరెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీని రూ. 10 లక్షలకు పెంచామని తెలిపారు. మార్చి ఒకటో తేదీ నుంచి 200 యూనిట్ల కన్నా తక్కువ విద్యుత్ వినియోగించే పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు ఇస్తున్నామని చెప్పారు. అర్హులకు రూ. 500కే గ్యాస్ ఇస్తున్నామని, ప్రతి నియో జకవర్గంలో నిరుపేదల కోసం 3,500 రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామన్నారు. కేసీఆర్ పదేండ్లలో ఏనాడైనా పంట నష్టాన్ని అంచనా వేశారా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫి కేషన్లు ఇస్తున్నామని, ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని వర్సిటీల్లో విద్యుత్, తాగు నీరు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా అక్కడే ఉండి చదువుకోవచ్చని వివరించారు. పదేండ్లపాటు ముఖ్యమంత్రిగా చేసిన పెద్దమనిషి కరెంటు కోతలపై అన్ని అబద్ధాలే మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సభలో అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, ఎంపీ రేణుకా చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు రాయల నాగేశ్వరరావు, మానుకొండ రాధా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లోని త్రాగునీరు, భోజనం సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉన్నత చదువులకు నిలయమైన ఓయూలో మౌలిక సదుపాయాల కల్పనలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. గత పది రోజులుగా విద్యార్థినీల వసతి గృహాల్లో నీటి కొరత తీవ్రంగా ఉన్నా అధికారులు సరిగ్గా పట్టించుకోకుండా వ్యవరించారని తెలిపారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇంత తీవ్రమైన ఎండల్లో సుమారు 700 మంది విద్యార్థినీలు ఉంటున్న ఒక వసతి గృహంలో కేవలం ఒక రిఫ్రిజిరేటర్ ఉందని పేర్కొన్నారు. అక్కడే ఉన్న మిగతా రెండు హాస్టళ్ల విద్యార్థులు కూడా ఇదే రిఫ్రిజిరేటర్‌పై ఆధారపడడం వల్ల రోజురోజుకూ సమస్య మితిమీరి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి విద్యార్థులు అనేక సార్లు నిరసనలు తెలిపినా, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి పరిష్కార చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ సమస్యలన్నిటికీ కరెంట్ సరఫరా లేకపోవడాన్ని కారణంగా చూపుతూ కాలక్షేపం చేస్తున్నారని తెలిపారు. జూన్ రెండో వారం నుంచి పీజీ విద్యార్థులకు నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (జాతీయ అర్హత పరీక్ష)ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

టెన్త్ ఫలితాల్లో నారాయణ విజయశంఖారావం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి ఫలితాల్లో నారాయణ స్కూల్స్ విజయశంఖారావం పూరించాయి. ఈ మేరకు నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఏడుగురిలో ఒకరికి పదికి పది జీపీఏ వచ్చిందని తెలిపారు. 12.5 శాతం మంది విద్యార్థులకు పదికి పది జీపీఏ సాధించారని పేర్కొన్నారు. 32,135 మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో ఏ గ్రేడ్ సాధించారని వివరించారు. సబ్జెక్టుల వారీగా 19,224 మంది విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించారని తెలిపారు. పదికి పది జీపీఏ, 9.8 ఆపైన సాధించిన విద్యార్థులు 1,707 మంది, 9.5 జీపీఏ ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 43 శాతం ఉన్నారని పేర్కొన్నారు. 9.0 జీపీఏ ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 65 శాతం ఉన్నారని తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన బ్రాంచీలు 65 శాతం ఉన్నాయని వివరించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజువారీ సిలబస్‌లో భాగంగా బోధించడం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. నారాయణ సీవో, స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ ప్రోగ్రామ్‌లతో బోధించడం కారణంగానే ఘనవిజయాలను సాధిస్తున్నామని తెలిపారు.

సీఐటీయూలో చేరిన సీడబ్ల్యూసీ హమాలీ కార్మికులు

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సీఐటీయూ నేతలు



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రంలో సెంటర్ వేర్ హౌసింగ్ బోర్డుకు చెందిన దాదాపు 200 మంది హమాలీ కార్మికులు, సొసైటీ అధ్యక్షుడు సోమగాని బాలరాజు బీఆర్‌టీయూ (బీఆర్ఎస్ అనుబంధం)కు రాజీనామా చేశారు. మంగళవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. హక్కుల సాధన, సౌకర్యాల కోసం హమాలీ కార్మికులను ఐక్యం చేసి సీఐటీయూ పోరాటం చేస్తుందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ గిడ్డంగి సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముతూ ప్రయివేట్ వ్యక్తులకు లాభాలు తెచ్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. దేశంలో కోట్లాది మంది హమాలీలు ఎగుమతి, దిగుమతి విభాగాల్లో పనిచేస్తున్నారని, వారి వల్ల ప్రభుత్వానికి, వ్యాపార సంస్థలకు ఆదాయం అందుతోందని చెప్పారు. కానీ, హమాలీలకు కనీసం ఉండటానికి ఇల్లు, పిల్లల చదువులకు ఆదాయం కూడా సరిపోవడం లేదని, సరైన వైద్యం అందడం లేదని తెలిపారు. హమాలీలను నాల్గో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హత ఉన్న వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు హమాలీలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గిడ్డంగులను కాపాడాలని, ప్రయివేట్ వ్యక్తులకు గిడ్డంగుల నిర్వహణ బాధ్యత ఇవ్వొద్దని అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు సోమగాని బాలరాజు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు యాకలక్ష్మీ, ఎం.శేఖర్, వి.సాయికుమార్, శేషగాని సైదులు, నరిగే జాణయ్య, అల్గాస్‌శ్యామ్, మొగిలి లింగయ్య, తొంటి వెంకన్న, లునావత్ శంకర్, కొమ్ముగాని శేఖర్, నకిరేకంటి పరమేశ్, సోమగాని భిక్షం, వీరబోయిన నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల్లో ఒక్కటీ నెరవేర్చలే

మాయ మాటలు చెప్పి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్

బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఒకటే : కొత్తగూడెం రోడ్ షోలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్


నవతెలంగాణ -కొత్తగూడెం



"కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదు. గిరిజనులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా పోడు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంది" అని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కే.చంద్రశేఖర రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో జరిగిన రోడ్డు షోలో కేసీఆర్ మాట్లాడారు. గిరిజన బిడ్డలకు పాలన అందాలని కొత్తగూడెం జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలను తగ్గిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. జిల్లా ఉండాలా.. తీసేయాలా.. అని సభికులను కేసీఆర్ అడిగారు. జిల్లా ఉండాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మోసపు వాగ్దానాల వల్ల రైతు బంధు, రైతు బీమా రాలేదని, తులం బంగారంతో కల్యాణ లక్ష్మి, మహిళలందరికీ మహాలక్ష్మి స్కీం ద్వారా రూ.2,500 నేటికీ అందలేద ని విమర్శించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ అయ్యిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారని, కానీ ఇప్పటికీ చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటలు కరెంట్ ఇచ్చామని, ఇప్పుడు కరెంట్ ఎప్పుడొస్తుందో.. ఎప్పుడు పోతుందో అయోమయంగా ఉందన్నారు. రైతులకు త్రీ ఫేస్ కరెంట్ కోసం కోట్లు ఖర్చుపెట్టామని, ఇప్పుడు కరెంట్ కోతలతో మోటార్లు కాలుతూ రైతులు గోస పడుతున్నారని తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న చిన్న గిరిజన గ్రామానికి ఆనాడు మిషన్ భగీరథ నీళ్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1.55 ఎకరాల పోడు పట్టాలు ఇచ్చి, రైతు బంధు ఇచ్చామన్నారు. ఇప్పుడు పోడు రైతులకు రైతు బంధు వచ్చిందా.. అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారం చేస్తున్నారని, మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు సంపాదించాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య కాలంలో గిరిజన, ఆదివాసీలకు గుర్తింపు లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నడిబొడ్డున కోట్ల రూపాయలతో గిరిజన భవనాలు కట్టామని, సింగరేణి బిడ్డలకు సాయం, బోనస్, స్పెషల్ ఇంక్రిమెంట్.. ఇచ్చామని అన్నారు. సీఎం చోటే భాయ్... మోడీ బడే భాయ్ అంటూ విమర్శించారు. కేంద్రంలో 10 ఏండ్ల బీజేపీ పాలనలో ఒక్క హామీ నెరవేరలేదన్నారు. గోదావరి నీళ్లు ఎత్తుకుపోయి తమిళనాడుకు ఇస్తామని మోడీ అంటున్నారని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించాడు. సీతారామ ప్రాజెక్టు జిల్లాకు వరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టి, ఆటో డ్రైవర్లను వీధిన పడేసిందని ఆరోపించారు. తెలంగాణ సమస్యలు, తెలంగాణ నదులు మనకు దక్కాలంటే బీఆర్ఎస్ గెలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభలో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయదుందుభి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థ విజయదుందుబి మోగించింది. 1,402 మంది విద్యార్థులు పదికి పది జీపీఏను సాధించారని శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ చెప్పారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 9.8 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 2,803 మంది, 9.5 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 5,207 మంది, 9.0 జీపీఏ ఆపైన సాధించిన వారు 8,216 మంది ఉన్నారని వివరించారు. తమ విద్యాసంస్థలో 99.2 శాతం ఉత్తీర్ణత నమోదైందని చెప్పారు. వంద శాతం ఉత్తీర్ణత పొందిన తమ బ్రాంచ్‌లు 84 ఉన్నాయని అన్నారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో ఏ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 17,913 మంది ఉన్నారని వివరించారు. గ్రేడ్ పాయింట్స్ అయినా, మార్కులైనా పదో తరగతి ఫలితాల్లో ఎల్లప్పుడూ శ్రీచైతన్య నెంబర్‌వన్ స్థానంలో నిలుస్తుందని చెప్పారు.

ప్రతి విద్యార్థిపైనా వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సీ ఐపీఎల్, ఎంపీఎల్, ఐకాన్, సీబ్యాచ్, సివిల్స్, మెడికాన్, టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్‌లు, మైక్రోస్థాయి బోధనతోపాటు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులు శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులేనని అన్నారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులను ఆమె అభినందించారు.

రిజర్వేషన్లకు మరణశాసనం !

- అడిగిన వారికి 'నో'... అడక్కపోయినా 'ఎస్'
- అంతర్గత వర్గీకరణల పైనా దాటవేత
- కాంట్రాక్ట్ నియామకాలతో రిజర్వేషన్లకు తూట్లు
- కులగణనకూ అడ్డుపుల్లలు
- ఆది నుండీ ఆ వర్గాలపై బీజేపీకి చిన్నచూపే

7 మోసాలు!



న్యూఢిల్లీ : అణగారిన, అట్టడుగు వర్గాల ప్రజల రిజర్వేషన్లకు బీజేపీ మరణశాసనం లిఖిస్తోంది. అడిగిన వారిని రిజర్వేషన్లు ఇవ్వకుండా అడ్డుపుల్లలు వేస్తూ, అడగని వారిపై మాత్రం అమిత ప్రేమ కురిపిస్తూ వాటిని ఉదారంగా ఇచ్చేస్తోంది. అంతర్గత వర్గీకరణల ఊసే ఎత్తడం లేదు. ఉద్యోగాలను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేస్తూ రిజర్వేషన్ విధానానికి తూట్లు పొడుస్తోంది. అసలు బీజేపీ మొదటి నుండీ రిజర్వేషన్లకు వ్యతిరేకమే. రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయ పద్ధతిగా భావిస్తున్న కులగణనకు కూడా కమలదళం 'నో' అంటోంది.

చెప్పిందేమిటి?

సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తానని బీజేపీ దేశ ప్రజలకు హామీ ఇచ్చింది. సమాజంలో అట్టడుగు వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. రిజర్వేషన్లలో వర్గీకరణను అమలు చేస్తామని చెప్పింది. కానీ వీటిలో ఏ ఒక్క వాగ్దానాన్నీ ఆ పార్టీ నిలుపుకోలేదు.

అందరికీ న్యాయం ఒట్టి మాటే

రిజర్వేషన్ల కోసం దేశంలోని వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు జరిపారు. అనేక వర్గాల వారు అంతర్గత వర్గీకరణకు పట్టుబట్టారు. అందరికీ న్యాయం చేస్తామంటూ ఎన్నికలకు ముందు తప్పుడు హామీలు ఇవ్వడం, అవసరం తీరిన తర్వాత వాటిని విస్మరించడం బీజేపీకి అలవాటుగా మారింది. రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న ఏ వర్గానికీ మోడీ ప్రభుత్వంలో న్యాయం జరగలేదు. వర్గీకరణ కోసం రాజ్యాంగంలోని సెక్షన్ 341/3ని సవరించాల్సిన అవసరం ఉంది. ఈ డిమాండ్ అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నప్పటికీ కనీసం చర్చకు కూడా నోచుకోలేదు. వెనుకబడిన కులాలు, దళితులు, గిరిజనులు, ఇతర అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పిస్తే 50శాతం గరిష్ట పరిమితిని తొలగించాల్సి ఉంటుంది. అయితే బీజేపీ ప్రభుత్వం దీనిపై ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు.

అన్నీ కాంట్రాక్ట్ నియామకాలే

రిజర్వేషన్లను అమలు చేయడం మాట అటుంచి ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను భర్తీ చేసే విషయంలో కూడా మోడీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోంది. ఉద్దేశపూర్వకంగానే వాటిని ఖాళీగా ఉంచేస్తోంది. ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించుకుంటోంది. తద్వారా రిజర్వేషన్లు అనే పదానికి అర్థమే లేకుండా చేస్తోంది.

కులాల మధ్య చిచ్చు రేపి...

రిజర్వేషన్ల పేరుతో వివిధ వర్గాల వారు పరస్పరం దూషించుకుంటూ వీధుల్లో ఘర్షణలకు దిగడం పరిపాటిగా మారింది. దీనికి కారణం పాలకులే. తమ వర్గానికే రిజర్వేషన్లు ఇవ్వాలని పట్టుబట్టేలా ప్రజలను పాలకులు ప్రభావితం చేస్తున్నారు. కానీ వాస్తవానికి వేరే వారి అజెండా కోసం పనిచేసేలా వీరిని మార్చేస్తున్నారు. వివిధ కులాలు, వర్గాల మధ్య రిజర్వేషన్ మంటలు రేపి, వాటితో చలి కాచుకుంటున్నారు. చివరికి ఎవరికీ ఏమీ ఇవ్వరు. ప్రతి వారూ వంచనకు గురవుతున్నారు.

> **ఆది నుండి వ్యతిరేకమే**
>
> బీజేపీని ఆర్ఎస్ఎస్ రాజకీయాలు శాసిస్తున్నాయి. ఆర్ఎస్ఎస్ మౌలికంగా బ్రాహ్మణీయ సంస్థ. అందుకే అది మొదటి నుండీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది. వెనుక బడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలన్న మండల్ కమిషన్ సిఫార్సును ఆమోదించినప్పుడు కూడా ఏబీవీపీ, వీహెచ్‌పీ వంటి సంస్థల నుండి వ్యతిరేకత వ్యక్తమైంది. దీనిని మనం గమనించాల్సిన అవసరం ఉంది.

కులగణనకు ససేమిరా

అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చాలన్న ఉద్దేశంతో కర్నాటకలో నిర్వహించిన కులగణనను అంగీకరించేందుకు బీజేపీ నిరాకరించింది. కొత్తగా కులగణన చేపట్టేందుకు వారు సముఖంగా లేరు. సమగ్ర కులగణన చేపడితే జన సంఖ్య ఎంతో కచ్చితంగా అంచనా వేయవచ్చు. ప్రతి కులం వారి సామాజిక, ఆర్థిక ప్రతిపత్తిని తెలుసుకోవచ్చు. దీనివల్ల సరైన రిజర్వేషన్ విధానాన్ని రూపొందించుకోవచ్చు. అయితే ఈ శాస్త్రీయ విధానాన్ని బీజేపీ అంగీకరించలేదు.

అడగకపోయినా ఇచ్చేశారు

బ్రాహ్మణులు రిజర్వేషన్లు కోరకపోయినప్పటికీ బీజేపీ ప్రభుత్వం ఆ వర్గానికి కొత్తగా వాటిని కల్పించింది. దేశ జనాభాలో కేవలం 4శాతంగా ఉన్న వర్గానికి 10శాతం రిజర్వేషన్లు ఇచ్చింది. ఈ రిజర్వేషన్లు అమలు చేయడానికి ముందు వాటిపై కనీసం చర్చ జరపలేదు. ఎలాంటి అధ్యయనం నిర్వహించలేదు. కార్యనిర్వాహక ఆదేశాల ద్వారా నేరుగా రిజర్వేషన్లను అమలు చేశారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే ప్రస్తుతం అమలులో ఉన్న 50శాతం గరిష్ట పరిమితి ఈ రిజర్వేషన్లకు అడ్డంకి కాలేదు. ఇతర వర్గాలు రిజర్వేషన్ల కోసం ఆందోళన, పోరాటం చేస్తుంటే ఈ వర్గానికి అడగకపోయినా ఇచ్చేశారు. ఇతర వర్గాలు రిజర్వేషన్ల కోసం డిమాండ్ చేస్తుంటే వారికి ఆ తలుపులు మూసేశారు. ఈ రోజు రాజకీయ రంగంలో రిజర్వేషన్ రాజకీయాలు యుద్ధభూమిని తలపిస్తున్నాయి.

మోసపూరిత ఎత్తుగడ

మాదిగలు, బంజారాలు, కర్నాటకలోని బోవిస్‌లకు రిజర్వేషన్లు పెంచుతామని, ఆదివాసీలకు రిజర్వేన్లు ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. అయితే ఇది ఆయా వర్గాల వారిని వంచించి వారి ఓట్లు దండుకునేందుకు బీజేపీ వేసిన మోసపూరిత ఎత్తుగడ మాత్రమే. ప్రాథమికంగా బీజేపీ కులంపై ఆధారపడిన పార్టీ. అందుకే అది రిజర్వేషన్ విధానాలను వ్యతిరేకిస్తోంది. సామాజిక వాస్తవాలు, సమానత్వం, న్యాయం అనే మాటలను అది ఎంతమాత్రం పట్టించుకోదు.

వీటన్నింటినీ పరిశీలించిన తర్వాత కూడా బీజేపీ ఎవరి పక్షాన ఉన్నదో మనం అర్థం చేసుకోలేకపోతే మనలను మనమే ప్రశ్నించుకోవాల్సి ఉంటుంది. అట్టడుగు వర్గాల వారు బీజేపీని నమ్మితే గొర్రె కసాయిని నమ్మినట్లే అవుతుంది.



ముస్లింలకు మాత్రమే
పిల్లలుంటారా..?

- మోడీని ప్రశ్నించిన ఖర్గే



రాయ్‌పూర్ : ముస్లింలకు మాత్రమే పిల్లలు ఉంటారా..? అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ప్రశ్నించారు. ముస్లింలపై ప్రధాని మోడీ చేస్తున్న 'అధిక సంతానం', 'చొరబాటుదారులు' వంటి ఆరోపణలను ఖర్గే తిప్పికొట్టారు. 'మేం మెజార్టీ దిశగా వెళుతున్నాం. ఈ కారణం చేతనే మోడీ ఎప్పుడూ మంగళసూత్రాలు, ముస్లింల గురించి మాట్లాడుతున్నారు. మేం (కాంగ్రెస్) మీ సొమ్మును దొంగలించి ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి (ముస్లింలకు) ఇచ్చేస్తామని మోడీ ఆరోపిస్తున్నారు. పేదలకు ఎక్కువ మంది పిల్లలు ఉంటారు. ముస్లింలకే ఎక్కువ మంది పిల్లలు ఉంటారా? నాకు ఐదుగురు పిల్లలు' అని ఖర్గే చెప్పారు. మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లోని జంజ్గిర్-చంపా జిల్లాలో ఖర్గే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 'మోడీ ముస్లింలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారు? వారు కూడా ఈ దేశంలో భాగమే. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయవద్దు' అని ఖర్గే చెప్పారు.

55 ఏండ్ల పాటు దేశాన్ని కాంగ్రెస్ పరిపాలించిందని, ఏ ఒక్కరి మంగళసూత్రాన్ని దోచుకోలేదని ఖర్గే గుర్తు చేశారు. 'మేం బలవంతంగా పన్నులు వసూలు చేయలేదు. ప్రజల్ని జైల్లో పెట్టడానికి ఈడీ, సీబీఐలను దుర్వినియోగం చేయలేదు. సోనియా గాంధీ ఎంతో ధైర్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారు. అలాగే ఆహార భద్రత చట్టం కూడా తెచ్చాం. బీజేపీ ఇలాంటివి ఏమైనా చేసిందా?' అని ఖర్గే ప్రశ్నించారు.

మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, రాజీవ్‌గాంధీలతో మోడీని పోల్చలేమని ఖర్గే అన్నారు. 'వారు దేశానికి ఉక్కు ఫ్యాక్టరీలు, బొగ్గు గనులు, డ్యామ్‌లు, ప్రభుత్వ సంస్థలు తీసుకొచ్చారు. మోడీ ఏమీ చేశారు.. జస్ట్ జుమ్లాస్' అని ఖర్గే విమర్శించారు.



గంజాం జిల్లాలోని ఛత్రపూర్‌లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు హింజిలి స్థానం నుంచి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్

రాజ్యాంగాన్ని ముక్కలు చేస్తోన్న బీజేపీ

- రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ : బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని ముక్కలు చేస్తుందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో మంగళవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పేదలు, దళితులు, ఎస్టీ, బీసీలకు హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని.. కేంద్రంలో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే ముక్కలుగా చేసి, విసిరికొడుతుందని అన్నారు. పేదలు, దళితులు, గిరిజనులు, బీసీలకు రాజ్యాంగం మహాత్మాగాంధీ ఉపాధి పథకం, భూ హక్కులు, రిజర్వేషన్లు సహా పలు హక్కులను కల్పించిందని అన్నారు. మోడీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని విసిరికొట్టాలనే నిర్ణయానికి వచ్చిందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లకు వ్యతిరేకం కానప్పుడు .. ప్రభుత్వ సంస్థలను, రైల్వేలు, ఇతర సంస్థలను ఎందుకు ప్రయివేట్‌పరం చేస్తోందని విమర్శించారు. ప్రధాని మోడీ కేవలం 22 నుంచి 25 మంది పారిశ్రామిక వేత్తలను బిలియనీర్లుగా మారిస్తే .. కాంగ్రెస్ కోట్లాది మంది మహిళలను లక్షాధికారులను చేస్తుందని అన్నారు. భింద్ లోక్‌సభ (ఎస్సీ-రిజర్వ్‌డ్) స్థానం నుండి బీజేపీ సిట్టింగ్ ఎంపీ సంధ్యా రాయ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫూల్ సింగ్ బరయ్యను పోటీకి దింపింది.

పోల్ ఇండియా-2024

బీజేపీ ఓటమితోనే దేశ ఐక్యత

- దేశ ఉనికికే బీజేపీ ప్రమాదకరం.. అందుకే కాంగ్రెస్‌కు మద్దతు
- మోడీ పాలనలో రాజ్యాంగ సంస్థలు, స్వతంత్ర వ్యవస్థలు నిర్వీర్యం
- ఇండియా కూటమి లక్ష్యం ఎన్డీఏను గద్దె దించటం
- రఘురాంరెడ్డి గెలుపు బాధ్యత తీసుకుంటాం..
- 16 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు : సీపీఐ(ఎం) ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
- బీజేపీ పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు : రెవెన్యూ మంత్రి పొంగులేటి
- కాంగ్రెస్, కమ్యూనిస్టులకు అందుబాటులో ఉంటా : అభ్యర్థి రఘురాంరెడ్డి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తూ.. రాక్షస శక్తిగా ముందుకొస్తున్న బీజేపీని ఎదుర్కొనేందుకే కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఒకే వేదికపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడ్డారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో భువనగిరి పార్లమెంట్ స్థానం మినహా మిగిలిన 16 చోట్ల కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) ఖమ్మం పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు అభ్యర్థి రఘురాంరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు హాజరయ్యారు.

ఎన్డీఏను గద్దె దించడమే లక్ష్యం: తమ్మినేని వీరభద్రం

పదేండ్ల మోడీ పాలనలో దేశానికి ప్రమాద కరంగా మారిన ఎన్డీఏను ఈ ఎన్నికల్లో గద్దె దించడమే ప్రధాన లక్ష్యంగా ఇండియా కూటమి ఆవిర్భవిం చిందని తమ్మినేని అన్నారు. బీజేపీ విధానపరంగా దేశ ఉనికికే ప్రమాదకరమన్నారు. బీజేపీ వెనుక ప్రజల మధ్య విద్వేషాలను రగిల్చే ఓ ఫాసిస్టు సిద్ధాంతం ఉందని తెలిపారు. భారత రాజ్యాంగంలో ముఖ్య సారాంశమైన సమానత్వాన్ని.. రూపుమాపే సనాతన మనుధర్మాన్ని బీజేపీ ముందుకు తీసుకొస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అడ్డు తొలగించుకుంటే మనుధర్మాన్ని స్వేచ్ఛగా అమలు చేయాలనేదే బీజేపీ వ్యూహమని తెలిపారు. ప్రతిపక్షాలే కాదు, రాజకీయ పార్టీలన్నింటినీ నిర్వీర్యం చేసి ఏకవ్యక్తి రాజ్యంలా దేశాన్ని మార్చాలని మోడీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఆర్థిక దోపిడీని విశృంఖలం చేసేందుకు పూనుకుందని తెలిపారు. రాజ్యాంగ సంస్థలు, స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేసే చర్యలతో పాటు వాక్‌స్వాతంత్ర్యాన్ని సైతం హరించేలా బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. రాజకీయాలు వ్యాపారమయం అయ్యాయని, అధికారంలో ఉన్న పార్టీ చుట్టూ తిరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. రామ సహాయం రఘురాంరెడ్డి గెలుపు బాధ్యతను సీపీఐ(ఎం) స్వీకరిస్తుందని, ఆయన అందుబాటులో ఉండి ప్రజాసేవ చేసేలా చూస్తామని మాట ఇచ్చారు.

దేశ రక్షణకు ఏకం కావాలి : డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

దేశ రక్షణకు అందరం ఏకం కావాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తాను స్వయంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరానన్నారు. దేశ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా సంఘటితంగా వెళ్దామని ముందుకు వచ్చిన సీపీఐ(ఎం) నాయకత్వానికి భట్టి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సంపద ప్రజలకు చెందేలా చూడటమే కాంగ్రెస్, కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో పెడుతున్న బీజేపీని సాగనంపడమే ధ్యేయంగా ముందుకెళ్దామని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) సహకారం మర్చిపోలేను : రెవెన్యూ మంత్రి పొంగులేటి

తమ్మినేని సారథ్యంలో సీపీఐ(ఎం) సహకారంతోనే 2014లో తాను ఎంపీనయ్యానని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ విషయాన్ని తాను ఎప్పటికీ మర్చిపోనన్నారు. అలాగే రామసహాయం రఘురాంరెడ్డికి కూడా వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. దేశంలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాక కార్మికుల్లు కోరుకున్న పాలనను అందిస్తామన్నారు. అక్షింతల పేరుతో మాయ మాటలు చెప్పి బీజేపీ ఓట్లు దండుకోవాలని చూస్తుందని తెలిపారు. ఈసారి ఎన్డీఏ కూటమిని ఇంటికి పంపి.. నూటికి నూరుశాతం 'ఇండియా కూటమి' అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సీపీఐ(ఎం) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య ఎం.సుబ్బారావు, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వర్లు, వై.విక్రమ్, కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేశ్, మచ్చా వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్య, కె.పుల్లయ్య, బ్రహ్మచారి, కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, రాయల వెంకటేశ్వర్లు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మిక్కిలినేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నర్రా వారసుడు జహంగీర్‌ను గెలిపించండి



- భువనగిరిలో ఎర్రజెండాను ఆశీర్వదించండి
- ధనబలానికి, సేవాబలానికి మధ్య ఎన్నికలు
- ఆలోచించి ఓటు వేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి
- ప్రజల సమస్యలపై అవగాహన ఉంది : జహంగీర్
- పార్లమెంట్ పరిధిలో ఊరూరా ప్రచారం..
- కళాకారుల కళాజాతా

నవతెలంగాణ - నకిరేకల్

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో నర్రా రాఘవరెడ్డి వారసునిగా పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం)కు ఓట్లు వేసి ఎర్రజెండాను ఆశీర్వదించాలన్నారు. ధన బలానికి, సేవా బలానికి మధ్య జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజక వర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ధన బలంతో టికెట్లు సంపాదించుకున్నారన్నారు. వారు రాజకీయం చేసేది సేవ కోసం కాదని, వ్యాపారం చేసుకునేందుకని చెప్పారు. మంగళవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని కడపర్తి, ఓగోడు, నోముల, నకిరేకల్, మంగళపల్లితోపాటు తుంగతుర్తి తదితర ప్రాంతాల్లో భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కనపర్తి గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కళాకారుల కళాజాతాలు ప్రజలను చైతన్యపరిచాయి. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలో మతోన్మాద బీజేపీకి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయొద్దన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం)కు ఓటు వేయాలని అభ్యర్థించారు. సీపీఐ(ఎం) నుంచి పోటీ చేస్తున్న ఎండి.జహంగీర్ 35 ఏండ్లుగా ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యక్తి జహంగీర్ అని చెప్పారు. పోరాటాల గడ్డ భువనగిరి నుంచి ఎర్రజెండా అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఎన్నో త్యాగాలతో జిల్లా అభివృద్ధి కోసం కమ్యూనిస్టులు చేసిన కృషిని వివరించారు.

దేశంలో పదేండ్ల మోడీ పాలనలో అనేక వ్యవస్థలను దెబ్బతీశాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను లూటీ చేశారని విమర్శించారు. మోడీ మరోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని అమ్మేస్తాడని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం నిలబడదన్నారు. రాజ్యాంగాన్ని మార్చేస్తారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యే పరిస్థితి ఉందన్నారు. నూటికి 80శాతంగా ఉన్న హిందువులకు మోడీ, బీజేపీ ఏమి చేసిందని ప్రశ్నించారు. కేసీఆర్ నిరంకుశ విధానాలతో నయా నవాబుగా పాలన సాగించారని విమర్శించారు. రాష్ట్రానికి 7 లక్షల కోట్ల అప్పులు, కరువు అప్పగించాడని వివరించారు.

అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా: ఎండి జహంగీర్

పార్లమెంటు ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి ఎండి.జహంగీర్ అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం)కు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తమ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని తెలిపారు. తనకు భువనగిరి నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉందని, వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేసిన విషయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. నర్రా రాఘవరెడ్డి వారసునిగా తనను గెలిపించాలని కోరారు. పోరాడే కమ్యూనిస్టులకు ఆయుధం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల, నాయకులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్, ఒంటెపాక వెంకటేశ్వర్లు, యానాల కృష్ణారెడ్డి, బాచుపల్లి ప్రకాష్ రావు, ఆకుల భాస్కర్, చెన్నబోయిన నాగమణి, సాకుంట నరసింహ, ఒంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే అంకితం

- గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ప్రజాగొంతుకవుతారు: సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ -చిట్యాల టౌన్

నిత్యం ప్రజా ఉద్యమాలతో ప్రజాసేవకే అంకితమై పనిచేస్తున్న భువనగిరి నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ప్రజాగొంతుకై పనిచేస్తారని చెప్పారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని స్థానిక మేకల లింగయ్య భవనంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చకుండా ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేయడం సాధ్యం కాదని గుర్తించిన బీజేపీ.. మళ్లీ అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని మారుస్తామంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లుగా మోడీ ప్రభుత్వం ఆలయాలు, మతం పేరుతో రాజకీయాలు చేస్తోందని, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పీఠాధిపతులను సైతం రాజకీయాలకు వాడుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. 30 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమంలో ఉండి అనునిత్యం ప్రజాసేవకే అంకితమై ఉన్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను ప్రజలు ఆదరించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పార్లమెంటు సభ్యులుగా ఉన్న వ్యక్తులు కాంట్రాక్టులు, వ్యాపారాలు చేసుకుంటూ పార్లమెంట్లో ఏనాడూ ప్రజాసమస్యలను ప్రస్తావించలేదని గుర్తుచేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించినట్లయితే పార్లమెంట్లో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజన, శీలా రాజయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

గాజా మారణకాండపై

విద్యార్థుల ఆందోళనలు!



ఎం కోటేశ్వరరావు
8331013288

గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు వ్యతిరేకంగా అనేక చోట్ల ముఖ్యంగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో వెల్లడైన విద్యార్థుల నిరసన ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. దాని ప్రభావం ఇతర దేశాల మీద కూడా పడుతుండటంతో మొగ్గలోనే తుంచి వేయాలన్నట్లుగా అణచివేసేందుకు దమన కాండ జరుపుతున్నారు.జనాన్ని తప్పుదారి పట్టించేందుకు వక్రీకరణలతో ప్రచారం చేస్తున్నారు.విద్యార్థులకు ద్రవ్య పెట్టుబడి దారు జార్జి సోరోస్, ఇతరులు నిధులు అందచేస్తున్నారు. అది యూదు వ్యతిరేక ఆందోళన, బయటి వారు చేరారంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. విద్యార్థులు విశ్వవిద్యాలయాల ప్రాంగణాలలో గుడారాలు వేసుకొని నిరసన తెలుపుతున్నారు.వారికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జార్జి సోరోస్ కుటుంబానికి చెందిన సంస్థలు, రాక్‌ఫెల్లర్ సోదరుల నిధి, బ్యాంకర్ ఫెలిస్ గెల్‌మాన్ తదితరులు పెద్ద మొత్తంలో విరాళాలు ఇస్తున్నారన్నది ఆరోపణ. ఢిల్లీ శివార్లలో రైతుల ఆందోళనలో పాల్గొన్నవారి మీద కూడా ఇలాంటి నిందలే వేశారు. రైతులైన వారు ఖరీదైన కార్లలో ఎలా వచ్చారని ప్రచారం చేసినట్టుగానే అమెరికా విద్యార్థులకు అవసరమైన గుడారాలు, అక్కడ ఉంటూ తింటున్న పీజాలు, బర్గర్లకు డబ్బు ఎక్కడిది, ఆందోళనలో ఉన్నవారందరూ కలిగిన ఉన్నత కుటుంబాలకు చెందినవారు కాదా అంటూ ప్రశ్నిస్తున్నారు.పాలస్తీనియన్ల హక్కుల కోసం పనిచేసే వారిలో నెలకు 2,880 నుంచి 7,800 డాలర్ల వరకు స్టైఫండ్ పొందుతున్నవారు ఉన్నారని, విదేశీ నిధులు వస్తున్నాయని, విశ్వవిద్యాలయాల పరిసరాల్లో తిష్టవేసి వేరే పనిపాట లేకుండా ఆందోళనలను రెచ్చగొట్టేందుకు మాత్రమే పనిచేసే వారున్నారని ఇలా ఎన్నో ప్రచారాలు.

విద్యార్థులు, వారికి మద్దతిస్తున్న అకడమీషియన్లు ముందుకు తెస్తున్న డిమాండ్లేమిటి ? మొత్తంగా చూసినపుడు గాజా మీద ఇజ్రాయిల్ మారణకాండను తక్షణమే నిలిపివేయాలన్నది ప్రాథమిక అంశం.

> **గాజా పౌరులు ఎదుర్కొంటున్న ముప్పుకంటే తామెదుర్కొంటున్నది చాలా స్వల్పమని విద్యార్థులు బదులిస్తున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా వెయ్యి మంది బోధనా సిబ్బంది విశ్వవిద్యాలయ అధ్యక్షుడికి ఒక లేఖ రాశారు. సమాజంలో ఆర్థిక పరమైన అంశాలతో జరిగే ఆందోళనలకు విద్యార్థులు మినహాయింపు కాదు. గత కొద్ది రోజులుగా అమెరికా, ఐరోపాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఆర్థిక డిమాండ్లు లేవు. గాజాలో మారణకాండ సాగిస్తున్న యూదు దురహంకార ఇజ్రాయిల్, దానికి సంపూర్ణ వత్తాసు పలుకుతున్న తమ పాలక వర్గాలకు వ్యతిరేకంగా చైతన్యయుతంగా సాగిస్తున్న ఉద్యమం ఇది.**

ఇజ్రాయిల్‌తో సంబంధం ఉన్న లేదా ప్రస్తుత దాడులతో లబ్ధిపొందుతున్న ఆయుధ సంస్థలలో ఉన్న వందల కోట్ల డాలర్ల పెట్టుబడులను విశ్వవిద్యాలయాలు ఉపసంహరించాలి. కొలంబియా, హార్వర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు భారీ మొత్తాలలో ఇలాంటి కంపెనీలలో పెట్టుబడులు పెట్టి వచ్చిన లాభాలను సిబ్బందికి వేతనాలు, స్కాలర్‌షిప్పులు, ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. ఇజ్రాయిల్‌తో ఉన్న అకడమిక్ సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలి. గాజాలో దాడుల నిలిపివేతతో సహా మానవహక్కుల పరిరక్షణ ఉద్యమాలకు విశ్వవిద్యా లయాలు మద్దతివ్వాలి. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న విద్యార్థులపై దమనకాండ నిలిపివేయాలి. విశ్వవిద్యాల యాల పెట్టుబడులను ఉపసంహరించు కోవాలన్న డిమాండ్ కొత్తదేమీ కాదు. గతంలో దక్షిణాఫ్రికాలో జాత్యహంకార పాలకులతో, ప్రభుత్వాలతో సంబంధాలున్న సంస్థల నుంచి 155 విశ్వవిద్యాలయాలు పెట్టుబడులను వెనక్కు తీసుకున్నాయి, సంబంధాలను తెగతెంపులు చేసుకున్నా యి. అంతే కాదు అమెరికాలో ప్రయివేటు జైళ్ల నిర్వహణ కంపెనీలు, పర్యావరణానికి హానిచేసే చమురు కంపెనీలలో పెట్టుబడులను కొన్ని విద్యాసంస్థలు వెనక్కు తీసుకున్నాయి. ఇక ఇజ్రాయిల్ దుశ్చర్యలను సమర్థించేవారు దానితో సంబంధాలున్న సంస్థల నుంచి పెట్టుబడులను వెనక్కు తీసుకోవటం చట్టవిరుద్ధం, ఇజ్రాయిల్ నాశనాన్ని కోరుకోవటమే అని వాదిస్తున్నారు.



విద్యార్థుల ఆందోళన ఒక్క అమెరికాకే పరిమితం కాలేదు, ఐరోపాకూ విస్తరించాయి.లండన్ విశ్వవిద్యాలయ కాలేజీ విద్యార్థులు ప్రదర్శన చేశారు. గాజా మారణకాండ నిలిపివేయాలని, ఇజ్రాయిల్ నేరాలకు నిధులు ఇవ్వరాదంటూ బ్రిటన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఫ్రెంచి రాజధాని పారిస్‌లోని ప్రఖ్యాత పో యూనివర్సిటీలో పాలస్తీనా అనుకూల విద్యార్థుల ప్రదర్శనకు పోటీగా ఇజ్రాయిల్ అనుకూలురు రావటంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. పాలస్తీనా అనుకూలురు కాంపస్‌లోని భవనాన్ని ఆక్రమించి జెండాలను ఎగురవేశారు. విశ్వవిద్యాలయ పాలకవర్గం ఇజ్రాయిల్ దుశ్చర్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. అన్ని విశ్వవిద్యాలయాలకూ ఆందోళన విస్తరించనున్నదని చెప్పారు. టర్కీ, ఆస్ట్రేలియాలో కూడా నిరసన వెల్లడైంది.కెనడాలోని మాంట్రియల్, కాంకోర్డియా విశ్వ విద్యాలయాల విద్యార్థులు కూడా ఆందోళనకు దిగారు. పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ మెక్‌గిల్ విశ్వ విద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు 5,964(మొత్తంలో 80 శాతం) మంది ఆమోదించిన విధానాన్ని విశ్వవిద్యాలయం గౌరవించాలని డిమాండ్ చేస్తూ ధర్నా ప్రారంభించారు.ఇజ్రాయిల్ కంపెనీలలో ఉన్న పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని, సంబం ధాలను తెంచుకోవాలని కూడా ఆమోదించిన విధానంలో ఉందని వారు గుర్తు చేశారు. విద్యార్థుల అభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌పై విచారణ ముగిసేవరకు పాలస్తీనాకు అనుకూలంగా ఎలాంటి వివాదాస్పద విధానాన్ని ఆమోదించకూడదని విశ్వ విద్యాలయ విద్యార్థి సంఘాన్ని క్విబెక్ ఉన్నత న్యాయ స్థానం ఆదేశించింది.దీన్ని అవకాశంగా తీసుకొని విశ్వ విద్యాలయం విద్యార్థులను బెదిరిస్తున్నది. ఇజ్రాయిల్ కు యుద్ధ విమానాలను సరఫరా చేసిన లాక్‌హీడ్ మార్టిన్, సాఫ్రాన్ అనే ఒక ఫ్రెంచి కంపెనీలో రెండు కోట్ల డాలర కుపైగా ఉన్న మెక్ గిల్ విశ్వవిద్యాలయ పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ఓటింగ్ ను గౌరవించేంత వరకు ధర్నా కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.లండన్‌లో వివిధ తరగతులకు చెందిన వారు రెండులక్షల మంది ప్రదర్శన చేశారు. పాలస్తీనాకు సంఘీభావంగా జరుగుతున్న వాటి లో ఇది పన్నెండవది. ప్రతి ప్రదర్శనలో కొత్తవారు చేరుతు న్నారని నిర్వాహకులు వెల్లడించారు. అమెరికాలో విద్యా ర్థులు వీధుల్లోకి రావటం తమనెంతో ఉత్తేజపరిచిందని చెప్పారు.

అమెరికా విశ్వవిద్యాలయాల్లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్నదని ఆరోపించిన అధికార యంత్రాంగం ఆ సాకుతో విద్యార్థులను అణచేందుకు పూనుకుంది.పలు చోట్ల వందలాది మందిని అరెస్టు చేసింది, అనుమతి లేకుండా ప్రాంగణాలలో ప్రవేశిం చారంటూ తప్పుడు కేసులు బనాయించింది. గుడారాలను తొలగించి ధ్వంసం చేసింది. ఈ చర్యలకు నిరసగా బోస్టన్ తదితర చోట్ల అనేక మంది విద్యార్థులకు మద్దతుగా నినాదాలు చేశారు. తమ కాలేజీతో సంబంధం లేని వారు విద్యార్థుల్లో చొరబడి యూదు వ్యతిరేకతను రెచ్చగొట్టారని, యూదులను చంపాలని ప్రేరేపించారని, దీన్ని సహించేది లేదంటూ కాలేజీ యాజమాన్యం ప్రకటన చేసింది. అలాంటిదేమీ లేదని విద్యార్థులు ఖండించారు. ఇజ్రాయిల్ అనుకూల ప్రదర్శకులే రెచ్చగొడుతూ మాట్లా డారని పేర్కొన్నారు.మసాచుసెట్స్ సాంకేతిక సంస్థ కూడా అలాంటి ఆరోపణలే చేసింది. తొలుత కొలంబియా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిరసన ప్రారంభించారు. తరువాత దేశమంతటా వ్యాపించింది. దక్షిణ కాలిఫోర్ని యా విశ్వవిద్యాలయం పట్టాల ప్రదాన కార్యక్రమాన్ని అడ్డుకుంది. సినీదర్శకుడు జాన్ ఎం చు ప్రధానవక్తగా చేయాల్సిన ప్రసంగాన్ని రద్దు చేశారు. పాలస్తీనియన్లకు బహిరంగంగా మద్దతు తెలపటమే అతను చేసిన తప్పిదం.

ఇజ్రాయిల్ దురాగతాలకు వ్యతిరేకత వెల్లడిస్తున్న విద్యార్థుల నిరసనలను అణచివేస్తున్న తీరు అమెరికా చెప్పే మానవహక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వా మ్య కబుర్ల వంచను వెల్లడిస్తున్నది. విద్యార్థుల మీదనే కాదు కొన్ని చోట్ల రోడ్ల మీద ఉన్న ఇతర పౌరులను కూడా అమెరికా పోలీసులు వదల్లేదు. అట్లాంటా ఎమోరీ విశ్వవిద్యాలయంలో టాసర్(విద్యుత్) తుపాకులు, భాష్పవాయు ప్రయోగం కూడా చేశారు. విద్యార్థులపై దమనకాండకు పాల్పడవద్దంటూ అడ్డుకొనేందుకు చూసిన ప్రొఫెసర్ కరోలిన్ ఫోలిన్ను పోలీసులు నెట్టివేశారు. దాంతో ఆమె తలకు గాయమైంది. కొన్ని చోట్ల రబ్బరు బుల్లెట్లను కాల్చారు, ఆశ్వికదళాన్ని మోహరించారు. మరికొన్ని చోట్ల విద్యాసంస్థల పరిసర భవనాలపై తుపాకులతో కాపాలా ఉన్న భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. పలు చోట్ల మిలిటరీ దుస్తులతో ఉన్న దళాల కవాతు జరిపి భయపెట్టాలని చూశారు. టెక్సాస్ విశ్వవిద్యాలయాన్ని పోలీసులు అదుపులోకి తీసుకోవటంతో తాము తరగతులను నిర్వహించేది లేదని, ఇతర విద్యా సంబంధ పని కూడా చేసేది లేదని అక్కడి సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు నేషనల్ గార్డులను(మన సిఆర్‌పిఎఫ్ మాదిరి) రంగంలోకి దించాలని సెనెట్ సభ్యుడు జోష్ హాలే డిమాండ్ చేశాడు. నిజానికి అదే చేసి ఉంటే నిరసనలు మరింత తీవ్రంగా ఉండేవి. గాజాలో రోజురోజుకూ దమనకాండ పెరగటం దానికి అమెరికా మద్దతు ఇవ్వటంతో జనంలో పెరుగు తున్న వ్యతిరేకతకు నిదర్శనమే విద్యార్థుల కార్యాచరణ అన్నది స్పష్టం. రెండు దశాబ్దాలకు పైగా విదేశాంగశాఖలో అరబిక్ భాష ప్రతినిధిగా పనిచేసిన హలా హారిట్ గాజాపై అమెరికా విధానానికి నిరసనగా రాజీనామా చేశాడు. ఇదే సమస్యపై గతంలో మరో ఇద్దరు అధికారులు రాజీనామా చేశారు.

> **పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న విద్యార్థులపై దమనకాండ నిలిపివేయాలి. విశ్వవిద్యాలయాల పెట్టుబడులను ఉపసంహరించుకోవాలన్న డిమాండ్ కొత్తదేమీ కాదు. గతంలో దక్షిణాఫ్రికాలో జాత్యహంకార పాలకులతో, ప్రభుత్వాలతో సంబంధాలున్న సంస్థల నుంచి 155 విశ్వవిద్యాలయాలు పెట్టుబడులను వెనక్కు తీసుకున్నాయి, సంబంధాలను తెగతెంపులు చేసుకున్నాయి. అంతే కాదు అమెరికాలో ప్రయివేటు జైళ్ల నిర్వహణ కంపెనీలు, పర్యావరణానికి హానిచేసే చమురు కంపెనీలలో పెట్టుబడులను కొన్ని విద్యా సంస్థలు వెనక్కు తీసుకున్నాయి. ఇక ఇజ్రాయిల్ దుశ్చర్యలను సమర్థించేవారు దానితో సంబంధాలున్న సంస్థల నుంచి పెట్టుబడులను వెనక్కు తీసుకోవటం చట్టవిరుద్ధం, ఇజ్రాయిల్ నాశనాన్ని కోరుకోవటమే అని వాదిస్తున్నారు.**

ఒక వైపు ఎన్నికలు, మరోవైపు ఇజ్రాయిల్‌కు మద్దతుగా మరింతగా ముందుకు వెళితే నిరసనలు హింసాత్మకంగా మారితే తన పరిస్థితి ఏమిటన్న ఆందోళనలో జో బైడెన్ ఉన్నట్లుగా చెబుతున్నారు. న్యూయార్క్ విశ్వవిద్యాలయ గౌల్డ్ ప్లాజా భవనాన్ని ఆక్రమించి ధర్నాకు దిగిన వారు ఖాళీ చేయకపోతే శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అధికారులు చేసిన బెదిరింపులను ఖాతరు చేయలేదు. ఇలా అనేక చోట్ల జరిగింది. గాజా పౌరులు ఎదుర్కొంటున్న ముప్పుకంటే తామెదుర్కొంటున్నది చాలా స్వల్పమని విద్యార్థులు బదులిస్తున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా వెయ్యి మంది బోధనా సిబ్బంది విశ్వవిద్యాలయ అధ్యక్షుడికి ఒక లేఖ రాశారు. సమాజంలో ఆర్థిక పరమైన అంశాలతో జరిగే ఆందోళనలకు విద్యార్థులు మినహాయింపు కాదు. గత కొద్ది రోజులుగా అమెరికా, ఐరోపాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఆర్థిక డిమాండ్లు లేవు. గాజాలో మారణకాండ సాగిస్తున్న యూదు దురహంకార ఇజ్రాయిల్, దానికి సంపూర్ణ వత్తాసు పలుకుతున్న తమ పాలక వర్గాలకు వ్యతిరేకంగా చైతన్యయుతంగా సాగిస్తున్న ఉద్యమం ఇది. గతంలో వియత్నాంలో అమెరికా సాగించిన దురాక్రమణ మీద పెద్ద ఎత్తున విద్యార్థులు వెల్లడించిన తరువాత ఒక అంతర్జాతీయ సమస్య మీద మరోసారి ఈ పరిణామం సంభవించింది. ఇది కేవలం ఇజ్రాయిల్ తీరునే కాదు దానికి మద్దతుగా ఉన్న అమెరికా మధ్యప్రాచ్య వైఖరిని కూడా వ్యతిరేకించటమే. ■

విజయం 'ఇండియా' కూటమిదే!



గీట్ల ముకుందరెడ్డి
9490098857

లోక్‌సభకు రెండువిడతల్లో 190 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి.ఈ రెండు ఫేసులలోను ఇండియా బ్లాక్ భాగస్వామ్య పక్షాలదే పై చేయిగా స్పష్టమైన సంకేతాలు దేశ ప్రజలకు అందాయి. దీంతో మోడీ, బీజేపీ నాయకులకు వణుకు ప్రారంభమైంది. అందుకే రాజస్థాన్ ఎన్నికల ప్రచార సభల్లో ప్రధానమంత్రి స్థాయిలో మోడీ రాజ్యాంగ వ్యతిరేక, ఎన్నికల నిబంధనావళికి వ్యతిరేకమైన, మతపరమైన పోలరైజేషన్ కోసం విద్వేష వ్యాఖ్యలు చేశారు.అయినా ఎన్నికల కమిషన్ చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నది. కేంద్రంలో పదేండ్లుగా అధికారంలో ఉండి దేశ సంపదను కాజేస్తున్నది, దోచిపెడుతున్నది ఎవరికో దేశ ప్రజలు గమనిస్తునే ఉన్నారు. మేమిద్దరం (మోడీ, అమిత్ షా) మాకిద్దరు (ఆదానీ, అంబానీ) అనే నానుడి స్థిరపడేలా వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పనంగా వివిధ రూపాల్లో కార్పొరేట్లకు అప్పజెప్పారు. బిలియ నీర్ల సంఖ్య 2014 నుంచి 2024 నాటికి నాలుగు రెట్లు పెరిగింది. భారత దేశ స్థూల జాతీయాదాయం 2022 సంవత్సరం రూ.270 లక్షల కోట్లలలో పై ఒకశాతానికి చేరిన ఆదాయం 22.6 శాతం. ఇది బ్రిటిష్ పరిపాలన కాలం కన్నా అదనం. అదే సమయంలో అట్టడు గు 50శాతం భారతీయులు పొందిన ఆదాయం 1951లో 20.6 శాతం ఉండగా 2022కు 15శాతం తగ్గింది.

2024 సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటికి ఉన్న దేశ రాజకీయ పరిస్థితికి నేడు మారింది. సుప్రీంకోర్టు తీర్పుతో ఎన్నికల బాండ్స్ బహిర్గతం చేసిన తర్వాత, లిక్కర్ కేసులో కేజ్రీవాల్ అరెస్టుతో స్పష్టమైన మార్పు దేశ ఎన్నికల రాజకీయ



రంగంలో కనబడుతున్నది. అవినీతిపరుల అడ్డాగా బీజేపీ మారి పోయిందని, వివిధ పార్టీలలోని అవినీతి పరులందర్నీ బీజేపీలోకి వారి నాయకత్వం చేర్చుకుంటున్నదని, ఈడీ, సిబిఐ, ఐటిలు బీజేపీ జేబు సంస్థలుగా మారిపోయా యని ప్రజలు భావిస్తున్నారు. 'యువత, మహిళలు, రైతులు, పేదలే మా లక్ష్యం' అంటున్నది బీజేపీ. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల సృష్టి ఏమోగానీ కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలనే భర్తీ చేయలేదు. మహిళలలో పౌష్టికాహార లోపం, రక్తహీనత పెరిగింది. మహిళలపై నేరాలు పెరిగాయి. మణిపూర్‌లో జరిగిన దాడులు, రెజ్లర్ల పై తమ ఎంపీ బ్రిజ్‌భూషణ్ వేధింపులపై ఇంతవరకు మోడీ ఒక్కమాటైనా మాట్లాడలేదు. రైతు ఆదాయం రెట్టింపు కాలేదు. కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. రైతు ఉద్యమంపై ఉక్కు పాదం మోపారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య ఎన్నికలలో తీవ్ర ప్రభావం చూపెట్టను న్నది. మరోవైపు ఈ వర్గాల సమస్యలను అడ్రస్ చేస్తూ.. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల పొత్తులు కుదుర్చుకుంటూ ఇండియా బ్లాక్ ముందుకెళ్తున్నది. బీహార్‌లో ఆర్జెడీ, కాంగ్రెస్, వామపక్షాలు మహారాష్ట్రలో ఉద్ధవ్‌ఠాక్రే శివసేన, శరద్‌పవర్ ఎన్సీపీ కాంగ్రెస్ ఎన్నికల ఒప్పందం కుదుర్చుకున్నాయి.

ఢిల్లీ, గుజరాత్, గోవా రాష్ట్రాలలో ఆప్, కాంగ్రెస్ మధ్య ఎన్నికల ఒప్పందం కుదిరింది.రాజస్థాన్ 2023 అసెంబ్లీ ఎన్నికలకు భిన్నంగా వామపక్షాలు, ఇతర మిత్రపక్షాలతో కాంగ్రెస్ పొత్తులు లోక్‌సభ ఎన్నికలలో సీపీఐ (ఎం), రాష్ట్రీయ లోక్ తాంత్రిక పార్టీ, భారత ఆదివాసి పార్టీలతో కాంగ్రెస్ ఒప్పందం చేసుకున్నది. ఇటీవల వరకు బీజేపీకి మద్దతుగా నిలిచిన రాజ్‌పుట్స్ పై కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల నోటిదురదతో ఆ వర్గంపై చేసిన కామెంట్స్ పై భగ్గుమంటున్నారు. రూపాలకు కేటాయించిన గుజరాత్‌లోని రాజ్‌కోట్ లోక్‌సభ అభ్యర్థిత్వాన్ని బీజేపీ ఉపసంహరించుకోవాలని గత పది రోజులుగా ఆందోళనలు కొనసాగు తున్నాయి. రాజ్‌పుట్స్ ప్రభావం గుజరాత్, రాజస్థాన్, పశ్చిమ యూపీ, హర్యానాలో తీవ్రంగా ఉండనున్నది. భాగస్వామ్య పక్షాలు ఎన్నికల అలయన్స్, ప్రజల నిజ జీవిత సమస్యల పరిష్కార ఎన్నికల ప్రణాళికతో ఇండియా బ్లాక్ ఎన్నికల సమరంలో దూసుకుపోతుంటే ఎన్డీయే మరోసారి ప్రజలను మోసం చేస్తూ, విద్వేషాలు రగిలిస్తూ, కార్పొరేట్ మీడియా మద్దతుతో ఎలాగైనా మరోసారి గద్దెనెక్కా లని మోడీ,షా ద్వయం ప్రయత్నిస్తున్నది.

మన రాష్ట్రం విషయానికొస్తే ఎన్నికల సందర్భంగా చర్చ ఐదు నెలల కాంగ్రెస్ పాలనపై జరగాలా? పదేండ్ల బీజేపీ పాలనలో రాష్ట్రానికి ఏం చేశారనే అంశంపై చర్చ జరగాలనా? ఎన్నికలు జరుగు తున్నవి పార్లమెంటుకు. మోడీ ఎత్తుగడల మాయలో పడిపోయిన బీఆర్ఎస్ కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తే, కాంగ్రెస్ బీఆర్ఎస్‌పై విమర్శలు చేసుకుంటూ బీజేపీ రాష్ట్ర, దేశ వ్యతిరేక విధానాలను విస్మరిస్తున్నది. 2019 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుంచి నాలుగు ఎంపీ సీట్లను బీజేపీకి ఇస్తే ఈ ఐదేండ్ల కాలంలో రాష్ట్రానికి కేంద్రం చేసింది గుండు సున్నా. రాష్ట్ర విభజన హామీలను విస్మరించింది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లేదు. బయ్యారం ఉక్కు పరిశ్రమకు అనుమతి లేదు. ఐటిఐఆర్ ప్రాజెక్టును ఆటకెక్కిం చింది. ట్రిపుల్ ఐటిని ఇతర రాష్ట్రాలకు ఇచ్చింది. కాళేశ్వరం లేదా పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలన్న రాష్ట్ర ప్రజల డిమాండ్‌ను కేంద్రం అంగీకరిం చడం లేదు. ఇలా చెప్పుకుంటూ అసలు సమస్యల్ని పక్కదారి పట్టిస్తూ హిందూ, ముస్లింల మధ్య విద్వేషాలు పెంచి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తోంది మోడీ ప్రభుత్వం. కానీ లౌకికవాదాన్ని బలపరుస్తున్న ప్రజాస్వామిక వాదులు, విద్యావంతులు, మేధావులు ఇండియా బ్లాక్ దే విజయమని గట్టిగా చాటుతున్నారు. ■



శ్రమశక్తి

ఏ గుండెను తాకుతుంది..నీ కన్నీటి చుక్క
ఏ మనసును కరిగిస్తుంది..నీ ఎండిన డొక్క
ఏ త్రాసు కొలుస్తుంది..నీ చెమట చుక్క
తలకాయలపై పిచ్చిగీతలు రాయించుకున్నట్టు
తరతరాలుగా స్వేదజల పాకుడు
మెట్లపై నిలదొక్కుకోలేక
పడుతూ, లేస్తూ, పలవరిస్తూ
పరిక్రమిస్తూ, పరిభ్రమిస్తూ
ఆకలిమంటల్ని చెమటచుక్కలతో
ఆర్పాలని అహోరాత్రులు ఆహుతైపోతూ
అలమటించే ఓ శ్రమయోగీ!

తలపాగా చుట్టి ముల్లుగర్ర పట్టి
అన్నం పెట్టే వృత్తి వృత్తంలో తిరుగుతూ
ప్రతీక్షణం ప్రకృతితో పోరాడుతూ
పుట్ల కొద్దీ ధాన్యం పండించావ్..
ఒక్కనాడైనా భార్యా పిల్లలతో
తృప్తిగా తింటూ పండుగ చేసుకున్నావా..!

ఎక్కడ పనిదొరికితే అక్కడ కుదిరి
అనంత పని ప్రవాహానికి ఎదురీది..
అందమైన ప్రపంచాన్ని సజించావ్
ఒక్కరోజైనా చినిగిన చొక్కా తీసేసి
మాసిన గడ్డం గీసేసి కుటుంబంతో
స్వేచ్ఛా విహంగమై అవసరాలన్నీ తీరేలా
ఖర్చు పెట్టుకొని ఆనందించావా..!
నడువు.. నిన్ను దీవించే కొత్త ప్రపంచంలోకి
నినదించు.. శ్రమశక్తికి ఎదురే లేదని
నిరూపించు..
జగాన నీకు సాటి ఎవ్వరూ లేరని..

(మేడే సందర్భంగా..)

- భీమవరపు పురుషోత్తమ్
సెల్: 9949800253

ప్రపంచ గతినే మార్చిన 'మేడే'



నాదెండ్ల శ్రీనివాస్
9676407140

'శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని' మహాకవి శ్రీశ్రీ అన్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే.ఆ శ్రమే దోపిడీకి గురైనప్పుడు ఏమవుతుంది? కష్టించి పని చేసే చేతులు పిడికిళ్ల బిగిస్తాయి.అమెరికాలోని కార్మికులనే కాక ప్రపంచ కార్మికులందరినీ ప్రభావితం చేసిన చికాగో హే మార్కెట్ సంఘటన ఇందుకు నిదర్శనం.ఈ ఘటనే మేడేగా చరిత్రలో నిలిచిపోయింది. అయితే ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం.కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం డిమాండ్‌తో 1886, మే1న 40వేల మంది కార్మికులు నిరసన చేపట్టారు. నేటికి 138 ఏండ్ల క్రితం అమెరికాలోని చికాగో నగర కార్మికులు ఎనిమిది గంటల పనిదినం కోసం చారిత్రాత్మక పోరాటానికి నాంది పలికారు. ఆ రోజుల్లో పని గంటలకు ఏ నియమమూ లేదు. పొద్దు పొడిచింది మొదలు చీకటయ్యే దాకా కార్మికులు కార్ఖానాల్లో రెక్కలు ముక్కలు చేసుకుంటూ వుండేవాళు ..ప్రారంభ దినాల్లో అమెరికాలో కార్మికులు రోజుకు 12 నుండి 18 గంటల వరకూ శ్రమించేవారు.అత్యధిక కార్మికులు చిన్న వయసులోనే ప్రమాదకరమైన రోగాల బారినపడి చనిపోయేవారు కూడా. దీనికి వ్యతిరేకంగా పోరాడిన కార్మికులపై ప్రయివేటు గూండాలు,పోలీసులు,సైన్యంతో దాడులు చేయించేవాళ్లు.పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేది. అయితే నిర్బంధం నుంచే ప్రతిఘటన పుడుతుంది.ఆ ప్రతిఘటన పోరాట కాంక్ష అలలను సృష్టిస్తుంది.అందుకే అమెరికా కార్మికయోధులు పోరు మార్గాన్ని ఎంచుకున్నారు.

1877 నుంచి 1886 వరకూ ఇక్కడి కార్మికులు దేశవ్యాప్తంగా ఎనిమిది గంటల పనిదినపు డిమాండ్ పై ఏకం కావడం,సంఘటితం కావడం ప్రారంభించారు.1886లో అమెరికా అంతటా కార్మికులు ఎనిమిది గంటల కమిటీలు ఏర్పాటు చేసుకున్నారు.మే 1న కార్మికులందరూ తమ పని ముట్లను పక్కన పెట్టి రోడ్ల మీదికి పోవాలని, ఎనిమిది గంటల పనిదినపు నినాదాన్ని హోరెత్తించాలని చికాగో కార్మికులు నిర్ణయించుకొని అమెరికా అంతటా లక్షలాది కార్మికులు ఒకేసారి సమ్మె ప్రారంభించారు.ఈ సమ్మెలో 11 వేల ఫ్యాక్టరీలకు చెందిన కనీసం 3 లక్షల 80 వేల మంది కార్మికులు పాల్గొన్నారు.చికాగో నగర దరిదాపుల్లోని రైలు రవాణా మార్గమంతా స్తంభించిపోయింది. చికాగోలోని అత్యధిక కార్ఖానాలూ,వర్క్ షాపులూ బందయ్యాయి. నగరంలోని ప్రధాన మార్గమైన మిషిగన్ ఎవెన్యూపై అల్బర్ట్ పార్సన్స్ నాయకత్వంలో కార్మికులు ఒక భారీ ర్యాలీ నిర్వహించారు.దీంతో పెరుగుతున్న కార్మికుల బలం,వాళ్ల నాయకుల తొణకని సంకల్పంతో భయభ్రాంతులైన పారిశ్రామిక వేత్తలు కార్మికులపై నిరంతరాయంగా దాడులు చేసే ఎత్తుగడలు అవలంబించారు.అప్పుడు పెట్టుబడిదారుల యాజమాన్యంలోని మొత్తం పత్రికలన్నీ 'ఎర్ర' ప్రమాదం గురించి మొత్తుకున్నాయి. పెట్టుబడిదారులు చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా పోలీసులను,సాయుధ బలగాలనూ పిలిపించి మోహరింపజేశారు. వీరితోపాటు కుఖ్యాత పింకర్టన్ ఏజెన్సీకి చెందిన గూండాలను కూడా సాయుధం చేసి కార్మికులపై దాడులు చేయడానికి సర్వసన్నద్ధంగా ఉంచి పెట్టుబడిదారులు అత్యవసర స్థితిని ప్రకటించారు. మే 3న మైకార్మిక్ హార్వెస్టింగ్ మెషీన్ కంపెనీ కార్మికులు తమ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయినపుడు నగర పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తతకు చేరుకున్నాయి. కార్మికులు ప్రతిఘటనా సభ ప్రారంభించగానే నిరాయుధ కార్మికులపై తూటాలు కురిపించ బడ్డాయి.నలుగురు కార్మికులు చని పోయారు. చాలా మంది గాయ పడ్డారు. ఆ తర్వాతి రోజు కూడా కార్మిక బృందాలపై దాడులు కొనసాగాయి.

ఈ క్రూరమైన పోలీసు నిర్బంధానికి వ్యతిరేకంగా మే 4వ తేదీ రాత్రి చికాగో నగర ప్రధాన మార్కెట్ అయిన హే మార్కెట్ స్క్వేర్ వద్ద ఒక ప్రజా సభ జరిగింది. దీంతో పిచ్చెక్కిన పోలీసులు మార్కెట్‌ను నాలుగు వైపులా చుట్టుముట్టి సభికుల పైకి విచక్షణా రహితంగా కాల్పులు జరపడం మొదలు పెట్టారు. పారిపోవడానికి ప్రయత్నించిన వాళ్ల పైనా తూటాల,లాఠీల వర్షం కురిపించారు. దీంతో ఆరుగురు కార్మికులు చనిపోయారు.రెండు వందలకు పైగా గాయపడ్డారు.కార్మికులు తమ నెత్తుటితో ఎరుపెక్కిన ఒంటిమీది బట్టలను ఎగిరేసి దానిని కార్మికుల ఎర్రజెండాగా మలిచారు.తర్వాతి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా మేడే స్వరూపం మారుతూ వచ్చింది.అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలు,నిరసన ప్రదర్శనలు చేపట్టడం మొదలైంది.యూరప్‌లో 1900 నుంచి 1920 వరకూ ప్రభుత్వ,ధనిక వ్యాపారుల దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే1న నిరసనలు జరిగాయి.మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో మేడే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు.తర్వాతి దశకాల్లో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు.హిట్లర్ పాలనలో ఆ రోజుని జాతీయ కార్మికుల దినోత్సవంగానూ జరుపుకునేవారు.ఇటలీలో ముస్సోలిని,స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకో మే డే పైన అనేక ఆంక్షలను విధించారు.రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరోపియన్ దేశాల్లో మే1ని సెలవు దినంగా పాటించడం మొదలైంది.ఆ తర్వాత అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. కార్మికులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాలను చాలా దేశాలు ఆ రోజునే అమల్లోకి తీసుకొచ్చాయి.ఆ విధంగా అటు సంక్షేమ పథకాల అమలుతో పాటు నిరసన ప్రదర్శనలకు,కార్మిక పోరాటాలకు మే1 వేదికగా మారింది.వేర్వేరు దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థపై నిరసన ప్రదర్శనలు కూడా ఆ రోజునే మొదలై పలు ఇతర కార్మిక ఉద్యమాలు కూడా మేడే నాడే ప్రాణం పోసుకున్నాయి.

మన దేశంలో చికాగో సంఘటన కంటే ముందే కల కత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్‌లో అధికారులు ఎన్ని గంటలు పని చేస్తారో మేము కూడా అన్ని గంటలే పని చేస్తామనే డిమాం డ్‌తో 1862లోనే సమ్మె చేశారు. అయితే ఆ సమ్మె విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడిన తర్వాత కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం వల్ల మన దేశంలో 1923లో మొదటిసారి మేడేను పాటించారు.అప్పటి నుంచి దేశంలో మేడేని పాటిస్తున్నారు.1985 తర్వాత చోటుచేసుకున్న ప్రయివేటైజేషన్,లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల కార్మిక చట్టాలు అంతగా అమలుకు నోచుకోవడం లేదు.కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలు మెరుగవ్వాలన్నది చాలాకాలంగా కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్‌గా మారింది. నేడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉంటే అక్కడ కంపెనీలు పెడుతున్నాయి.అమెరికా లాంటి దేశాల్లో ఉన్న పెద్ద పెద్ద కంపెనీలు కార్మిక చట్టాలు అంతగా అమలు కానటువంటి దేశాల్లో కంపెనీలు పెడుతూ వాళ్ల చేత రోజుకు 10 నుంచి 12 గంటల పాటు పని చేయిస్తున్నారు.ఇందుకు మన దేశం మినహాయింపేమీ కాదు.పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు శ్రమదోపిడీ సర్వసాధారణం.కార్మిక చట్టాలు పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చే బహుళజాతి కంపెనీలను మాత్రమే మన దేశంలోకి ఆహ్వానించాలి. అప్పుడే ఆయా కంపెనీల్లో పనిచేసే కార్మికులను శ్రమదోపిడీ నుంచి రక్షించగలమని గ్రహించాలి.ప్రాణాలను



> **నేడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉంటే అక్కడ కంపెనీలు పెడుతున్నాయి.అమెరికా లాంటి దేశాల్లో ఉన్న పెద్ద పెద్ద కంపెనీలు కార్మిక చట్టాలు అంతగా అమలు కానటువంటి దేశాల్లో కంపెనీలు పెడుతూ వాళ్ల చేత రోజుకు 10 నుంచి 12 గంటల పాటు పని చేయిస్తున్నారు.ఇందుకు మన దేశం మినహాయింపేమీ కాదు.పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు శ్రమదోపిడీ సర్వసాధారణం.కార్మిక చట్టాలు పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చే బహుళజాతి కంపెనీలను మాత్రమే మన దేశంలోకి ఆహ్వానించాలి. అప్పుడే ఆయా కంపెనీల్లో పనిచేసే కార్మికులను శ్రమదోపిడీ నుంచి రక్షించగలమని గ్రహించాలి.**

పణంగా పెట్టి నాటి కార్మికవర్గ పోరాటాలు సాధించిన ఫలాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నప్పటికీ,ఇప్పుడున్న మార్కెట్ శక్తుల వ్యూహాలు పాత పరిస్థితులను పునరావృతం చేస్తుండటం గమనించాలి.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, కనీస హక్కులను కాలరాస్తున్న పాలక వర్గాల దుర్నీతిని నేడు కండ్లారా చూస్తున్నాం. ప్రపంచ కార్మికవర్గం పోరాడి సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్రాలు కూడా కోల్పోయే దుస్థితి దాపురించింది.

ఇప్పుడు మేడే స్ఫూర్తిని మరింత ఉత్తేజంతో కొనసాగించాలి. అందుకు మహాకవి శ్రీశ్రీని గుర్తుకు తెచ్చుకోవాలి.'చిరకాలం జరిగిన మోసం,బలవంతుల దౌర్జన్యాలు,ధనవంతుల పన్నాగాలు ఇంకానా? ఇకపై చెల్లవు.ఒక వ్యక్తిని మరో వ్యక్తి,ఒక జాతిని వేరే జాతీ,పీడించే సాంఘిక ధర్మం ఇంకానా? ఇకపై సాగదు' అంటూ ఆయన ఏనాడో చెప్పిన మాటల్లోని ఆంతర్యాన్ని అందరూ గమనించాలి.గడిచిన ఈ 138 ఏండ్లల్లో అసంఖ్యాకమైన పోరాటాల్లో పారిన కోట్లాది కార్మికుల నెత్తురు అంత సులువుగా భూమిలో ఇంకిపోదు.ఉరికొయ్య నుంచి మారుమోగిన కార్మిక నాయకుడు స్పాయిస్ గళం 'పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' పెట్టుబడిదారుల గుండెల్లో భయాన్ని పుట్టిస్తూనే వుంటుంది. అసంఖ్యాక కార్మికుల నెత్తుటి కాంతితో మెరిసే ఎర్రజెండా ముందుకు నడవడానికి మనకు ప్రేరణనిస్తూనే ఉంటుంది.

(నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ■

మాజీ జెడ్పీచైర్మెన్ సతీమణికి పరామర్శ



నవతెలంగాణ- నకిరేకల్

అమరజీవి మాజీ జెడ్పీచైర్మెన్ భాదిని చెన్నయ్య సతీమణి బాధిని మల్లమ్మను భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ పరామర్శించారు. మంగళవారం మండలంలోని నోముల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న మల్లమ్మ విషయాన్ని తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ తదితరులున్నారు.

పదవతరగతి ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల సత్తా

నవతెలంగాణ- త్రిపురారం



మంగళవారం వెల్లడైన పదవ తరగతి ఫలితాల్లో త్రిపురారం మండలంలో 10జీపీఏ సాధించిన ముగ్గురు విద్యార్థులు తమ సత్తా చాటారు. లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో చదివిన వలిశెట్టి నికిత శ్రీ, బిట్టు శరణ్య, నాతి సృజన్ 10జీపీఏ పాయింట్లు సాధించారు. మిగతా జీపీఏ సాధించిన విద్యార్థులను విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ కందిమళ్ల దామోదర్ పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి , ఉపాధ్యాయులు వెంకట్ మహేష్,నరేష్, అహ్మద్, పరమేష్ , సైదయ్య, నాగరాజు పాల్గొన్నారు.

కార్మిక వర్గపోరాట దినం మేడే

- నేటి నుండి మేడే వారోత్సవాలు



నవతెలంగాణ నల్లగొండ టౌన్

1886లో చికాగో కార్మికులు తమ విలువైన నెత్తురును పారించి 8గంటల పనిదినం హక్కును సాధించారు. 137 సంవత్సరాల క్రితం సాధించుకున్న ఈ 8 గంటల పనిదినం హక్కు నిత్యం ఉల్లంఘనలకు గురయ్యి నేడు పబ్లిక్, ప్రైవేట్ రంగ సంస్థలు ఇంకా అదనపు విలువను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అన్ని సంస్థలు కార్మికుల శక్తిని విపరీతంగా దోచుకుంటున్నాయి.ప్రస్తుతం కార్మికుడు దోపిడీ రూపాలను కార్మిక వర్గం గుర్తించకుండా ఎక్కువ పనిగంటలు తప్పనిసరి అని కార్మికుడే భావించేలా సామాజిక స్థితిని, ఉద్యోగ అభద్రతను కల్పిస్తున్నారు. కార్మికుడి శ్రమనే కాదు, ప్రాణాలు కూడా కోల్పోయేలా ఉద్యోగ పరిస్థితులను సృష్టిస్తున్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం సాధించుకున్న హక్కును కోల్పోతున్నది.

19వ శతాబ్దంలో వచ్చిన పారిశ్రామిక విప్లవం కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశ్రమలు ఏర్పడి కార్మికుల అవసరం ఏర్పడింది. దీంతో పెట్టుబడిదారులు కార్మికులతో రోజుకు 16 నుంచి 20 గంటలు పనిచేయించేవారు. పైగా పనిచేసే కర్మాగారాలలో సరైన సౌకర్యాలు కూడా కల్పించేవారు కాదు. దీంతో కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారు. శ్రమను మరవడానికి కాస్తా విశ్రాంతి తీసుకున్నా యాజమానులు కోపోద్రిక్తులై ధిక్కార నేరం కింద జరిమానా విధించేవారు. ఈ దారుణ చర్యల నేపథ్యంలో కార్మికులలో తిరుగుబాటు మొదలై కార్మిక సంఘాల నిర్మాణం, ట్రేడ్ యూనియన్ల ఏర్పాటు చేసుకొని పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని (ట్రేడ్ యూనియన్లను గుర్తించాలని) కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని, తగినంత విశ్రాంతినివ్వాలని కోరుతూ కార్మికవర్గం విప్లవ శంఖం పూరించింది. ఈ పోరాటంలో ఎంతోమంది మరణించి తమ హక్కును సాధించుకున్నారు. వారి స్ఫూర్తికి గుర్తుగా జరుపుకోనేదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే.

1923లో తొలిసారిగా భారత్‌లో 'మేడే'ను పాటించారు.. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటంతో అప్పటి నుంచే కార్మికవర్గాల్లో చైతనం మొదలైంది. ప్రస్తుతం అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు.

నేటి నుండి మేడే వారోత్సవాలు

మే 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకూ జిల్లాలో మే వారోత్సవాలు జరగనున్నాయి. జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ భాస్కర్ టాకీస్, నెహ్రూ గంజ్, బస్టాండ్, దేవరకొండ రోడ్డు, ప్రధాన రహదారి కూడళ్లలో ఎర్ర తోరణాలు, జెండాలతో ముస్తాబు చేశారు. జిల్లా కేంద్రంతోపాటు వివిధ పరిశ్రమలు, పని ప్రదేశ ప్రాంతాల్లో 300 చోట్ల మేడే జెండా ఆవిష్కరణ జరగనుంది. 12 రంగాలకు చెందిన వివిధ కార్మికులు సుమారు ఐదు లక్షల మంది మేడే వేడుకల్లో భాగస్వాములు కానున్నారు. జిల్లా కేంద్రంలో స్థానిక సిఐటియు కార్యాలయం నుండి 2 వేల మందితో ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో కార్మిక, కార్మిక నేతలు పాల్గొని కదం తొక్కనున్నారు. ఈ ర్యాలీ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనం నుండి ప్రారంభమై బస్టాండ్. బోయవాడ, శివాజీ నగర్, హైదరాబాద్ రోడ్, పెద్దగడియారం, ప్రకాశం బజార్, మిర్యాలగూడ రోడ్, కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగనుంది.

భువనగిరి ప్రధాన అభ్యర్థులకు జహంగీర్ సవాల్

- నన్ను గెలిపిస్తే నేను ప్రజలను గెలిపిస్తా

నవతెలంగాణ -నకిరేకల్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ప్రధాన పార్టీ అభ్యర్థులకు సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్ సవాల్ విసిరారు. మండలంలోని మంగళపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి అభ్యర్థులు పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. నాతోపాటు మూడు పార్టీల నుండి అభ్యర్థులను పిలిపించండి వారినీ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను అడగండి. ఆ సమస్యలపై ఏం పోరాటాలు చేస్తారు అని ప్రశ్నించండి. డబ్బు, కులాన్ని, మతాన్ని పేర్కొనకుండా ఓట్లు సంపాదించగలరా అని ప్రశ్నించండి. ప్రజా సమస్యల కోసం ధర్నాలు, ఆందోళనలు చేయగలరా..అని ప్రశ్నించమని కోరారు. భువనగిరి నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి మూడుసార్లు ఎన్నికలు జరగగా రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ, ఒకసారి టిఆర్ఎస్ పార్టీ గెలిచిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన బూర నర్సయ్య గౌడ్ నేడు బిజెపి నుండి పోటీ చేస్తున్నాడన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏం చేశాడో ప్రజలకు చెప్పాలన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి నియోజకవర్గం ఎంపీగా గెలిచి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. బూర నర్సయ్య గౌడ్ కుల రాజకీయాలు చేస్తున్నాడని, ఆయన ఏనాడైనా గీతా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశాడా .. అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు నన్ను గెలిపిస్తే ప్రజలను నేను గెలిపిస్తానన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఆకుల భాస్కర్, బచుపల్లి ప్రకాష్ రావు, మర్రి వెంకటయ్య, కొప్పుల అంజయ్య, పైల లింగారావు, దోరేపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో సత్తా చాటిన ఎంవిఆర్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఎంవిఆర్ విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో ముగ్గురు విద్యార్థులు డి. సుష్మిత, పి. యశ్వంత్, జి. సరస్వతి 10 జిపిఎస్ సాధించారు.సబ్జెక్టుల వారీగా చూస్తే తెలుగులో 22మందికి 10 జిపిఏ, హిందీలో 20 మంది, ఇంగ్లీషులో 56,గణితంలో 60, సైన్స్ లో 107, సాంఘిక శాస్త్రంలో 160 మంది, ఓవరాల్ గా 10 జిపిఎస్ సాధించిన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు. అంతేకాకుండా 9.8 జిపిఏ వచ్చినవారు 8 మంది,9.7 వచ్చినవారు 14 మంది, మాథ్స్, సైన్స్, సబ్జెక్ట్స్ లో కలిపి 102 మంది విద్యార్థులు 10 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను స్కూల్ చైర్మన్, కరస్పాండెంట్ కొలనుపాక రవికుమార్, గీత, ప్రిన్సిపాల్ రఘునందన్, అహ్మద్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన గాంధీజీ విద్యార్థులు

నవతెలంగాణ - చండూరు



మార్చి 2024 పదవ తరగతి ఫలితాలలో చండూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన ఐదుగురువిద్యార్థులు పి. ధృవిత, కె.నిఖిల్ కుమార్, యం.చందన, వి.రక్షిత, బి.శ్రీ విద్య 10 గ్రేడ్ పాయింట్లతో స్టేట్ మొదటి ర్యాంక్ లను సాధించడంతో పాటు 100శాతం ఉత్తీర్ణత సాధించారని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. స్టేట్ మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో శాలువాలు కప్పి, మెమొంటోలను అందించి అభినందించారు. ఈ విద్యార్థులందరు మంచి చదువులు చదివి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని ఆశించారు. మంచి ఫలితాలు రావటానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

పది ఫలితాల్లో గౌతమి విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ -నకిరేకల్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని గౌతమి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచార ని పాఠశాల నూతన యాజమాన్యం పేర్కొంది. పాఠశాలకు చెందిన జి సింధుజ 9.8, ఏ. శివకుమార్, పి సింధు 9.7, జీ వర్ష కే శైలు, ఎస్ శశాంక్ 9.5 జీపీఏ తో ఉత్తీర్ణ సాధించారని తెలిపారు. ఎండి నస్రి భాను టి ఐశ్వర్య 9.3 %ఎ% సిద్ధార్థ 8.8 తేజశ్రీ 8.7 సిహెచ్ శిల్ప 8జీపిఏ సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్, డైరెక్టర్ సంధ్య విద్యార్థిని విద్యార్థులను మెమొంటో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ఎస్ఆర్‌కు తిరుగులేని విజయం

- ఒకరికి 10జేపీఏ, 12 మందికి 9.8
- 57 మందికి 9.0పైన మార్కులు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ క్యాంపస్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఒకరికి 10 జేపీఏ రాగా, 12 మంది 9.8 సాధించారు. అదే విధంగా 57 మంది 9.0 జేపీఏ పైన సాధించి శభాష్ అనిపించుకున్నారు. సబ్జెక్టుల వారీగా సోషల్‌లో 86 మంది10 జేపీఏ సాధించగా, మ్యాథ్స్‌లో 58 మంది, సైన్స్‌లో 42 మంది 10 జీపీఏ సాధించారు. మొత్తంగా 100 శాతం ఫలితాలు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ రాజశేఖర్ రెడ్డి, కమలాకర్, ఏ.జడ్.ఐ సతిష్ రెడ్డి, ఏఓ సరితారెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పదవ తరగతి ఫలితాల్లో

ఆదిత్య విద్యార్థుల విజయ భేరి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పదవ తరగతి ఫలితాల్లో ఆదిత్య విద్యార్థుల విజయభేరి మోగించారు. పాఠశాలకు చెందిన జి. భవ్య శ్రీ, కే.గణేష్ రెడ్డి, పి.రిషిత, షేక్.ఆఫ్రా అనుమ్, సి.అచ్ స్ఫూర్తి, 10 జిపిఎస్ సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్ రెడ్డి తెలిపారు , కే. మహేష్ నాయక్, డి. మహిత, పి. హర్షిత, పి. పూజాక్షిత, పి. హాసిని, షేక్. నాజుముస్ సఖిబ్, ఆరుగురు 9.8, వి. సంజన, షేక్.జూబి తరుణం, పి. అఖిలండీశ్వరి, కే. జననిరెడ్డి, ఆర్.దుర్గ శ్రీ, పి.రిషిత్ రెడ్డి, బి.ప్రీతీ, పి. నవ్య, జి. లిఖిత, షేక్. సుహానా, పి. ఆ శ్రీత రెడ్డి,ఎం. జశ్వంత్ రెడ్డి,12 మంది 9.7 జీపిఏ సాధించారని తెలిపారు. అలాగే 9.0 జీపిఏ 42 మంది సాధించారని చెప్పారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాఠశాల ఆవరణలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో మండల మొదటి స్థానంలో బీసీ బాలికల గురుకుల పాఠశాల

నవతెలంగాణ- మునుగోడు



పదవ తరగతి ఫలితాల్లో మండలంలో 10 జీపీఏ సాధించి మొదటి స్థానంలో మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించగా ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి మండలంలో రెండు సంవత్సరాలుగా మొదటి స్థానం లో నిలిచారు . ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్మద మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా మండలంలో తమ పాఠశాలకు మొదటి స్థానం గర్వకారణమన్నారు .తమ పాఠశాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు , ఉత్తీర్ణత ఫలితాల సాధన కోసం కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పది ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

- 10 జీపీఏ సాధించిన 19 మంది విద్యార్థులు

నవతెలంగాణ- మిర్యాలగూడ

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు ఏకంగా 19 మంది విద్యార్థులు 10 జీపీఎస్ సాధించి జిల్లాలోనే అగ్రస్థానంగా నిలిచారు. పాఠశాలకు చెందిన జి ఐశ్వర్య, డి వింధ్య, టీ. హరిని, ఆర్. మోక్ష నేత, తనిషా, జి.రోహిత్, ఎల్. సుశాంత్, ఎం. యశ్వంత్, కే.సూరజ్, ఎంఅనుదీప్, పి.షణ్ముఖ, ఈ.సురేష్, బి.సాయి రోహిత్, ఆర్. శ్రీ హర్షవర్ధన్, జి. చాణిక్య ఫర్హాన్, పి. రాహుల్, ఎస్. శ్రీ శాస్త్ర, ఎం.రామ్ చరణ్ లు 10 జిపిఎస్ సాధించి రికార్డు సృష్టించినట్లు డైరెక్టర్ వెంకట్ తెలిపారు. 9.8 జీబీ 22 మంది 9.7 జిపిఏ 15 మంది 9.5 జీపీఏ 12 మంది 9.3 జిపిఏ 12 మంది 9.20 నలుగురు 9.0 జిపి ఆరుగురు తో 100ఖీవంస్త్ర ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు పరీక్షలు ఏవైనా కూడా ఫలితాల్లో కాకతీయ విద్యార్థులు ఎప్పుడు ముందంజలో ఉంటున్నారని తెలిపారు అత్యంత ప్రణాళికబద్ధంగా విద్య బోధన చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని చైర్మన్ గుండా హరి నారాయణ పేర్కొన్నారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- మిర్యాలగూడ



పదవ తరగతి ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పరీక్షల్లో పాఠశాల నుండి 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన ఎస్ నిత్యేష్, వి.అమృత 10 జీపీఏ సాధించినట్లు కరస్పాండెంట్ ఆర్ నర్సిరెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ జయంతి తెలిపారు. ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము, రంగారావు, వెంకటాచారి, వెంకటేశ్వర్లు, లతీఫ్, జాకేబ్, రమేష్ తదితరులు ఉన్నారు.

సరస్వతిలో ఇద్దరికి10 జీపీఏ

నవతెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని శ్రీ సరస్వతి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నరసయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన గింజల దీక్షిత, సుంకర బోయిన శ్రావ్య 10 జిపిఎస్ సాధించారన్నారు. మరో ముగ్గురు విద్యార్థులు 9.8 జిపిఏ సాధించడంతోపాటు 100శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

ఎస్పీఆర్‌లో 10 జీపీఏ సాధించిన ముగ్గురు విద్యార్థులు

నవతెలంగాణ -నకిరేకల్

ఎస్ఎస్సి ఫలితాలలో నక్రేకల్ పట్టణం ఎస్పిఆర్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు 10/10 జిపిఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి. కన్నయ్య గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన కె శ్రీ భవాని సిహెచ్ శ్రీ లక్ష్మి సిహెచ్ జస్వంత్ పది జీపీఏ సాధించారని తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, విజినరీ శ్రీపతి రెడ్డి అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ ఉపాధ్యాయులు అభినందించారు..

మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి.

నవతెలంగాణ -నార్కట్ పల్లి

కార్మిక హక్కుల కోసం పోరాటం చేసి విజయ సూచికగా జరుపుకునే కార్మిక ,కర్షక, కూలీల, ఉద్యోగుల పండుగ సందర్భంగా బుధవారం జరపనున్న మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.. మేడే సందర్భంగా మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ, ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టెన్త్ ఫలితాల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ఘనవిజయం

నవతెలంగాణ మిర్యాలగూడ



టెన్త్ ఫలితాల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఘనవిజయం సాధించారు 26 మంది విద్యార్థులు 10 జిపిఏ సాధించి అగ్రస్థానంలో నిలిచారు 9.8 జిపిఏ 46 మంది 9.7 జిపిఏ 27 మంది 9.5 జిపిఏ 31 మంది 9.0 జిపిఏ 197 మంది సాధించాలని శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ పాఠశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని చెప్పారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారితో పాటు డీజీఎం సుధాకర్ ఆర్ఐ సుజిత జోనల్ కోఆర్డినేటర్ సుజన్ రాథోడ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి కుసుమ సత్యనారాయణ ఉపేందర్ శ్రీనివాసరావు తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన ఎస్పిఆర్

- 15 మంది విద్యార్థులకు 10 జీపీఏ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



పది ఫలితాలలో జిల్లా కేంద్రంలోని ఎస్పిఆర్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గత 19 సంవత్సరాలుగా ఎస్ఎస్సి ఫలితాలలో 100శాతం ఫలితాలను సాధిస్తూ, ఈ సంవత్సరం ఫలితాలలో 100శాతం ప్రథమ శ్రేణి ఫలితాలను సాధించింది. అందులో 15 మంది విద్యార్థులు 10 జీపీఎస్ సాధించి నల్లగొండ జిల్లాలో ప్రభంజనం సృష్టించింది. గుండ్ల సాయి చరణ్, టి. కుల శేఖర ముకుంద, కె. అశ్విత రెడ్డి, ఎస్. తన్మయి, ఏం. హర్షిత్ శామ్యూల్, గిరి సాయి చరణ్, ఈ. నేత్ర రెడ్డి, ఎల్. సాయి రిషిత, డి. నందిని, డి. నిర్మల, వి. యశశ్రీ, ఏ. సాయి మహేష్, వి. వైష్ణవి, జి. జైత్రి, జి. శ్రీవిద్య, 10 జీపీఏ సాధించారు. వీరే కాకుండా 12 మంది విద్యార్థులు9.8 జీపీఎస్ సాధించగా, 7 గురు విద్యార్థులు 9.7 జిపిఏ, 13 మంది విద్యార్థులు 9.5, మరో 13 మంది విద్యార్థులు 9.3, 9 మంది విద్యార్థులు 9.2, 4గురు విద్యార్థులు 9.0 సాధించగా 9 జిపిఏ పైగా 73 మంది విద్యార్థులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. హిమవంత రెడ్డి,కరస్పాండెంట్ ఎన్. రామ్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కే వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎం. ఆంథోని, ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

పదవ తరగతి ఫలితాల్లో సన్‌షైన్ ప్రభంజనం

నవతెలంగాణ - చందూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక సన్ షైన్ పాఠశాలలో 10 మంది విద్యార్థులకు 10 జీపీ ఏ స్టేట్ 1%ద్% ర్యాంక్ సాధించారు. 12 మందికి స్టేట్ సెకండ్ ర్యాంక్ 9.8 జీపీ ఏ , 105 మంది పరీక్షకు హాజరైన విద్యార్థులలో 77 మందికి 9 పైన జీపీ ఏ సాధించినట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ కోడి వెంకన్న తెలిపారు.. ఈ సందర్భంగా 10 జీపీఏ సాధించిన పి అఖిల, బి అంజలి దేవి, బి భూమిక, ఎండి జువేరియా, పి రమ్యశ్రీ, జి సారిక, పి వైష్ణవి, జే. చైతన్య, బి దివ్య, కె విశ్వేక్ పదిమంది విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న అభినందించడంతో పాటు పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ ప్రిన్సిపాల్ రవికాంత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఇంతటి ఘనవిజయం సాధించడానికి సహకరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందానికి, విద్యార్థులకు మరియు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

పదిలో 'న్యూస్' స్కూల్ ఉత్తమ ఫలితాలు

- పాఠశాల చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



నల్లగొండ పట్టణంలోని యాటకనారెడ్డి కాలనీలో గల న్యూస్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన కే. శరణ్య 10 జిపిఏ సాధించింది. అదేవిధంగా పి. దీపిక, బి. కీర్తన, ఎండి. హుస్సేఫ్, ఎస్. లోకేష్ లు 9.8 జిపిఏ సాధించడంతోపాటు 9.0 జిపిఏ పైన 34 మంది విద్యార్థులు, 8.0 జిపిఏ పైన 30 మంది విద్యార్థులు, 7.0 జిపిఏ ఏడుగురు విద్యార్థులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి పాఠశాల ఆడిటోరియంలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటినుండి నేటి వరకు ఉత్తమ ఫలితాలతో పాటు 100 శాతం రిజల్ట్స్ సాధించడం గొప్ప విషయం అని తెలిపారు. ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒకరు9.0 జిపిఏ సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ప్రిన్సిపాల్స్ గంట్ల పద్మ అలుగుబెల్లి తిరుమలరెడ్డి, అలుగుబెల్లి స్పందన, ఫాతిమా, పర్వత రెడ్డి, కార్తీక్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జ్యోతి, కవిత, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

100శాతం ఫలితాలు సాధించిన ఎండీఆర్ పాఠశాల

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని ఎండీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఎస్సెస్సీ ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారని ఆ పాఠశాల చైర్మెన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి తెలిపారు.పాఠశాల విద్యార్థి చింతల భవ్య 10,/10 జీపీఏ సాధించిందన్నారు.పాఠశాలలోనే 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు 13 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించగా 17 మంది విద్యార్థులు 8 జీపీఏ ఆరుగురు విద్యార్థులు ఏడు జీపీఏ సాధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా 10 జీపీఏ మార్కులు సాధించిన చింతల భవ్యను, తండ్రి చింతల వెంకటేశ్వర్లను సన్మానించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



స్టేట్ ర్యాంకులతో శ్రీ అంజలి విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నేరేడుచర్ల

2024 ఎస్సెస్సీ ఫలితాలలో నేరేడుచర్ల మున్సిపాలిటీలోనీ శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన డి. మహేశ్వరి, పి.యశస్విలు10/10 జీపీఏతో రాష్ట్ర ర్యాంకు లు సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి,డైరెక్టర్ సుంకరి క్రాంతికుమార్ మంగళవారం తెలిపారు. పరీక్షకు 21 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులై 100శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు.10/10 సాధించిన మహేశ్వరి యశస్విలను అభినందించి స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచా కాల్చారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు జనార్దన్, యాకుబ్, నాగప్రసాద్, రహీం దర్‌రెడ్డి, జానకిరాములు, ఆది నారాయణ, సతీష్,రాము, శ్రీనివాస్ రెడ్డి,నాగరాజు,ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట మండలంలోని ఎల్కారం గ్రామంలో గల పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు పరిశీలించారు. ఎర్కారం పీఏసీఎస్‌లో ఇప్పటివరకు 1, 91, 426 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు పీఏసీఎస్ ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి తెలిపారు.ధాన్యం కొనుగోలుకేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతు ఆవుదొడ్డి వీరయ్య 120 బస్తాల ధాన్యాన్ని తీసుకొని రాగా ఇంత తొందరగా ధాన్యం కొనుగోలు, ఎగుమతి, దిగుమతులు గతంలో ఎప్పుడు కాలేదని ఆయన కలెక్టర్‌కు వివరించాడు.అదే గ్రామానికి చెందిన ఎం.రోశయ్య 275 బస్తాల ధాన్యాన్ని తీసుకురావడం జరిగిందని, చాలా తొందరగా ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఈసారి కొనుగోలు కేంద్రాల విషయంలో కలెక్టర్ మంచి ఏర్పాట్లు చేశారన్నారు.లారీలను పంపి త్వరగా ఎగుమతులు అయ్యేలాగా చూశారని తెలిపారు. మొదళ్ళ గంగయ్య 155 బస్తాల ధాన్యాన్ని తీసుకొని రాగ కోనుగోలు వేంటనె జరిగిందని తెలిపాడు. మిల్లుల వద్ద కూడా ధాన్యాన్ని దిగుమతి త్వరగా జరుగుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులు, ఎగుమతి, దిగుమతుల గురించి మేనేజర్ వెంకటరెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 12,755 రైతుల నుండి 1,47,820 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు.అదేవిధంగా రైతుల ఖాతాలో 159 కోట్ల రూపాయలను జమ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో



సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ మేనేజరు వెంకట్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పదిఫలితాల్లో 'జయ'విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట

పదో తరగతి పరీక్షల్లో జయ ప్రభంజనం సృష్టించినట్లు జయ పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ ,డైరెక్టర్లు బింగి జ్యోతి, జల్లా పద్మ లు తెలిపారు. మంగళవారం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 386 మంది విద్యార్థుల్లో 73 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారన్నారు.64 మంది 9.8 జీపీఏ సాధించగా 57 మంది 9.7 జీపీఏ సాధించారన్నారు.46 మంది 9.5 జీపీఏతో పాటు 333 మంది విద్యార్థులు 9 అంత కంటే ఎక్కువ జీపీఏ సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందాన్ని సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల యజమాన్యం అభినందించింది.



'విద్యాభారతి'విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని విద్యాభారతి పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ నంద్యాల నరేందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు.ఫలితాల్లో గడ్డమిది వినయ్ 10కి 10 పాయింట్లు సాధించగా ఉంగరాల వినయ్ 9.8, గోళ్ళ నవ్య 9.7, కొడకండ్ల హర్షిత 9.7, బొల్లం.ధరణి కుమార్ 9.7, కతయత్ గౌతమ్ 9.5, పెద్దోళ్ళ ప్రణవి 9.5, బయ్యా శివసాయి 9.5, పరాల శివ 9.3, మట్టపల్లి మహేష్ 9.2, మంత్రి వేణుగోపాల్ 9.0 గా మొత్తం 25 మంది విద్యార్థులకు గాను 25 మంది పాస్ అయ్యారన్నారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ , ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రగతి విద్యాలయం విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నేరేడుచర్ల

2024 విద్యాసంవత్సరం తెలంగాణలో పదవ తరగతి ఫలితాలలో నేరేడుచర్లలోనే ప్రగతి విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్‌తో పాటు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లతో మండలంలోని మొదటి స్థానంలో నిలిచారని మంగళవారం ప్రగతి విద్యాసంస్థల చైర్మెన్ కొప్పుల రంగారెడ్డి, పాఠశాలహెచ్‌ఎం కొప్పుల భాస్కరరెడ్డి తెలిపారు. ఎం.చరణ్‌తేజ 10 జీపీఏ సాధించగా , స్నేహలత, కిషోర్ ప్రణీతలు 9.8 జీపీఏ సాధించారన్నారు.వీరితోపాటు 16 మంది విద్యార్థులు 9జీపీఏకు పైగా సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



కాకతీయ పాఠశాల విద్యార్థుల విజయ విజయకేతనం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు విజయ కేతనం సృష్టించారని ఆ పాఠశాల చైర్మెన్ గుండా హరి నారాయణ, ప్రిన్సిపాల్ గాలి రమేష్, డైరెక్టర్ జీవీలు తెలిపారు. పాఠశాలకు చెందిన డి. సింధు శ్రీ, బి. అక్షయ, షేక్ సాధికలు 10/10 జీపిఏ సాధించినట్లు తెలిపారు. అంతే కాకుండా పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 9.8 జీపిఏ, ఏడుగురు విద్యార్థులు 9.7 జీపిఏ, 26 మంది విద్యార్థులు 9 జీపిఏ పైన సాధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సహకరించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు.



సత్తా చాటిన పినాకిల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణలో విడుదలైన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో నేరేడుచర్ల పట్టణానికి చెందిన పినాకిల్ పాఠశాల మణిదీపాలు విజయదుందుభి మోగించారని ఆ పాఠశాల అధినేత మదార్ మంగళవారం తెలిపారు.అనంతు ఆశ్లేష 10/10, మహ్మద్ జునైరా 10/10 సాధించారన్నారు.ఎక్కువ మంది విద్యార్థులు 9 శాతం జీపీఏ పైగా సాధించారన్నారు. మా పాఠశాలలో నిరంతరం పఠనం,లేఖనం ఉంటాయి.తెల్ల కాగితాలకు అనంత శక్తి నిచ్చే సృజనాత్మకత కలిగిన విద్యను అందిస్తామన్నారు.ఎనిమిదేండ్లుగా కలను మెళకువలోనే కంటూ అక్షరాల్లో వెలిగిస్తూ వివిధ రంగాల్లో సామాజిక, కళా వెలుగు తారలై నిలుస్తున్నారన్నారు.సామాజిక ఆదర్శాలు, విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా ఈ ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు.పినాకిల్ అక్షర వ్యవసాయంలో తగిన తోడ్పాటును అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ... మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల ఆశీస్సులతో.. వరుసగా మూడోసారి 10/10 సాధించిన వెలుగు వజ్రాల మేరు పర్వతం పినాకిల్ ఆణిముత్యాలు అనంతు ఆశ్లేష, మహమ్మద్ జునైరా లతోపాటు పదవ తరగతి ఫలితాలలో విజయం సాధించిన ప్రతి ఒక్కర్ని అభినందించారు.



పది ఫలితాల్లో మెరిసిన గురుకుల ఆణిముత్యాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

పదవ తరగతి ఫలితాల్లో తుంగతుర్తి మండలంలో 97.27శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయినిలింగయ్య తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, గురుకుల,ప్రయివేట్ పాఠశాలలన్ని కలిపి మొత్తం 17 పాఠశాలలో మొత్తం 514 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 500 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే ఆరో స్థానంలో నిలిచిందన్నారు.మండలకేంద్రంలోని తెలంగాణ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు సాయికుమార్, రామావత్ చంటి పది జీపీఏ సాధించారని తెలిపారు. వెంపటి పాఠశాలకు చెందిన గుండగాని ఉదయిని 9.8, మేరీమదర్ పాఠశాలకు చెందిన గుండగానిసాత్విక్ 9.8, తుంగపాటి వర్షిత 9.7,ఆర్‌పీఆర్‌పీ పాఠశాలలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 9.7, మైనార్టీ పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి 9.7 జీపీఏ సాధించారని తెలిపారు.అదేవిధంగా శ్రీ విద్యాభారతి పాఠశాలకు చెందిన ఎల్.గీతిక 9.5 రామడుగు శ్రీనిషిత9.3 సాధించారని తెలిపారు. మొత్తం 17 పాఠశాలలో 11 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



పది ఫలితాల్లో 'నాగార్జున'విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు మరో మారు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని మంగళవారం ఆ పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ తెలిపారు.10వ తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు, శాదం అనన్య రెడ్డి 10జీపీఏ పాయింట్లు సాధించగా, బండపల్లి హారిక,కొమ్మ గౌతమి,ఆకుల వైష్ణవి,నోముల శ్రీనిధి,భయ్యా లక్ష్మీ ప్రసన్న 9.8 జీపీఏ పాయింట్లు సాధించారన్నారు.కాగా 82% మంది విద్యార్థులు 9.3 జీపీఏ పాయింట్లకు పైగా మార్కులు సాధించారని ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం నుండి విద్యార్థులకు పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహిస్తూ ఆయా సబ్జెక్టులలో 100శాతం పాయింట్లు సాధించేలా తర్ఫీదు ఇవ్వడంతోనే గత 23 సంవత్సరాల నుండి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు.10 జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థులకు రూ.10వేల పారితోషికం పాఠశాల తరపును అందజేస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది గుర్రం యాదగిరిగౌడ్,బిక్కి రామన్న,బెల్లంకొండ రమేష్,మొహమ్మద్ మదీన్, వీరన్న,యశ్వంత్,రాజేశ్వరి, మౌనిక,శ్రీలత,నవ్య, సునీత,యాశ్మిన్ అభినందించారు.



ఉత్తమ ఫలితాలను సాధించిన మండల విద్యార్థులు

నవతెలంగాణ-అర్వపల్లి

పదవ తరగతి ఫలితాల్లో మండలంలో ఆరు ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులు 360 విద్యార్థులకు గాను 360 మంది ఉత్తీర్ణతను సాధించారని ఎంఈఓ బాలునాయక్ తెలిపారు.నూటికి నటి శాతం మండలంలో ఉత్తీర్ణత శాతం సాధించే విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ సాధించారన్నారు.

పది ఫలితాల్లో 'తేజ' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణపరిధిలోని కొమరబండ తేజ విద్యాలయ విద్యార్థులు మంగళవారం విడుదలైన పది ఫలితాల్లో ప్రతిభ చూపారని ఆ పాఠవాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు తెలిపారు.మొత్తం 38 మంది విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించారన్నారు.విద్యార్థుల సరాసరి గ్రేడు 9.5 జీపీఏ సాధించారన్నారు. ఇద్దరు విద్యార్థులు ప్రవీణ్,ధరణిశ్రీ 10జీపీఏ పాయింట్లు సాధించారన్నారు. ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.



సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సూర్యాపేట

మంగళవారం వెలువడిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించినట్లు జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆఫీయా, శ్రీనిత్య10కి 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు.మొత్తం 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు చెప్పారు.14 మంది విద్యార్థులు 9కి పైగా జిపిఏ సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.



నవోదయ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట

మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నవోదయ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆపాఠశాల కరస్పాండెంట్ మారం లింగారెడ్డి తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులైన డి .సిద్ధార్థరెడ్డి,ఎస్‌కె.గుల్జార్, జైనాబ్‌లు 10/10 జీపీఏ సాధించారన్నారు.జి .చరణ్, పి .అఖిల్ కుమార్ 9.8/10 జీపిఏ సాధించగా జి .శాన్వి, బి. చందు ,పి .సూర్య ,ఈ. హనీష్ లు 9.7 జీపీఏ సాధించారని వివరించారు. అదేవిధంగా డి.జస్వంత్ ,ఆర్ .రోహిత్, జి . ఎనోస్, ఏ .రక్షిత ,జి. జగదీశ్వర్‌నాయక్, సిహెచ్. యశ్విత లు 9.5 జీపీఏ సాధించారని పేర్కొన్నారు.ఇంకా 36మంది విద్యార్థులు 9.0 పైగా జీపీఏ సాధించారన్నారు.విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,ఉపాధ్యాయబృందాన్ని ఆయన అభినందించారు.



పది ఫలితాలలో 'విజయమేరీ'విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-నూతనకల్

పదవ తరగతి ఫలితాల్లో విజయమేరీ ఉన్నత పాఠశాల విజయకేతనాన్ని ఎగరవేసిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ బోనాంజ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీనా తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మా పాఠశాలల్లో పదవ తరగతిలో విద్యను అభ్యసించిన 48 మంది విద్యార్థులకు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. అందులో పసునూటి సుమశ్రీ 10 జీపీఏ మార్కుల సాధించి రాష్ట్రంలోని అత్యున్నత స్థానాన్ని పొందిందని తెలిపారు. 9.7 జీపీఏ మార్కులను గోపగాని మేఘన, మన్నెం రేష్మాలు, 9.5 జీపీఏను ఉప్పుల ప్రవళిక ,పల్సు నితిన్, బొడ్డుపల్లి రాకేష్‌తో పాటు 9.0 జీపీఏకు పైగా మార్కులు సాధించిన వారు 28కి పైగా ఉండడం అభినంద నీయమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మా పాఠశాలల్లో విద్యనభ్యసించే పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు ప్రతిష్ట తీసుకొచ్చిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.



సత్తా చాటిన గుడిబండ హైస్కూల్ బాలికలు

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలపరిధిలోని గుడిబండ హైస్కూల్ బాలికలు మంగళవారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో పదికి పది జీపీఏ సాధించి బాలికలు సత్తా చాటారని ఆ పాఠశాల హెచ్ఎం విమలకుమారి తెలిపారు. విద్యార్థులు 27 మందికి 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు సాధించారన్నారు.కాగా ఇద్దరు విద్యార్థినులు 10/10జీపీఏ సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారన్నారు. పాఠశాల నుండి జి.సమత, కె.కల్పన 10 జీపీఏ సాధించారన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

'పది'ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు

నవతెలంగాణ-చిలుకూరు

పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేది మంగళవారం 10వ తరగతి ఫలితాలలో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ పాఠశాలకు చెందిన ఎం.చరణ్‌సాయికి 9.5 జీపీఏ సాధించాడని ఆ పాఠశాల హెచ్‌ఎం కర్నాకర్‌రెడ్డి తెలిపారు గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందిన హరి చరణ్, సుమన్, అరవింద్, భవ్యశ్రీలకు 9.8 మార్కులు వచ్చాయని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ తెలిపారు.మరో 11 మందికి 9.7 మరో 13 మందికి 9.5 మార్కులు వచ్చాయని తెలిపారు.

'పది'ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఏడుగురు విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించి జయ పాఠశాల ప్రభంజనం సృష్టించిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.10వ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 46 మంది కాగా వారిలో 7గురు విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించారన్నారు.6గురు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించగా మరో 6గురు విద్యార్థులు 9.7 జీపీఏ సాధించారన్నారు.నలుగురు విద్యార్థులు 9.5 జీపీఏతో మొత్తం 40 మంది విద్యార్థులు 9 అంతకంటే ఎక్కువ జీపీఏ సాధించారని తెలిపారు. పాఠశాల నుండి 10 జీపీఏ సాధించిన విద్యార్థులు పి అక్షరమైత్రేయి, ఎమ్ డి అఫ్రా జునైన, ఎమ్ రీతిక, ఎస్‌కె.సాధియాఇర్ఫానా, బి.అరుద్రకుమార్, ఎన్.వశీకర్, సీహెచ్.భానుశంకర్ లు ఉన్నారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకబృందాన్ని, సహకారం అందించిన తల్లిదండ్రులను, పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా, పద్మలు ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు.





సృజన విద్యార్థుల విజయభేరి

నవతెలంగాణ-సూర్యాపేట

పదవ తరగతి పరిక్ష ఫలితాలలో సృజన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. తొమ్మిది మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారని ఆ పాఠశాల యాజమాన్యం శ్రీనివాసరావు, రవికుమార్ లు తెలిపారు.అదేవిధంగా 10/10 సాధించిన విద్యార్థులలో సాత్విక, అశ్విత్ రెడ్డి, వెంకటాదిత్య, రోహిత్ సాయి, విశాల్, లక్ష్య, శ్రీజ, యశ్విత, శ్రీహర్ష వున్నారని వివరించారు. ఐదుగురు విద్యార్థులు మానస, గణేష్, సాదియ, నిఖిల్, ముతహారాలు 9.8 సాధించారని తెలిపారు. పది మంది విద్యార్థులు 9.7 సాధించగా, పరిక్షకు హాజరైన 66 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రశంసించారు.కాగా 43 మంది విద్యార్థులు 9 జీపీఏకు పైగా సాధించారని తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు యాజమాన్యం అభినందించింది.

ఆత్మకూర్ఎస్‌లో 93.04 ఉత్తీర్ణత

ఆత్మకూర్ఎస్:ఆత్మకూర్ ఎస్ మండల10వ తరగతి లో 93.04శాతం ఉత్తీర్ణత సాదించినది. మొత్తం 11ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మోడల్ స్కూల్, గురుకుల, కేజీబీవీ పాఠశాల ల తో పాటు నెమ్మికల్ పీజీఎఫ్ ప్రయివేట్ పాఠశాలలు ఉండగా.9.7 జీపీఏ వచ్చింది. ఒక్క గురుకుల మాత్రమే 9.7 సాధించింది.మండలంలో మొత్తం 357 మంది విద్యార్థుల పరీక్ష రాయగా 335 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు . 212 మంది బాలురు పరీక్ష రాయగా 198 మంది ఉత్తీర్ణత సాధించారు. 145 మంది బాలికలు పరీక్ష రాయగా 137 మంది ఉత్తీర్ణత సాధించారు.

పది ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణతతో మండల పాఠశాలల ప్రభంజనం

నవతెలంగాణ-తిరుమలగిరి

మంగళవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఎస్ఎస్‌సీ పరీక్షలలో భాగంగా మండల కేంద్రంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతో పాటు గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో ప్రతిభ చూపించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 20 మంది విద్యార్థులకు 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. వారిలో ఏ.కీర్తి ప్రియ 10 జీపీఏ మార్కులు సాధించి మండలంలోనే మొదటి ర్యాంకు సాధించారు. 9.8 గ్రేడ్ పాయింట్లతో షేక్ ఆసియా, 9.7 గ్రేడ్ పాయింట్లతో శివ దీపిక, దొరబాబు, అఖిల్ ఉత్తీర్ణులైనారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది. అదేవిధంగా ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 100% ఉత్తీర్ణతతో 22 మంది విద్యార్థులకు 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 9.8 గ్రేడ్ పాయింట్లతో బి.భవిత, 9.7 పాయింట్ల తో సాయి ప్రియ, అమూల్య 9.5 మార్కులతో సాత్విక, సారిక మొత్తంగా 9.0 శాతం మార్కులతో 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని పాఠశాల చైర్మన్ చిన్నబత్తిని బాలరాజు, ఏవో చిన్న బత్తిని ఆంటోని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులని పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు రామాంజనేయులు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో 87 మంది విద్యార్థులకు 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు 9.7 గ్రేడ్ పాయింట్ల తో ఏ. వర్ష, 9.5 గ్రేడ్ పాయింట్లతో వి.కావ్య,ఇ. లత మార్కులు సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 103 మంది విద్యార్థులకు వంద మంది ఉత్తీర్ణులై 9.7శాతం మార్కులతో పి. ప్రవళిక, ఆర్. యశ్వంత్, 9.5% మార్కులతో శ్రీనిధి, నవీన్, పావని ఉత్తీర్ణులైనారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 15 మంది విద్యార్థులకు 15 మంది ఉత్తీర్ణులు కాగా 9శాతం మార్కులతో వైష్ణవి, దివ్య, శివ ప్రియ వీరికి పాఠశాల ప్రత్యేక అధికారిని రాపోలు సుస్మిత ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణతతో 47 మంది విద్యార్థులకు 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు వీరిలో 9.7శాతం మార్కులతో ప్రసన్న, కీర్తి, అమూల్య, శివప్రసాద్, శివ శంకర్, మహర్షి, ఆయేషా, అనుసరా జబీన్ లు 9.5% మార్కులతో అజయ్, అర్చన, అభిరామ్, శైలజ, గీతిక ఉత్తీర్ణులైనారు వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ విపిన్‌కుమార్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వశిష్ట ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినారని వారిలో 9.3 మార్కులతో 9.2 మార్కులతో రాజబాబు, పావని, పవన్ కళ్యాణ్ ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సృజన్ రెడ్డి తెలిపారు. అక్షర స్కూల్లో 44 విద్యార్థులకు 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు వీరిలో 9.7 మార్కులతో వినయ్ కుమార్, వర్ష 9.5% మార్కులతో ప్రీతి, మేఘన ఉత్తీర్ణులైనారు.

మండల వ్యాప్తంగా తొండ గ్రామ పాఠశాలలో 10కి మంది విద్యార్థులకు పదిమంది, తాటిపాముల గ్రామ పాఠశాలలో 22 మంది విద్యార్థులకు 22 మంది, వెలిశాల గ్రామ హైస్కూల్లో 13 మంది విద్యార్థులకు 13 మంది, గుండెపూరి గ్రామ హైస్కూల్‌లో 12 మంది విద్యార్థులకు 12 మంది, జలాలపురం గ్రామ హైస్కూల్లో 15 మంది విద్యార్థులకు 15 మంది. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల లో 306 మంది విద్యార్థులకు 302 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.



అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలలో 156 మంది విద్యార్థులకు 155 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా 100శాతం ఉత్తీర్ణతతో ప్రతిభ చాటిన విద్యార్థులందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సన్మానం



నవతెలంగాణ-భువనగిరి

ఇటీవల అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి మెడల్స్ సాధించిన క్రీడాకారులు గుగులోతు సునిల్, మరికొండ గణేష్, శిక్షకులు కోనేటి గోపాల్‌లను మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి భువనగిరికి పేరు ప్రఖ్యాతులు తేవాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సందేల బాల్ రాజ్, నీలం రమేష్, అతికం లక్ష్మీనారాయణ, ఎదునూరి మల్లేశం, చేన్న గౌరీ శంకర్, కే కృష్ణమూర్తి, కంసాని వెంకటేశం, బిమరి నరసింహ, మల్లేశం, చిన్నగారి బలరాం, నాగులు, రామకృష్ణంరాజు ఉన్నారు.

గ్రీన్‌గ్రోవ్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-చౌటుప్పల్

పట్టణ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం చాటారు. ఎం.అక్షర 10/10, బి.వైష్ణవి 10/10 జీపీఏ సాధించి ప్రతిభ కనబరిచారు. ఎ.సుశాంత్‌రెడ్డి, డి.ఆశ్రిత, పి.శ్రావణి, ఎ.కార్తీక్‌లు 9.7 జీపీఏ సాధించారు. మరో 30 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. 13 సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ గ్రీన్‌గ్రోవ్ విద్యాసంస్థలు ముందుకు దూసుకువెళ్తున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు అభినందించారు.

బీజేపీ బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

బీజేపీ బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం పోచంపల్లి కోదండరామిరెడ్డి పెద్దన్న భవనంలో నిర్వహించిన మండల పట్టణ కమిటీ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ దేశాల్లో ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించింది ఏమీ లేదన్నారు. ఇతర దేశాలు అభివృద్ధితో పోటీ పడుతుంటే మన దేశం బుక్కెడు బువ్వ లేక 10 కోట్ల మంది అల్లాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయని అన్నారు. బీజేపీ పదేండ్ల పాలనలో జనం సమస్యలు జరంత కూడా పట్టించుకోలేదని వ్యవసాయ రంగం, పరిశ్రమిక రంగం దెబ్బతిన్నాయన్నారు. దళిత బడుగు మహిళల మైనార్టీల పైన దాడులు పెరిగాయని రాజ్యాంగ సంస్థలే ఆయుధాలుగా రాజకీయ దాడులు చేస్తున్నారని రాజ్యాంగాన్ని రద్దు చేయచూస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన పార్లమెంటును అధికార వ్యవస్థను పత్రిక రంగాన్ని స్వతంత్రంగా నడపకుండా వాటిపై పెత్తనం చెలాయిస్తుందని న్యాయ వ్యవస్థను కూడా ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. భారత్‌లో జీఎస్టీ ద్వారా లభించే పన్నులు 64శాతం పేదలు, మధ్యతరగతి నుంచి వసూలు కాగా మూడు శాతం మాత్రమే టాప్ 10 మంది ధనవంతుల నుంచి వచ్చినట్టు అంతర్జాతీయ సంస్థ ఆక్స్ఫర్డ్ నివేదిక వెల్లడించిందని అన్నారు. మోడీ ప్రభుత్వం లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా ప్రవేట్ దోస్తులకు అమ్మేసిందని మానిటైజేషన్ పేరుతో ప్రజల ఆస్తులను చేసిందని అన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్‌ని అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, టౌన్ కార్యదర్శి కోడె బాల్ నర్సింహ్మ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, మండల, టౌన్ కమిటీ సభ్యులు పత్తి బిక్షపతి,బేతి కమలమ్మ,కోట రమేష్, దుబ్బాక జగన్, నోముల కృష్ణారెడ్డి,కలుకూరి బిక్షపతి పాల్గొన్నారు.





అవకాశవాద పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

అవకాశవాద పార్టీలను ఓడించి, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ కోరారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ అర్బన్ కాలనీ, న్యూ రాంనగర్ కాకినాడ బస్తిలో ఇంటింటి నిర్వహించి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి బాగా పెరిగిందన్నారు. స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని వెలికి తీస్తానని చెప్పి నేటికీ ఆ డబ్బులు తేనటువంటి పరిస్థితి దాపరించిందన్నారు. కార్పొరేట్ వ్యవస్థకు పట్టం కట్టే బీజేపీని ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే సీపీఐ(ఎం)ను గెలిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎన్ ఆశాలత, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు వల్దాస్ అంజయ్య, వనం రాజు, గుమ్మడి రాజు నరేష్ బందెల ఎల్లయ్య, బోడ భాగ్య, సాయి శేషగిరి రావు, చింతల శివ ప్రజానాట్యమండలి కళాకారుల బృందం పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్ నేటి పర్యటన వివరాలు

మంచాల మండలం	తేదీ: 01.05.2024		
1. బండలేమూర్	ఉ॥6-00	8. జాపాల	మ॥12-00
2. చిన్నారెడ్డి గూడ	ఉ॥7-00	9.రంగాపూర్	మ॥1-00
3. ఆరుట్ల	ఉ॥8-00	10.ఎల్లమ్మ తండా	సా॥5-00
4. లత్తాపూర్	ఉ॥9 గం	11. బోడకొండ	సా॥6-00
5.మంచాల	ఉ॥10-00	12.కొర్ర తండా	సా॥6-30
6.చాంద్‌ఖాన్‌గూడ	ఉ॥10-30	13.సిత్తి తండా	సా॥7-00
7.అస్మత్పూర్	ఉ॥11-00	14.ఆంబోతు తండా	రా॥7-30
		15.లోయపల్లి	రా॥8 బహిరంగ సభ.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లా హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనం మరియు పెండింగ్‌లో ఉన్న 4 నెలల జీతం వెంటనే ఇవ్వాలనీ కోరితే కార్మికులను పిలిచి తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకొని అన్ని సక్రమంగా చెల్లిస్తున్నామని అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి కార్మికులకు మోసం చేసిన టీవిటీ కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులను మోసం చేసిన టివిటి యజమాన్యం కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని హాస్పిటల్‌లోని అత్యవసర విభాగం ఎదుట కార్మికులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2022 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం పెంచిన కొత్త వేతనాలను ఆసుపత్రి కార్మికులు అందుకుంటున్నారని కానీ భువనగిరి జిల్లా ఆసుపత్రిలో మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, శానిటేషన్ కార్మికులు మేడబోయిన లక్ష్మమ్మ, జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ, కృష్ణ, సులోచన, సోమనర్సయ్య, ఉమారాణి, నర్సింహా, లక్ష్మయ్య, లలిత, భారతమ్మ, హేమలత, శారద, నాగరాణి, కిరణ్, శేఖర్, మమత, పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మే పరిస్థితి లేదు

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి అర్బన్



ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలో స్థానిక శాసనసభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఇందిరానగర్, పోచమ్మవాడ, కామునికాంత, ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో, ఖజీ మొహల్లా జమల్ ఉల్ బహర్ దర్గాలో, క్రిస్టియన్ గ్రాస్ పాల్ చర్చిలో సర్వమత ప్రార్థనలు జరిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, కుక్కదువ్వు సోమయ్య కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్, వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్, జిట్టా వేణుగోపాల్ రెడ్డి, ఈరపాక నరసింహ వెంకట్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్ చిస్తీ, మజర్, పిట్టల బాలరాజ్, కొల్లూరు రాజు ఆదినారాయణ, రవి వర్ధన్, కాల్య స్వాతి, బాబు, మల్లేష్, రాజు మహేందర్, అశోక వర్ధన్, ప్రభాకర్ మోహన్, పోచయ్య, యాదగిరి స్వామి పాల్గొన్నారు.

జిల్లాలో 90.44 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.44 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 4,537 మంది హాజరు కాగా 4,202 మంది. 92.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 4,571 మంది పరీక్షలకు హాజరుకాగా 88.21 ఉత్తీర్ణత సాధించారు. మొత్తము 9,108 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 8,237 మంది ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో ఫలితాలను పోలిస్తే 9.5శాతం ఈ సంవత్సరం అధికంగా ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలదే ఆధిపత్యం

ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు 99.61శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలు సాధించారు. ఆ పాఠశాలలో చదివిన 21 మందికి 10/10 మార్కులు వచ్చాయి. ఆశ్రమ పాఠశాలలో 68.42 శాతం అతి తక్కువగా మాత్రమే ఫలితాలు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 69.89, జిల్లా పరిషత్ 85.6, కేజీబీవీ 84.95, మోడల్ స్కూల్స్ 91.57, ఆర్‌ఈఎస్ 99.61, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్స్ 98.9 ఆర్‌ఈఎస్ మినీ 99.1, బీసీ వెల్ఫేర్ 98.99, ఆశ్రమ పాఠశాలలు 68.42, ఎయిడెడ్ 100, ప్రైవేట్ పాఠశాలలు 96.73శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ పాఠశాలలో చదివిన 31 మంది 10/ 10 మార్కులు సాధించారు. మొత్తము జిల్లాలో 68 మంది విద్యార్థులు 10/10 మార్కులు సాధించారు.

జిల్లా విద్యాధికారి కే నారాయణరెడ్డి అభినందనలు

యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల వారిని జిల్లా విద్యాధికారి కే నారాయణరెడ్డి అభినందనలు తెలిపారు. గతము కంటే ఈ సంవత్సరం 9.5శాతం ఉత్తీర్ణత పెరిగిందన్నారు. 68 మంది విద్యార్థులు 10/10 మార్కులు సాధించడం అభినందనీమన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడ్య రాజు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-రామన్నపేట

క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ రామన్నపేట విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. వి శివారెడ్డి 9.8 గ్రేడ్, వి హంసిక 9.7 గ్రేడ్ సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.వి.ఎస్. ఎస్ మణి తెలిపారు. మంగళవారం విడుదలైన పరీక్షా ఫలితాలలో 14 మంది పాఠశాల విద్యార్థులు 9.0 పైగా గ్రేడ్ సాధించినట్లు వారు తెలిపారు.



శ్రీ రామకృష్ణ విద్యాలయం విజయ దుందుభి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పదవ తరగతి ఫలితాల్లో ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయ విద్యార్థులు విజయకేతనం ఎగురవేసి ప్రభంజనం సృష్టించారు. పాఠశాల నుండి పరీక్షలు రాసిన 38 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణతనొంది 100శాతం ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ తెలిపారు. దొంతిరి శివకార్తీక్ రెడ్డి 10 జిపిఏ సాధించాడని అలాగే 10 మంది విద్యార్థులు 9.0 జిపిఏ పైన సాధించారని శ్రీ శంకర్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జిల్లా విద్యా శాఖాధికారి డా. కె. నారాయణ రెడ్డి, కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్ మరియు ఆచార్యుల బృందం అభినందించారు.

ప్రగతి విద్యాలయంలో..



ప్రగతి విద్యాలయంలో పదవ తరగతి పరీక్షలలో పాఠశాల చెందిన గుండు శ్రీ వర్దన్ 10/10, నందిని 9.3, సమీర్ 9.3, చందన 9.0, వర్షూరి రాజేష్ 8.5, యశ్వంత్ 8.0, ద్యూతి 8.0 ఉత్తీర్ణత సాధించారు.

పది ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-రాజాపేట

పదవ తరగతి ఫలితాల్లో మండలంలో 96శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 15 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఉండగా నూరు శాతం ఉత్తీర్ణత ఆరు పాఠశాలలో సాధించినట్లు ఎంఈఓ జంగిటి కృష్ణ తెలిపారు. రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన కొంగరి రాకేష్ 10/10 జీపీఏతో జిల్లా స్థాయిలో నిలిచారని చెప్పారు. రాజపేట బాలికలో 8.34తో సరిత, బేగంపేట ఉన్నత పాఠశాలలో 8.3 జిపిఏతో సిహెచ్ శ్రీవిద్య, బొందుగుల ఉన్నత పాఠశాలలో 8.8 జిపిఏతో భానుచందర్, చల్లూరు ఉన్నత పాఠశాలలో 9 జిపిఏతో పూజిత, దూది వెంకటపురం ఉన్నత పాఠశాలలో 8.2 జిపిఏతో వర్షిత, కుర్రారం ఉన్నత పాఠశాలలో 8 జిపిఏతో భూపతి సప్న, నమిల ఉన్నత పాఠశాలలో 8.7 జిపిఏతో వినయ్, పాముకుంట ఉన్నత పాఠశాలలో 8.8 జిపిఏతో జస్వంత్, పారుపల్లి ఉన్నత పాఠశాలలో 7.5 జిపిఏతో భార్గవి, రఘునాథపురం ఉన్నత పాఠశాలలో 10 జీపీఏ తో రాకేష్, రాజపేట బాలుర ఉన్నత పాఠశాలలో 9.5 జిపిఏతో పొట్లూరి ప్రణవి, సింగారం ఉన్నత పాఠశాలలో 7.5 జిపిఏతో భావన, గురుకుల పాఠశాలలో 9.2 జిపిఏతో సాయి చరణ్, మాంటిసోరి పాఠశాలలో 8.7 జిపిఏతో చిన్నం స్నేహిత, జకారియా ఉన్నత పాఠశాలలో 8.8 జిపిఏతో కావ్యాలు నిలిచారని తెలుపుతూ వారిని అభినందించారు.

గురుకుల పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు నూరు శాతం సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. మంగళవారం వివరాలు తెలుపుతూ 76 మంది పరీక్షకు హాజరు కాగా మొత్తం విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. పి. సాయి చరణ్ 9.2 జిపిఏ సాధించగా, ఎన్ రోహిత్ 9.2 పల్లెపాటి సాయి చరణ్, ఏ. అవినాష్, ఏ.రంజిత్ ఏ. శివ, పి. సాయి విగ్నేష్‌లు 9 జిపిఎ సాధించినట్లు వివరించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల హవా

నవతెలంగాణ-తుర్కపల్లి

పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్‌కు చెందిన బద్దం పూజ 9.8, రత్న 9.7, ఆకుల శ్రీవాణి 9.5, అనుశ్రీ 9.5, మాదాపూర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన బావ్య 9.5 మండలంలో అత్యధిక మార్కులు సాధించారు. మోడల్ స్కూల్లో 92 శాతం, తుర్కపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 80 శాతం, దత్తాయపల్లి 78 శాతం, మాదాపురం 77శాతం, రుస్తాపురం 66శాతం, వాసాలమర్రి 64శాతం, ములకలపల్లి 46శాతం, వీరారెడ్డిపల్లి 38శాతం, కేజీబీవీ 27శాతం, గంధమల్ల 14శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 351 మంది పరీక్షలు రాయగా 249 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తం 70.94శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

చామల గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేర్ పట్టణంలో మంగళవారం ద్వారకా నగర్ 180 బూతు పట్టణంలో కాంగ్రెస్ గెలుపు కోసం, గడపగడప ప్రచారంలో భాగంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మత్స్యశాఖ అధ్యక్షులు బరిగే శ్రీనివాస్, దూసరి బిక్షపతి, రాజ బోయిన సిద్ధులు, గాజ బిక్షపతి, భరిగే సరస్వతి, లాస్య భవాని, వాసిని తదితరులు పాల్గొన్నారు.



పది ఫలితాల్లో ట్రినిటీ విద్యాసంస్థల విజయకేతనం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. కె.వివేకానంద 10/10 జీపీఏ సాధించారు. న్యూటన్, శ్రీజ, జయలక్ష్మీ, శ్రీజ, రమ్యశ్రీ 9.8 జీపీఏ సాధించి ప్రతిభ కనబరిచారు. ఎం.మానస, పి.బిందు, సహస్ర, హిమని 9.7 జీపీఏ సాధించారు. 23 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అభినందించారు. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థికి 25వేల రూపాయల చెక్కు అందజేశారు.

గౌతమి హైస్కూల్ సంచలనం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని గౌతమి హైస్కూల్ విద్యార్థులు 10/10 సాధించిన విద్యార్థులు అర్థం లోకేష్ 10/10, ఆకుల విశాల్ తేజ 10/10, భారత అఖిల 9.8/10, రవ్వ మనోహర్ 9.8/10, డబ్బికార్ శ్రావ్య 9.8/10, ఏలే వరుణ్ 9.8/10, గుండు అఖిల్ 9.7/10, ఒంట్టెద్దు బిందు ప్రియ 9.7/10, ఉడుగు స్ఫూర్తి 9.7/10, రాగుల నందిని 9.5/10, చెక్క వర్షిత్ 9.5/10, విద్యార్థులు 38కి 38 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే కృష్ణవేణి హైస్కూల్‌లో సిద్ధగోని శ్రీతేజ 10/10, వంగూరి వర్షిని 9.8, డి హర్షిత 9.8, మహాత్మ జ్యోతిరావు పూలే విజేందర్రెడ్డి 10/10, శ్రీకాంత్ 9.8, వంశీ 9.5 ఆదిత్య 9.3 సాధించారు.

మేడే ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణంలో, మండలంలోని పలు గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. వడవాడ నా జెండా ఎగరేసేందుకు సీఐటియు, ఐఎఫ్‌టియు, ఐఎఫ్‌టియు, ఎఐటియుసి కార్మిక సంఘాలు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం, మేడే జరుపుకునేందుకు కార్మికులు సిద్ధమయ్యారు.

వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-రామన్నపేట



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎప్పటిలాగే అత్యుత్తమ ప్రతిభను కనబర్చి ఉత్తమ ఫలితాలు సాధించారు. 9.8 జిపిఏతో 7 గురు విద్యార్థినిలు, 9.7 జిపిఏతో నలుగురు విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, అస్మ, శ్రీనివాస్, స్వామి, లింగస్వామి, సులక్షణ, నాగరాజు, ముత్యాలు, సంతోష్, శాంతి, సునీత, సుధారాణి, అశ్విని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పది ఫలితాల్లో మండల టాపర్లుగా యోగేంద్ర, మణికంఠ

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)





పదో తరగతి ఫలితాల్లో మండలంలోని కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పెరబోయిన యోగేంద్ర 9.5 జీపీఏ, పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లోడి మణికంఠ 9.2 జీపీఏ గ్రేడ్లను సాధించి మండల టాపర్లుగా నిలిచారని మండల విద్యాధికారి వి శ్రీధర్ తెలిపారు. మండలంలో 93 బాలురు, 94 బాలికలు 187 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారని, 81 బాలురు, 85 బాలికలు 166 మంది విద్యార్థులు 88.77శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

దక్షితను అభినందించిన ఎస్ఐ

మండల కేంద్రానికి చెందిన పాశం మోహన్ రెడ్డి కూతురు పాశం దక్షిత రామన్నపేటలో గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతూ మంగళవారం వెలువడిన ఫలితాల్లో 10/10 సాధించిన దక్షితను స్థానిక ఎస్సై నాగరాజు అభినందించారు. ఈ సందర్భంగా దక్షితను కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ప్రముఖ వ్యాపారవేత్త తొర్ర విష్ణు అభినందించారు.

10వ తరగతిలో ఎంజేపీటీబీసీ విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ-మోటకొండూర్

10వ తరగతి ఫలితాల్లో మోటకొండూర్ మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ అల్లని జ్యోతి తెలిపారు. మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఏడుగురికి 9.8, పది మందికి 9.7 జీపీఏ, మొత్తం 81 విద్యార్థినులకు గాను 81 మంది పాసై 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం




నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

మంగళవారం వెల్లడించిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని యాజమాన్యాలు తెలిపాయి. భువనగిరి పట్టణ కేంద్రంలోని చిట్టిప్రోలు హిమశ్రీ 10/10 మదర్ తెరిసా పాఠశాల, మాదిరెడ్డి రిత్విక 10/10 కృష్ణవేణి పాఠశాల, ఈరే కార్ సాయి కృష్ణ 10/10 ప్రెసిడెన్సి పాఠశాల, ఏ శృతిక రెడ్డి 10/10 శిలోజు అక్షిత, సాధన పాఠశాల విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. 9.8 జీపీఏ జి సాత్విక, 9.8 బి హిమ వర్షిని విజ్ఞాన్ పాఠశాల, 9.8 బింగి జ్యోత్స్న శ్రీ ఇండియా మిషన్ పాఠశాల, 9.5 తోటకూర అక్షయ సాయి ప్రశాంతి పాఠశాల, 9.7 కే దీక్షిత మాంటిసోరి పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. కృష్ణవేణి, సాధన పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్, రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నలంద విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-బొమ్మలరామారం





మండలంలోని తూముకుంట గ్రామంలోని నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన పి.శ్రీసౌమ్య, వనం శైలజ 9.8 గ్రేడ్ పాయింట్లతో మండలంలో టాప్ ర్యాంకర్ నిలిచారు. మొత్తం 21మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినది. వీరిని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ రజితకీర్తి,భాస్కర్ గుప్తా, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

ఏకశిల విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



Bandi Sushma H.T.No. 2420107940 | Chinthakindi Sai Teja H.T.No. 2420108088 | Manga Sai Yashwanth H.T.No. 2420108276 | Guda Deekshith Goud H.T.No. 2420107980

పదవ తరగతి ఫలితాల్లో ఆలేరు పట్టణంలోని ఏకశిలా హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి 10 జిపిఏ సాధించి అత్యుత్తమ ప్రతిభ కైవసం చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. బండి సుష్మా, గూడ దీక్షితు, మంగ సాయి యశ్వంత్, చింత కింది సాయి తేజ, 10 జిపిఏ సాధించారు. నల్ల శ్రావణి, జెన్నే సుచిత్ర, నిగ్గుల సాయికుమార్ 9.8 జిపిఎస్ సాధించారు. మైల వైష్ణవి , కాటం కావేరి, వల్లపు నితిన్ , గవ్వల మల్లికార్జున్, చిరిగ శివ రామకృష్ణ , చింతకింది దీక్షిత్ 9.7 జిపిఎ సాధించారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను, పాఠశాల సెక్రెటరీ సి ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ సీ సాయి కేతన్ రెడ్డి, ప్రిన్సిపల్ సి ఇందిరా అభినందించారు.

విద్యార్థి మేడి హేమంత్‌సాయికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

మండలంలోనివట్టిమర్తి గ్రామంకు చెందిన మేడి కృష్ణయ్య కుమారుడు మేడి హేమంత్ సాయి కు పదవ తరగతి వార్షిక పరిక్ష ఫలితాలలో 9.5జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చి ంచాడు.ఈ సందర్భంగా ఆయనను వారి తల్లిదండ్రుల సమక్షంలో ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.



రేపటి నుండి 4 వరకు పీఓ, ఏపీఓలకు శిక్షణా తరగతులు: కలెక్టర్

నల్గొండ కలెక్టరేట్ :నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం లో ఎన్నికల విధులకు నియమించబడిన పీఓ,ఏపీఓ, ఇతర పోలింగ్ సిబ్బందికి మే 2 నుంచి 4 తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడత శిక్షనా కార్యక్రమాలు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు మధ్యాహ్నం రెండు గంటలకు రెండు విడతల శిక్షణ కార్యక్రమాలు వారికి విధులు కేటాయించిన అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు శిక్షణకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల విధులకు నియమించబడిన సిబ్బందికి ఉత్తర్వులను అందజేసే ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి విద్యాశాఖకు సంబంధించిన ఉద్యోగులకు ఎంఈఓ ద్వారా, ఇతర ఉద్యోగులకు ఎంపీడీవో ద్వారా అందజేయాలని ఆదేశించారు. మే 2 ,3 తేదీలలో పి ఓ, ఏపీఓ లకు ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం రెండు గంటల వరకు,4 వ తేదీ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ఇతరపోలింగ్ సిబ్బందికి తరగతులు ఉంటాయని తెలిపారు.

ఉపాధికూలీల హక్కులను కాపాడేందుకు..

సీపీఐ(ఎం) అభ్యర్థి జహాంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

ఉపాధి కూలీల హక్కులు రక్షించి ఉపాధి కూలీని 200 రోజులకు పెంచి 600 వేతనము ఉండాలంటే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఎండి.జహంగీర్‌ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఉపాధి కూలీలను కోరారు. మంగళవారం గట్టుప్పల మండలం వెల్మకన్న గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలను పని ప్రదేశంలో కలిసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలు కార్మిక వర్గానికి ఉపాధి హామీ కల్పించాలని చట్టం తేవడానికి సిపిఎం పార్టీ పోరాడిందని



దాని ఫలితంగానే ఉపాధి హామీ పని వచ్చిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 వేతనం ఇవ్వాలని సీపీఐ(ఎం) అనునిత్యం పోరాటం చేస్తున్నదని గుర్తు చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపి అన్ని వస్తువులపై విపరీతమైన ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరిసిందని ఆవేదన వ్యక్తం చేశారు .మరో మారు బిజెపికి ఓటు వేసినట్లయితే బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని యోచిస్తుందని అలా జరిగితే కార్మికుల హక్కులు కాపాడబడవన్నారు. కార్మికుల హక్కులు కాపాడాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధి కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు కొండ వెంకన్న , వెల్మకన్నె ఎంపీటీసీ చాపల మారయ్య , జిల్లా మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ హయాంలో కార్మికులకు రక్షణ లేదు

- 'నవతెలంగాణ'తో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మోడీ పాలనలో గత 9 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారు. యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయి. మేడే వారోత్సవాల సందర్భంగా నవతెలంగాణతో సీఐటీయూ ఉపాధ్యక్షులుతుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రతి ఏటా లక్షల కోట్ల రాయితీలు కట్టబెడుతూ, ప్రజలపై భారాలు వేస్తున్నది. దేశం అంటే అబా ఆదానీల పొత్తుగా మార్పుతున్నది. గ్యాస్, పెట్రోల్, డీజిల్తో సహా అన్ని రకాల వస్తువుల ధరలు అడ్డగోలుగా పెంచింది. సంవత్సరానికి 2కోట్లు ఉద్యోగాలు, రూ.15 లక్షలు పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని, ధరలు తగ్గిస్తామని తదితర హామీలుఅమలు చేయకుండా ప్రజల్ని మోసం చేసించి, తినే తిండి పైనా, కట్టే బుట్టపైనా, ప్రతి వస్తువుపైన జిఎస్టీ విధించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచింది. బడ్జెట్లో కోతలు పెట్టింది. కేంద్ర స్కీంలకు నిధులను తగ్గించింది. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని, 3-4 ప్రభుత్వం రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తున్నది. జిల్లాలో ఎక్కడా కార్మికులకు 8 గంటల పనిదినాలు అమలు



కావడం లేదు. కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టం. కాంట్రాక్ట్ లేబర్ లాంటి చట్టాలు అమలు కావడం లేదు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇప్పడంలేదు. జిల్లాలో ఏ రంగంలోనూ సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. రాజ్యాంగం కల్పించినకార్మిక హక్కుల ను కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుంది. కార్మిక ప్రయోజనాలను కేంద్రం హరి స్తోంది. సవరణల పేరు తో కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్నారు. పేదల ను కొట్టి ధనికులకు ప్ర యోజనల విధానాలు కేంద్రం న్నాయి. ఎన్డీఏ ప్ర భుత్వం హయాంలో దేశ ప్రజలకు అచ్చేదిన్ వస్తాయని చెప్పిన మోదీ మాటలు మూటలుగానే పోయాయి. కార్మిక చట్టాల సవరణలు చేసేందుకు కేంద్రం. చేస్తున్న ప్రయత్నా అడ్డుకుంటాం. ఎన్నో పోరాటాలు చేసి సాధించు కున్న చట్టాలను సవరించి కార్పొరేట్ వ్యవస్థలకు రాభం చేసేందుకు ప్రయ త్నించడం బాధాకరం. కేంద్రం కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తుంది.

యువతను మోసగించిన బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-మునగాల

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014 సాధారణ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసిన బీజేపీని ఓడించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్ పిలుపునిచ్చారు.మంగళవారం నేలమర్రి గ్రామంలో డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ యువతకు ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరించారని విమర్శించారు.పదేండ్లుగా బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి అన్ని వర్గాల ప్రజలను మోసగించి ందన్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ ఎమైందని ప్రశ్నించారు పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగం లాంటిదేనని, దేశ యువతను అవ మానించేలా ప్రధాని మాట్లాడారని గుర్తుచేశారు.ఉద్యోగాలు



భర్తీ చేయకుండా యువతను మోసగించిన బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా,స్టాటప్ ఇండియా అనే మోసపూరిత నినాదాలతో ప్రజలను మభ్య పెట్టారని తెలిపారు.స్వాతంత్ర్య అనంతరం దేశంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ పదేండ్ల పాలనలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువ నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగకల్పనకు చర్యలు చేపట్టకుండా నిరంతరం మత విద్వేషాలు, భావోద్వేగాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది కోసం బీజేపీ ప్రభుత్వం పాకులాడుతుందన్నారు.మరోసారి ఎన్నికల్లో మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని బీజేపీ యత్నిస్తుందన్నారు.దేశ రక్షణకు రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కుల కోసం బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు బచ్చలకూర సురేందర్,బచ్చలకూర సిఖిందర్,సోమపంగు సూర్య తేజ,సాయితేజ,గోపి,సురేష్ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేందుకు జహంగీర్ ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు ను ప్రజలు ఆదరించి భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు



మునుగోడులో..

బండ శ్రీశైలం కోరారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలో దేవాలయాల దగ్గర ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) బోనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను పార్లమెంటుకు పంపేందుకు ప్రజలను కోరారు . భువనగిరి గడ్డపైన సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని తెలిపారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు , మరోపక్క ప్రజల బలంతో వస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అనే అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిమొగదాల వెంకటేశం, సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. మంగళవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని, మునుగోడు నియోజకవర్గవెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమన్నారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు, సాగు,తాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఇండ్ల స్థలాల కోసం, కార్మికుల కోసం, గీత కార్మికుల సమస్యల కోసం, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడింది కమ్యూనిస్టు లేనని తెలిపారు. బీజేపీ మతాన్ని ముందుకు తీసుకొచ్చి మళ్లీ గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ జేరిపోతుల ధనంజయ్ గౌడ్ , లింగస్వామి పాల్గొన్నారు.

ప్రజాఉద్యమాల ముద్దుబిడ్డను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా ఉద్యమాల ముద్దుబిడ్డ, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 4వ వార్డు ద్వారకా నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నిరంతరం కార్మికులు, కర్షకులు పేదల శ్రేయస్సు కోసం పాటుపడే ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దశాబ్దాలుగా మారిన రాజకీయ విధానంలో పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి చొరబడి



ఎన్నికలను డబ్బుమయం చేశారని, ఈ ఎన్నికలలో మతోన్మాదంతో జత కూడిన కార్పొరేట్ శక్తులను, పార్టీలు మారే అవకాశవాద శక్తులను ఓడించి బుద్ధి చెప్పవలసిన బాధ్యత ఇక్కడి ఓటరు మహాశయులకి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్ ,సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ ,సిఐటియు నాయకులు మొరిగాడి రమేష్, పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, సిపిఎం పట్టణ నాయకులు వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి అంజయ్య ఘనగాని మల్లేశం, మోరిగాడి బాలయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, మోరిగాడి అశోక్, ఎండి అమీర్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టులను తనిఖీ చేసిన జనరల్ అబ్జర్వర్

నవతెలంగాణ-మర్రిగూడ

భువనగిరి పార్లమెంటరీ ఎన్నికలలో భాగంగా మంగళవారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షత్రియ మండలంలోని తిరుగండ్లపల్లి వద్ద %టూరా% టీం చెక్ పోస్ట్ ను తనిఖీ చేయడం జరిగినది.అక్కడ సిబ్బందికి ప్రతి ఒక్క వాహనమును క్షుణ్ణంగా పరిశీలన చేయాలని ఆదేశించడం జరిగినది.తదుపరి ఎర్రగండ్లపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగండ్లపల్లి పోలింగ్ బూత్ నంబరు 233 మరియు 234 లను తనిఖీ చేసి అట్టి పోలింగ్ బూత్ లలో అన్ని సౌకర్యాలను తనిఖీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో తహసిల్దార్ బక్క శ్రీనివాసులు,ఎంపీడీవో మున్నయ్య, డీఈ (పిఆర్),సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశాలలో వసతులు కల్పించండి

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలని ఉపాధి హామీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె ఉష పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నోముల గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు అవసరమైన సౌకర్యాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా కల్పిస్తున్నారనే విషయంపై పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో సమావేశమై మాట్లాడారు. పని ప్రదేశాలలో ఎండలు విపరీతంగా ఉండటం వల్ల కూలీలు ఉదయం ఏడు గంటలకు పని ప్రదేశంలో ఉండాలని, గ్రామపంచాయతీ నీటి వసతి కల్పించాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని, ప్రథమ చికిత్స నిమిత్తం ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం గ్రామంలో నర్సరీని పరిశీలించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతికూలికి రోజుకు రూ 300 వేతనం పెంచినందున కొలతల ప్రకారం ఎక్కువ పనిచేసి ఎక్కువ కూలీ పొందాలని సూచించారు. గ్రామపంచాయతీ పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించేందుకు బాధ్యత తీసుకోవాలన్నారు. క్షేత్ర సహాయకులు కూలీలకు మార్కింగ్ ఇచ్చి పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్, ఎంపీడీవో ఏ చంద్రశేఖర్, నకిరేకల్ క్లస్టర్ ఏపిడి నర్సింహ్మారావు, ఏపివో ఆర్. రమణయ్య, ఈసి స్వాతి, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ రమణ, టెక్నికల్ అసిస్టెంట్ జె.రమేష్, పంచాయతి కార్యదర్శి బి.రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, వెంకన్న, గ్రామపంచాయతి సిబ్బంది, మేట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధే గ్రామాల్లో కనిపిస్తుంది

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

పదేండ్లు కాంగ్రెస్, మరో 10ఏండ్లు టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీ దశాబ్దాలుగా అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పథకాలే గ్రామాల్లో నేటికీ దర్శనమిస్తున్నాయని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని నెమ్మికల్‌లో జరిగిన కాంగ్రెస్, సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశానికి స్వాతంత్ర్య అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల బతుకులు వెలుగును నింపిందన్నారు.మాయమాటలు చెప్పి మధ్యలో అధికారంలోకి వచ్చిన తోక పార్టీలు కాలగర్భంలో గల్లంతవుతుంటే చూస్తున్నామన్నారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా తన కుమారుడు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఢిల్లీ పార్లమెంట్ భవనంలో నల్లగొండ జిల్లాకు మంచి గుర్తింపును ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎన్ని ఉద్యమాలు త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు.నియోజకవర్గంలో 40 వేల ఓట్ల మెజార్టీ రఘువీర్‌రెడ్డికి ఇస్తామని హామీ ఇచ్చారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ తరపున సంక్షేమ పథకాల అందేవిధంగా పార్లమెంటులో వ్యక్తి గతంగా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రముఖ జర్నలిస్టు పట్టణ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశంలో లేకుంటే భారతీయులు బానిసలుగా ఉండేవారన్నారు. అధికారంలోకి రావాలని బీజేపీ ప్రజలకు మాయమాటలు చెప్పి అలవికాని హామీలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ప్రజలు ఇది గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ



దేశ వ్యాప్తంగా బీజేపీని ఓడించడం కోసం లౌకికశక్తులతో కలిసి పని చేస్తామన్నారు.అనంతరం కందగట్ల, మంగలితండాకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సర్వోత్తమ్ రెడ్డి కొప్పుల వేనారెడ్డి, పోతు భాస్కర్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, పార్టీ మండల అధ్యక్షులు కందాల వెంకటరెడ్డి, కాకి కృపాకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, గోదాల రంగారెడ్డి, సామమల్లారెడ్డి, పచ్చిపాల వెంకన్న, శనగనిరాంబాబు, బైరుదుర్గయ్య అనురాధ, పాండునాయక్, శిగ శ్రీనివాస్, రాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, మండల కార్యదర్శి అవిరె అప్పయ్య నూకలగిరి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గంప్పల ఎల్లయ్య,గోల్లి భాగ్యమ్మయాతాకుల మల్లయ్య, మాల విజయారెడ్డి, తొండల నారాయణ, సానబోయిన ఉపేందర్ రాచకొండ సైదులు,గుండు లింగయ్య బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లాచారి, రాంరెడ్డి,సత్యం, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ రక్షణకు బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భారత రాజ్యాంగ రక్షణకు బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య ప్రజలను కోరారు. మంగళవారం చౌటుప్పల్ మండల పరిధిలోని చిన్న కొండూరు గ్రామంలో భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి కూలీల సమావేశాన్ని ఉద్దేశించి పైళ్ళ ఆశయ్య మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తూ నిధులు ఇవ్వాకుండా ఉపాధి పథకాన్ని రద్దు చేయాలని బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. భారత



రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని రాజ్యాంగంగా చేయాలని ఆర్ఎస్ఎస్ విధానంలో భాగంగా బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగ రద్దుకు పునుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకొని ప్రభుత్వ సంస్థలను సామాజిక న్యాయాన్ని, రిజర్వేషన్లను నిలబెట్టు కోవాలంటే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ అవకాశవాద రాజకీయాలు కొనసాగిస్తున్న ఈ పార్టీలను కూడా ఓడించి నిరంతరం ప్రజల కోసం పాటుపడుతూ ప్రజాసేవ కోసం 35 ఏండ్లుగా మడమ తిప్పకుండా ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, స్థానిక ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, చినకొండూరు శాఖ కార్యదర్శి ఆధిమూలం నందీశ్వర్, మాజీ సర్పంచ్ ఎలకరాజు యాదగిరి గ్రామ నాయకులు చెక్క పాపయ్య, నత్తి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థిని ఆదరించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ ఎన్నికల ప్రచార రథాన్ని ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి నీతిగా నిజాయితీగా పనిచేసే వ్యక్తి జహంగీర్ అని అన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం వాటి జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్ మండల నాయకులు భాష బోయిన బుగ్గయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



మోత్కూర్: ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూర్ మండల కేంద్రంలో పార్టీ ప్రచార వాహనాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మతంపేర, దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని, ప్రజలు ఇప్పటికైన మేల్కొని, ఈ దుర్మార్గమైన పాలనను, అంతం చెయ్యాలని లేని పక్షంలో, భారత రాజ్యంగాన్ని మార్చి, దాని స్థానంలో, మనువాదాన్ని తీయిసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కందుకూరి నర్సయ్యఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం, బుగ్గయ్య, గుండు లక్ష్మి, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి రూరల్

అవినీతిలో నెంబర్ వన్ పొజిషన్లో ఉన్న బీజేపీని, అవకాశవాద కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించి ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో కొండమడుగు నర్సింహ మాట్లాడారు. అవినీతిపై పోరాటం చేస్తానన్న మోడీ



ఇప్పుడు దేశంలో అత్యంత అవినీతి పార్టీగా బీజేపీని మార్చాడని విమర్శించారు. నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం, ప్రజల హక్కులను అమలు చేయాలని, సాగు తాగునీరు అందించాలని, విద్యా, వైద్యము అందరికి అందాలని పోరాడుతున్న సీపీఐ(ఎం) తరపున పోటీ చేస్తున్న ఎండి. జహంగీర్‌ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి గెలిపించాలని నర్సింహ కోరినారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు సిలువేరి ఎల్లయ్య, ఎల్లముల వెంకటేష్, పాండాల మైసయ్య, కొండాపురం యాదగిరి, జిట్టా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది

- ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,వేముల వీరేశం

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

రాష్ట్రంలో కేంద్రంలో రానున్న 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి పట్టణంలో నిర్వహించిన రోడ్ షో లో మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మెన్ నేతి విద్యాసాగర్, తో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ:-బీజేపీకి పలుకుబడి ఉన్న ఉత్తరాదే ఊడుతుంది ఇగ దక్షణాదిలో దాని ఉనికి చాలా తక్కువ.. అని పేర్కొన్నారు.నకిరేకల్ నియోజకవర్గం మొత్తం లక్ష ఓట్ల మెజారిటి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వేముల వీరేశం ని అత్యధిక మెజార్టీతో గెలిపించారు.మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కూడా తనను కూడా ఆశీర్వదించాలని కోరారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత చెర్వుగట్టు ఆలయన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ:నార్కట్‌పల్లి మండలం జోష్ చూస్తుంటే భువనగిరి పార్లమెంట్ లో నెం. 1 మెజారిటి వస్తుందనిపిస్తుందన్నారు. 10 సంవత్సరాలో రాష్టాన్నికేసీఆర్ అప్పుల పాలు చేసిండు .కేసీఆర్.అవినీతికి పాలుపడి కవిత జైల్లో ఉంది... ఓట్లు అడగటానికి కేసీఆర్ కి మనసు ఎలా వస్తుందో అర్థం ఐతలేదన్నారు .నార్కట్‌పల్లి లో డ్రీగి కళాశాల నిర్మాణం చేస్తామని చెప్పారు. మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దైద రవిందర్, టీపీసీసీ మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి దూదిమెట్ల సత్తయ్య, మాజీ ఎంపీపీ పబ్బుతి రెడ్డి వెంకట్ రెడ్డి వెంకట్ రెడ్డి ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, భాగ్యమ్మ, కల్మ కోలను లక్ష్మమ్మ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు అచ్చాలు, స్రవంతి, మాదాసు చంద్రశేఖర్, సిద్ధ గొని స్వామిగౌడ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

మునుగోడు: మండలంలోని రావి గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గుర్రం అంజయ్య బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి ఎంపీపీ కర్నాటి స్వామి , మాజీ మండల అధ్యక్షుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గ్రామాలలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, తాజ మాజీ సర్పంచ్ జక్కల శీను యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, పట్టణ అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి, మండల మాజీ అధ్యక్షుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, రావి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తీగల స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో గౌతమి విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ -నకిరేకల్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని గౌతమి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచార ని పాఠశాల నూతన యాజమాన్యం పేర్కొంది. పాఠశాలకు చెందిన జి సింధుజ 9.8, ఏ. శివకుమార్, పి సింధు 9.7, జీ వర్ష, కే శైలు, ఎస్ శశాంక్ 9.5 జీపీఏ తో ఉత్తీర్ణ సాధించారని తెలిపారు. ఎండి నస్రి భాను టి ఐశ్వర్య 9.3 %ఎ% సిద్ధార్థ 8.8 తేజశ్రీ 8.7 సిహెచ్ శిల్ప 8జిపిఏ సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్, డైరెక్టర్ సంధ్య విద్యార్థిని విద్యార్థులను మెమొంటో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

'అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు'

నవతెలంగాణ-నాగారం



అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ఎంపీడీవో గాలి శోభారాణి అన్నారు.నాగారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పదవి విరమణ పొందిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా అధికారులు మంచి పనులు చేస్తే గుర్తుంటుందన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో దారా శ్రీనివాస్, ఏపీ రవికుమార్, మిషన్ భగీరథ ఏఈ చందన, ఏపీఎం శోభారాణి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు శాశ్వత హీరో కేసీఆర్

- ఇప్పుడు విలన్‌ది పై చేయి కావచ్చు అంతిమంగా గెలిచేది కేసీఆర్
- పార్టీ మారే వారితోపరేషాన్ వద్దు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ - చండూరు



తెలంగాణకు శాశ్వత హీరో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని 16 ఎంపీ స్థానాల్లో గెలుపొందుతామని ,కాకపోతే కొన్ని స్థానాల్లో రెండో స్థానంలోనైనా ఉంటామని మాజీ మంత్రి , సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. పార్టీని వీడియో వారితో పార్టీకి ఎలాంటి నష్టం లేదని వారు ఉండగానే గతంలో ఓడిపోయామని అలాంటి వారితో ఎలాంటి ప్రయోజనం లేదని వారిని చూసి ఆగమాగం అవ్వద్దన్నారు. మంగళవారం చండూరులో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలోకి వచ్చిన అనధికాలంలోనే ఫెయిల్ అయిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీనే అని పోలీసులను అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే వాడుకుంటున్నారన్నారు.కేసీఆర్ బయటికి వచ్చి గర్జించడంతో అందరి నోర్లు సన్నబడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. 'అన్నవస్త్రానికి వెళ్తే ఉన్నవస్త్రం పోయిందన్న' సామెతగా మారిందని ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణను బతికించేది కాళేశ్వరం ప్రాజెక్టు అని, కుంగిపోయిన పిల్లర్లకు, ఎత్తిపోతలకు సంబంధం లేదన్నారు . ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ కార్యకర్తలకు అన్నివేళలా తాను అండగా ఉంటానని తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తనకంటే గొప్ప ఏమి కాదన్నారు. భువనగిరిలో బీఆర్ఎస్ జెండా ఎగరటం ఖాయమన్నారు. అందరికీ తాను అందుబాటులో ఉంటానని బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి వచ్చిన అనుభవం తనకు ఉందని ఇప్పుడున్న మంత్రులు తనకంటే గొప్పేమి కాదన్నారు. నియోజవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న వారికి ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ వీడుతున్న ఒకరిద్దరితో ఎలాంటి నష్టం లేదని కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదిరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే సత్తా ఒక్క బీఆర్ఎస్‌కే ఉందన్నారు. కేసీఆర్‌ను ఎదుర్కోలేక తప్పుడు కేసులు, పెడుతున్నారన్నారు. చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఎన్నికల నియోజవర్గ కోఆర్డినేటర్, సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంకటనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి, మునగాల నారాయణరావు, గుర్రం వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న, కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్, చిలుకూరి రాధిక శ్రీనివాస్, మంచుకొండ కీర్తి సంజయ్, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు ఉజ్జిని అనిల్ రావ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్, మాజీ మండల అధ్యక్షుడు పెద్దగాని వెంకన్న, అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, భూతరాజు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు కె జండగే

నవతెలంగాణ-భువనగిరి



మే 13 పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మొత్తం 61 మంది మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందన్నారు. వీటిలో 10 నామినేషన్లను పరిశీలనలో తిరస్కరించడం జరిగిందని, 12 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసం హరించుకున్నారని తెలిపారు. దీనితో 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, వీరి కోసం 3 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 18 లక్షల 8 వేల 585 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా స్వాధీనం చేసుకున్న సీజర్ ఆభరణాలు, నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉంచడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధం లేని వాటిని గ్రీవెన్స్ కమిటీ ద్వారా తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 7 నియోజక వర్గాలకు కలిపి ఇప్పటి వరకు 9 కోట్ల 43 లక్షల 17 వేల 69 రూపాయల విలువ గల మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, డబ్బు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. సువిధ ద్వారా ఆన్లైన్ అనుమతులు పొందాలని, ఆఫ్ లైన్ అనుమతులు అయితే సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో సంతకంతో దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ప్రతిది ఎన్ కోర్ లో నమోదు అవుతుందని తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పోలింగ్ ఇంకా రెండు వారాలు ఉందని, జిల్లాలోని 816 పోలింగ్ కేంద్రాలలో అన్ని బందోబస్తు చర్యలు తీసుకున్నామన్నారు. బందోబస్తు కోసం ఫోర్స్ వచ్చిందన్నారు. ఇప్పటి వరకు 571 మంది బైండోవర్ అయినట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని, ఎన్నికల నియమాల అతిక్రమణ పట్ల "సి" విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీనెంబరు వినియోగించుకోవాలన్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేయాలని, గత ఎన్నికలో మన జిల్లా పోలింగులో రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ పాల్గొన్నారు.



ముమ్మరంగా సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభకు పంపించాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నందిపాటి మనోహర్ మాట్లాడారు. పేదల పెన్నిధి కష్టజీవులు, కార్మికుల సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌కు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. జహంగీర్ బాల్యం నుండి ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల్లో పనిచేసి అనేక సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే వ్యక్తి జహంగీర్ అన్నారు. అవకాశవాద పార్టీల అభ్యర్థులను ఓడించాలన్నారు. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, నాయకులు గోశిక స్వామి, బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, నెల్లికంటి నర్సింహా, బొడ్డు రాజు, కలకుంట్ల శివకుమార్, గుణమోని రాములు, చింతకింది పాండు, బొమ్మకంటి కృష్ణ, పల్చం ఉత్తరయ్య, దేవరబోయిన నరేశ్ పాల్గొన్నారు.

ట్రైనీ కలెక్టర్లకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామపంచాయతీల నిర్వహణపై అవగాహన కోసం ఆరుగురు ట్రైనీ కలెక్టర్ల బృందం మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రెండు వారాల శిక్షణలో భాగంగా ఐఏఎస్ 2022 బ్యాచ్ సంబంధించిన ట్రైనీ కలెక్టర్లు మంగళవారం ఉదయం భువనగిరి మండలం తుక్కుగూడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనితీరును, జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు నారాయణ అమిత్, కిరణ్మయి, వికాస్ మహాటో, శారద శుక్లా, ఉమా శంకర్ ప్రసాద్, మయాక్ సింగ్ ఉన్నారు. వారి వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి ఎం.ఎ. కృష్ణన్. జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నోడల్ అధికారి డాక్టర్ పి.శ్రీనివాస్, కోర్స్ ఇంచార్జ్ ఆర్. మాధవి, ఏపిడి శ్యామల ఉన్నారు.



జాతీయ లోక్ అదాలత్ పై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనలు సలహాల మేరకు సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత మంగళవారం జిల్లాలోని ఆలేరు, రామన్నపేట, భువనగిరి, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జిలతో జూన్ 8వ తేదీన రెండవ శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశములో వారు మాట్లాడుతూ రాజీ పడదగు కేసులను గుర్తించాలన్నారు. అట్టి కేసుల పరిష్కారానికి పోలీసు యంత్రాంగం, న్యాయవాదులతో సమావేశాలు నిర్వహించి అధిక కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా సూచనలను చేశారు.

విధుల్లో చేరిన ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి

ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత బదిలీపై భువనగిరికి వచ్చి మంగళారం విధులలో చేరగా బార్ అసోసియేషన్ లో స్వాగత సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో యదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్, ఉపాధ్యక్షులు జయ, కార్యదర్శి కుక్కదూగ కృష్ణ, అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

- ఎంపీగా రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి
- తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య అన్నారు.మంగళవారం పట్టణంలోని పెరిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా పట్టణానికి విచ్చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.కాంగ్రెస్ ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ అనేక సంక్షేమ పథకాలు ఇచ్చిందన్నారు. వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని చేస్తే ఇంకా మిగిలిన రోజుల్లో ఇంకా ఎన్ని చేస్తుందోనని తెలిపారు.పదేండ్లలో ఏం చేశావని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు తప్ప ఏమీ లేవన్నారు.వికలాంగులు, రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ముందుగా మొదటిసారిగా పట్టణానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య రావడంతో పెరిక సంఘం నాయకులు ఘనస్వాగతం పలికినారు.తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావును పెరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాయల కోటేశ్వర్‌రావు, రామనేని శ్రీనివాసరావు,వార్డు కౌన్సిలర్ తిప్పిరిశెట్టి సుశీలరాజు, అమీనాబాద్ తాజా మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వర్‌రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు దొంగరి వెంకటేశ్వర్లు, బచ్చు అశోక్, బత్తినికృష్ణ, బాదే రాము, చిత్తలూరిశివయ్య, బొలిశెట్టిరాము, చిత్తలూరిరాములు తదితరులు పాల్గొన్నారు.

మేడే శుభాకాంక్షలు తెలిపిన కల్లూరి

నవతెలంగాణ-భువనగిరి

చికాగో నగరంలో 8 గంటల పని సాధన కోసం 138 సంవత్సరాల క్రితం ప్రపంచ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న రోజు మేడే అని ఈ సందర్భంగా కార్మిక వర్గానికి ప్రజలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం మాట్లాడుతూ నిత్యం కష్టపడుతున్న కార్మికులు మరింత పేదరికంలోకి నెట్టు వేయబడుతున్నారని, ధనవంతులు మరింత ధనవంతులయ్యారని దీనికి కారణం ప్రభుత్వ విధానాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటల పనికి తెర దించుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ- నకిరేకల్

మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 1886 మే 1న అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం హే మార్కెట్ లో లక్షలాదిమంది ఎనిమిది గంటల పని హక్కు కోసం పోరాటాన్ని కొనసాగించారు. ఆనాటి పాలకవర్గం ఆ దేశంలో పోలీసులు కార్మిక వర్గంపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం వల్ల ఎనిమిది మంది కార్మికులు చనిపోయారు. వారు చిందించిన రక్తంలో కార్మికులు తమ చొక్కాలను విప్పి ఎర్రజెండాలుగా ఎత్తి శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాటాన్ని చేసి విజయం సాధించారు. ఆనాటి పోరాటం ప్రపంచవ్యాప్తంగా చట్టం దాల్చి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. 1890 మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా జరపాలని ఏ ఎఫ్ ఎల్ నిర్ణయించింది. అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కును మోడీ తన పదేళ్ల పాలనలో నిరంకుశ ధోరణులు అనుసరిస్తూ పునరావృతం చేశారన్నారు. ఈ పదేండ్ల కాలంలో హక్కులను హరించి కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి కంపెనీలకు కార్మిక శక్తిని తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 29 కార్మిక చట్టాలను మార్చి సాధించుకున్న హక్కులను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానం ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేసే విధంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు రూ .178 రూపాయలు ఇవ్వాలని మోడీ జీవో తీసుకురావడం వల్ల కార్మిక శక్తి సన్నగిల్లితుందన్నారు. బిజెపి ప్రభుత్వం లౌకిక, ప్రజాస్వామిక ప్రభుత్వాలను పడగొట్టి మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపు కోవాలని ప్రయత్నిస్తుందన్నారు. కార్మిక వర్గం, ఉద్యోగులు ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మతోన్మాద బిజెపిని ఓడించడానికి ప్రతి ఒక్కరూ బిజెపికి వ్యతిరేకంగా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వేసవి క్రీడా శిక్షణా తరగతులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కేసరి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రేగు బాల నరసయ్య పిలుపునిచ్చారు. మంగళవారం, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం, జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో గుండ్లపల్లి వెంకటేష్, మంగళగిరి నరేష్ పర్యవేక్షణలో కేసరి యువత అసోసియేషన్ సౌజన్యంతో మే 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, ఉచిత క్రీడా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ కోచ్ గుండ్లపల్లి వెంకటేష్, సీనియర్ క్రీడాకారులు ఎస్ కే సయ్యద్, ఆదర్శ్, కాళ్లె బాలనర్సయ్య, పర్వతాలు, శివ, రాము, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో శాంతినీ కేతన్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ -పెద్దవూర




మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలను స్థాపించినప్పటి నుంచి రికార్డు స్థాయిలో ఫలితాలను సాధిస్తున్న శాంతినికేతన్ విద్యార్థులు ఈ ఏడాది ఎస్ఎస్సీ ఫలితాలలోను తమ సత్తా చాటారు. పాఠశాలకు చెందిన అంజలి విద్యార్థని 9.5 గ్రేడ్ పాయింట్లతో మండలం లో టాప్ ర్యాంకర్ నిలిచారు.రాజేష్ 9.2గ్రేడ్ సాదించారు.ఏడు మంది విద్యార్థులు 9 గ్రేడ్ పాయింట్లు సాధించారు.మొత్తం 42మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినది.వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.రానున్న రోజులలో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు. తమ పిల్లలు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

మేడేను జయప్రదం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కార్మికుల పండుగ అయిన మేడే ను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ కోరారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు నిర్వహించారని ఆనాడు కార్మికులు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు కార్మికులు హక్కులను కాల రాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. కార్మిక చట్టాలను తూట్లు పొడిచి కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులకు కనీసం ఉపాధి లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులను సాధించుకునేందుకు భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి వీరేపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతి రామ్మూర్తి, మతాంగి సోమయ్య, పాపారావు, పాషా తదితరులు పాల్గొన్నారు.

పరంగి రవికుమార్‌కు డాక్టరేట్

నవ తెలంగాణ -నార్కట్ పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర అధ్యాపకులు డా దోమల రమేష్ పర్యవేక్షణలో " సింథసిస్ బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ 1,3,4 ఆక్స డయాజోల్- 2- ఎమీన్ ఆఫ్ 1,8- నాఫ్తా రెడిన్, నాఫ్తాలీన్ అండ్ బెంజిన్ డెరివేటివ్స్ " అంశంపై పరిశోధన చేసినందుకు గాను. హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తన పరిశోధన గ్రంథాన్ని ఏప్రిల్ 24 న సీనియర్ అధ్యాపకులు , అధికారుల సమక్షంలో సమర్పిస్తూ తన పరిశోధన ప్రధాన అంశాలను వివరించారు. ఈ కాంపౌండ్ యాంటీ ఫంగల్ యాంటీ బ్యాక్టీరియల్ గా ఉపయోగించవచ్చునని, మరి కొంత ప్రయోగంతో డ్రగ్ గా రూపొందించి ఫార్మా రంగానికి అందించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి , సూపర్వైజర్ డా దోమల రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. తరంగి రవికుమార్ ప్రస్తుతం హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు , కళాశాల అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణాలో మళ్లీ కేసీఆర్ హవా

- ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడే
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ హవా మొదలైందని,కేసీఆర్ వస్తేనే తమకు శ్రీరామ రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీశ్‌రెడ్డి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలువార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన సందర్భంగా హారతులు నివాళులతో మహిళలు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ , బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అని,, వారి సిద్ధాంతాలను రాద్ధాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారి ఒప్పందాలు ఒక్కొక్కటిగా బహిర్గతమైతున్నాయని విమర్శించారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని అరిపించారు.బీజేపీ వ్యాపారస్తుల పార్టీ అని ధ్వజమెత్తారు.ప్రజలను మరింత బీదవాళ్లను చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు.ప్రజల్లో సెంటిమెంటు రగిల్చి పబ్బం గడిపేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు.ప్రజలని ఆకలితో ఉంచాలనే దుర్మార్గమైన సిద్ధాంతం కోసం బీజేపీ పని చేస్తుందని మండి పడ్డారు.నోటీసుల డ్రామాతో మోడీతో రేవంత్ లోపాయికారి అవగాహన ఒప్పందం బయటపడిందన్నారు.ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడ్ అయిందన్నారు. కేసీఆర్ సభలకు ప్రజలు స్వచ్ఛందంగా పోటెత్తుతున్నారని తెలిపారు.మారిన పరిస్థితుల్లో 16కి 16 బీఆర్ఎస్ కైవసం చేసుకోనున్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్ర పరిస్థితుల్లో మార్పు తథ్యమన్నారు.

కేసీఆర్ గోబెల్స్‌ను మించిపోయారు

- హాస్టళ్ల మూసివేత బీఆర్ఎస్ హయాంలోనే ప్రారంభం సీఎం రేవంత్ ట్వీట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు చెప్పడంలో గోబెల్స్‌ను మించిపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హాస్టళ్ల మూసివేత బీఆర్ఎస్ (మే,2023) హయాంలోనే ప్రారంభమైందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఆ ప్రతిపాదన లేకపోయినా, ఉన్నట్టు కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈమేరకు మంగళవారం ట్వీట్ చేశారు. మొన్న సూర్యాపేటలో, నిన్న మహబూబ్‌నగర్‌లో ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మేలో కూడా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ వేసవి సెలవులకు సంబంధించి, నెల రోజులపాటు హాస్టళ్లు, మెస్‌లు మూసివేయడం గురించి ఇలాంటి నోటీసునే జారీ చేసినట్టు తెలిపారు. (12-05-2023 నుంచి 05-06-2023 వరకు). అందులో కూడా విద్యుత్, నీటి కొరతల గురించి ప్రస్తావించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాకే యూనివర్సిటీ మూసేస్తున్నట్టు దిక్కుమాలిన దివాళా కోరు ప్రచారం చేయడం కేసీఆర్ దిగజారుడుతనానికి పరాకాష్ట అని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 11 లోక్‌సభ స్థానాలకు ఏఐసీసీ పరిశీలకులు

ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన

రాష్ట్రంలో 11 లోక్‌సభ స్థానాలకు ఏఐసీసీ పరిశీలకులను అధిష్టానం నియమించింది. ఈ మేరకు మంగళవారం జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు.

పరిశీలకులు వీరే...

1. మెదక్ - కుడి కున్నీల్ సురేష్
2. జహీరాబాద్ - రాజ్మోహన్ ఉన్నితన్
3. మహబూబ్ నగర్ - చంద్రశేఖర్
4. మల్కాజ్‌గిరి - జ్యోతి మణి
5. చేవెళ్ల - హిబ్బి ఏడెన్
6. ఆదిలాబాద్ - షఫీ పరంబిల్.
7. నిజామాబాద్ - బోస్ రాజు.
8. నాగర్ కర్నూల్ - పీవీ మోహన్.
9. సికింద్రాబాద్ - రిజ్వాన్ హర్షద్
10. వరంగల్ - రవీంద్ర దాల్వి
11. సికింద్రాబాద్ కంటోన్మెంట్ - పీ. విశ్వనాథన్

మరి ప్రధాని మోడీకి ఎందుకివ్వలేదు?

సీఎం రేవంత్‌కు నోటీసులిచ్చారు సరే...

విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నోటీసులిచ్చారు సరే... రాజస్థాన్‌లో విద్వేషపూరిత ప్రసంగాలు చేసినందుకు మోడీకి ఎందుకివ్వలేదని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఉపన్యాసాలతో బీజేపీ నేతల్లో దడ మొదలైందని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వ్యతిరేకం కాదంటూ ప్రకటన విడుదల చేయడానికి కారణం రాహుల్‌గాంధీ ఉప న్యాసమే కారణమని చెప్పారు. గాంధీ భవన్‌కు ఢిల్లీ పోలీసులు నోటీసులు తీసుకురావటం కూడా దీనిలో భాగమేనన్నారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలు దీన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. మోడీ పదేండ్లుగా ప్రధానిగా ఉండి ఇన్ని అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రధాని హోదాలో మోడీ పుస్తెల మీద దిగజారుడు రాజకీయాలు చేస్తుంటే, ఆ పార్టీ నేతలే సిగ్గుతో తల దించుకోవాల్సి వస్తోందని అన్నారు. ఇన్ని రకాలుగా మోడీని అబద్ధాలు ప్రచారం చెయ్యమని నేర్పిస్తున్న వాళ్ళు ఎవరని ప్రశ్నించారు. రాజస్థాన్‌లో మోడీ ప్రసంగం మీద ఎందుకు నోటీస్ ఇవ్వలేదని ఈసీని ఆయన నిలదీశారు. ఎన్నికల కమిషన్ డమ్మీగా మారిందని విమర్శించారు. కేంద్రంలో హంగ్ లేదు...బొంగు లేదు... కాంగ్రెస్‌దే విజయమన్నారు. కేసీఆర్ ఎండలకు ఆగమాగమై ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

నోటీసులకు 15 రోజుల గడువడిగాం

టీపీసీసీ లీగల్ సెల్ ఇన్‌చార్జి రామచంద్రారెడ్డి

ఢిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసులకు 15 రోజుల్లో సమాధానమిస్తామనీ, ఈమేరకు తాము గడువు అడిగినట్టు టీపీసీసీ లీగల్ సెల్ ఇన్‌చార్జి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఆ నోటీసులను ఢిల్లీ ఇన్‌స్పెక్టర్ నీరజ్ చౌదరి ద్వారా గాంధీభవన్‌లో తానే అందుకున్నట్టు తెలిపారు. ఎఫ్ఐఆర్ పూర్తిగా చదివిన తర్వాత వాటిపై స్పందిస్తామన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. సోషల్ మీడియా వారియర్స్ తప్పు చేయబోరని తెలిపారు.

వేతన సవరణ బాండ్ల బకాయిలను వెంటనే చెల్లించాలి

- రవాణా శాఖ మంత్రికి ఎంప్లాయిస్ యూనియన్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్ఆర్టీసీ ఉద్యోగులందరికీ 2013 వేతన సవరణ బాండ్ల బకాయిలను వెంటనే చెల్లించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఇ.వెంకన్న వినతి పత్రం అందించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన వేతన సవరణ బాండ్లను వెంటనే చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి మూడు నెలలు గడుస్తున్నా అమలుకు నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ. 281 కోట్లకు గాను కేవలం రూ.81 కోట్లు మాత్రమే చెల్లించారని గుర్తు చేశారు. సర్కార్ విడుదల చేసిన సొమ్ము కొంత మంది డ్రైవర్లకు మాత్రమే సరిపోయిందని తెలిపారు. మూడు నెలలుగా పలుమార్లు విజ్ఞప్తి చేసినా రేపు, మాపు అంటున్నారే తప్ప మిగతా సొమ్మును విడుదల చేయడం లేదని మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. సంస్థలో పని చేసే అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు 2013 వేతన సవరణ బాండ్ల డబ్బులను వెంటనే చెల్లించాలని కోరారు.

ఉపాధ్యాయులకు అభినందనలు

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక ఫలితాల్లో 91.31 శాతం ఉత్తీర్ణత నమోదుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అభినందనలు తెలిపారు. సకాలంలో ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు ప్రకటించారు. యాజమాన్యాల వారీగా చూసినపుడు ఫలితాలు వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే విధంగా ఉన్నాయని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రకాల గురుకులాలు ఈ ఫలితాల్లో పై మెట్టున ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక పరీక్షల ద్వారా ప్రవేశాలు చేపడుతున్నందున పై వరుసలో ఉన్నాయని వివరించారు. అన్ని యాజమాన్యాల్లో చేరిన తర్వాతే మిగిలిన విద్యార్థులు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేరుతున్నారని గుర్తు చేశారు. అందుకే ఆ పాఠశాలలు ఫలితాల్లో దిగువన ఉన్నాయని తెలిపారు. అయినా మంచి ఫలితాలు సాధించినట్టేనని పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాలల్లో ఫలితాలు మెరుగ్గా కనిపిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో జీరో ఫలితాల్లేవని వివరించారు. వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు 3,927లో జిల్లా పరిషత్ పాఠశాలలు-1,347, కేజీబీవీలు-177, మోడల్ స్కూళ్లు-60, ప్రభుత్వ పాఠశాలలు-37, ఆశ్రమ పాఠశాలలు-81, గురుకులాలు ఎక్కువ సంఖ్యలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఫలితాల స్ఫూర్తితో ప్రభుత్వరంగ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచుకోవాలని సూచించారు.

టెన్త్‌లో 91.31 శాతం ఉత్తీర్ణత

(మొదటిపేజీ తరువాయి)

2,28,616 (93.23 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు కంటే బాలికలు 3.81 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 11,606 మంది విద్యార్థులు ప్రయివేటుగా పరీక్షలకు హాజరుకాగా, 5,772 (49.73 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఇందులో 7,583 మంది బాలురు హాజరైతే 3,594 (47.40 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 4,023 మంది బాలికలు పరీక్ష రాస్తే, 2,178 (54.14 శాతం) మంది పాసయ్యారు. ప్రయివేటు విద్యార్థుల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. బాలురు కంటే బాలికలు 6.74 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు, సమగ్ర శిక్ష డైరెక్టర్ మల్లయ్య బట్టు, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డి, పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్, లింగయ్యతోపాటు ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు విజయభారతి, శ్రీనివాసరావు, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గురుకులాల్లో 98.71 శాతం

పదో తరగతి ఫలితాల్లో రెగ్యులర్ విద్యార్థులకు సంబంధించి 3,927 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయి. ఈసారి ఆరు పాఠశాలల్లో 'సున్నా' ఫలితాలొచ్చాయి. తెలంగాణ గురుకుల పాఠశాలలు 98.71 శాతంతో అత్యధిక ఉత్తీర్ణతను నమోదు చేశాయి. తెలంగాణ గురుకులాలు, బీసీ, ఎస్సీ, గిరిజన, మైనార్టీ గురుకులాలతోపాటు మోడల్ స్కూళ్లు, ప్రయివేటు పాఠశాలలు, కేజీబీవీలు రాష్ట్ర సరాసరి ఉత్తీర్ణత 91.31 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణతను నమోదు చేశాయి. ఆశ్రమ పాఠశాలలు, ఎయిడెడ్, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్ర సరాసరి ఉత్తీర్ణత 91.31 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణతను సాధించాయి.

99.05 శాతం ఉత్తీర్ణతతో నిర్మల్ ప్రథమం

పదో తరగతి ఫలితాల్లో 99.05 శాతం ఉత్తీర్ణతతో నిర్మల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 8,908 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 8,823 (99.05 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 4,300 మంది బాలురు పరీక్షలు రాస్తే 4,246 (98.74 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 4,608 మంది బాలికలు పరీక్షలకు హాజరైతే 4,577 (99.33 శాతం) మంది పాసయ్యారు. 98.65 శాతం ఉత్తీర్ణతతో సిద్దిపేట జిల్లా రెండో స్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 13,976 మంది పరీక్షలు రాయగా, 13,788 (98.65 శాతం) మంది పాసయ్యారు. 98.27 శాతంతో రాజన్న సిరిసిల్ల జిల్లా మూడో స్థానంలో ఉన్నది. ఈ జిల్లా నుంచి 6,470 మంది పరీక్షలు రాస్తే, 6,358 (98.27 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 65.10 శాతం ఉత్తీర్ణత నమోదు చేసి వికారాబాద్ జిల్లా పదో తరగతి ఫలితాల్లో అట్టడుగున నిలిచింది. ఈ జిల్లా నుంచి 13,357 మంది పరీక్షలు రాయగా, 8,695 (65.10 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు.

రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తు గడువు 15

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చేనెల మూడు నుంచి 13వ తేదీ వరకు జరుగుతాయని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసిన వారు ఆ ఫలితాల కోసం ఎదురుచూడకుండా ఈ పరీక్షలకు ఫీజు చెల్లించాలని కోరారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు తుది గడువు ఈనెల 16వ తేదీ వరకు ఉందని చెప్పారు. ఆలస్య రుసుం రూ.50తో ఆ సబ్జెక్టు పరీక్ష ప్రారంభానికి రెండు రోజుల ముందు వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని వివరించారు.

ఫలితాలు వెల్లడించిన 15 రోజుల్లోగా అంటే ఈనెల 15 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేయాలని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు కోరారు. రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500, రీవెరిఫికేషన్ కోసం సబ్జెక్టుకు రూ.వెయ్యి చెల్లించాలని చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేసిన, డీఈవో కార్యాలయానికి సమర్పించిన దరఖాస్తులనే అంగీకరిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఎస్‌సీ బోర్డుకు పోస్టు ద్వారా పంపిన దరఖాస్తులు ఆమోదించబోమని వివరించారు. వివరాల కోసం www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

పరీక్షలే జీవితం కాదు

ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాక సుమారు పది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరమని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. విద్యార్థులకు పరీక్షలే జీవితం కాదని చెప్పారు. జీవితంలో అవి కూడా ఒక భాగమని వివరించారు. టెన్త్, ఇంటర్‌లో ఫెయిలై ఆ తర్వాత ఉత్తీర్ణులై జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ఎంతో మంది ఉన్నారని చెప్పారు. ఫెయిలయ్యారనీ, మార్కులు తక్కువగా వచ్చాయంటూ ఆందోళన చెందొద్దని కోరారు.

బుర్రా వెంకటేశం

ఎనిమిదేండ్ల ఉత్తీర్ణత శాతం వివరాలు

సంవత్సరం	హాజరు	ఉత్తీర్ణత	శాతం
2024	4,94,207	4,51,272	91.31
2023	4,84,370	4,19,460	86.60
2022	5,03,579	4,53,201	90
2021	5,21,073	అందరూ	100
2020	5,34,903	అందరూ	100
2019	5,06,202	4,67,859	92.43
2018	5,01,732	4,20,365	83.78
2017	5,07,938	4,27,430	84.15

పది జీపీఏ సాధించిన విద్యార్థులు (గ్రేడ్ పాయింట్ యావరేజ్)

సంవత్సరం	విద్యార్థులు
2024	8,883
2023	6,163
2022	11,343
2021	2,10,647
2020	1,41,383
2019	8,676
2018	4,768
2017	2,427

సబ్జెక్టుల వారీగా రెగ్యులర్ విద్యార్థుల ఉత్తీర్ణత (4,94,207 మంది)

సబ్జెక్టు	ఉత్తీర్ణత	శాతం
ప్రథమ భాష	4,79,634	97.12
ద్వితీయ భాష	4,92,665	99.87
తృతీయ భాష	4,85,016	98.30
గణితం	4,76,513	96.46
సామాన్యశాస్త్రం	4,77,255	96.60
సాంఘిక శాస్త్రం	4,89,276	99.05

జిల్లాల వారీగా పదో తరగతి ఫలితాలు

జిల్లా	ఉత్తీర్ణత శాతం
1. నిర్మల్	99.05
2. సిద్ధిపేట	98.65
3. రాజన్న సిరిసిల్ల	98.27
4. జనగామ	98.16
5. సంగారెడ్డి	97.86
6. సూర్యాపేట్	96.91
7. కరీంనగర్	96.65
8. పెద్దపల్లి	96.32
9. నల్లగొండ	96.11
10. హన్మకొండ	95.99
11. జగిత్యాల	95.76
12. మహబూబాబాద్	94.62
13. ములుగు	94.45
14. నిజామాబాద్	93.72
15. నారాయణపేట	93.13
16. జయశంకర్ భూపాలపల్లి	92.96
17. ఆదిలాబాద్	92.93
18. మెదక్	92.90
19. కామారెడ్డి	92.71
20. మంచిర్యాల	92.42
21. ఖమ్మం	92.24
22. వరంగల్	92.20
23. నాగర్‌కర్నూల్	91.57
24. రంగారెడ్డి	91.01
25. యాదాద్రి భువనగిరి	90.44
26. భద్రాద్రి కొత్తగూడెం	90.39
27. మేడ్చల్ మల్కాజిగిరి	89.61
28. మహబూబ్‌నగర్	89.47
29. వనపర్తి	86.93
30. హైదరాబాద్	86.76
31. కొమురంభీం ఆసిఫాబాద్	83.29
32. జోగులాంబ గద్వాల	81.38
33. వికారాబాద్	65.10
మొత్తం	91.31

యాజమాన్యాల వారీగా వంద శాతం, సున్నా శాతం ఫలితాలు, పది జీపీఏ వివరాలు

యాజమాన్యం	స్కూళ్ల సంఖ్య	సున్నా శాతం	వంద శాతం	పది జీపీఏ విద్యార్థులు
1. ఎయిడెడ్	152	02	17	58
2. ఆశ్రమ	225	--	81	1
3. బీసీ గురుకుల	255	--	142	386
4. ప్రభుత్వ	492	--	37	17
5. కేజీబీవీ	475	--	177	32
6. మోడల్	194	--	60	137
7. ప్రయివేటు	4,994	04	1,814	7,635
8. తెలంగాణ గురుకుల	35	--	24	89
9. మైనార్టీ గురుకుల	207	--	77	79
10. ఎస్సీ గురుకుల	238	--	112	201
11. గిరిజన గురుకుల	101	--	39	36
12. జిల్లా పరిషత్	4,101	--	1,347	212
మొత్తం	11,469	06	3,927	8,883

పదో తరగతి ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం

అభినందనలు తెలిపిన ఆయా సంస్థల కార్యదర్శులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల, తెలంగాణ గిరిజన, ఎస్సీ గురుకుల సంస్థల విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, గిరిజన గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి, మంగళవారం ఒక ప్రకటనలో ప్రశంసించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను , బోధనా సిబ్బందిని వారు ఈ సందర్భంగా అభినందించారు.

ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం



- టీచర్లకూ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానం
- పార్లమెంటు ఎన్నికల తర్వాతే బదిలీలు, పదోన్నతులు
- టెట్ రాతపరీక్షల తేదీల్లో స్వల్ప మార్పులు
- విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాం
- బడుల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాం
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు : విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాల్సిన అవసరముందని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని చెప్పారు. ఫీజుల నియంత్రణ కోసం ఉత్తర్వులిస్తే కోర్టులో సవాల్ చేస్తే అవి నిలబడ్డం లేదన్నారు. న్యాయపరంగా ఎదుర్కోవాలంటే చట్టం అవసరమని అభిప్రాయపడ్డారు.

మంగళవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఒకటో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న విధానమే రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరంలోనూ అమల్లో ఉంటుందన్నారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడం కోసం ప్రత్యేక దృష్టిసారిస్తామని చెప్పారు. వారానికి ఐదు గంటలు అదనంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన పెంచుతామన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. విద్యార్థులు పరిపూర్ణంగా అభివృద్ధి చెందేలా చూస్తామన్నారు. అందుకనుగుణంగా మాడ్యూళ్లను రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి తీసుకొస్తామని అన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో దీన్ని అమలు చేస్తామన్నారు. మార్కులు తక్కువొచ్చినా, ఫెయిలైనా కుంగిపోకుండా, ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ఆత్మవిశ్వాసం ఉండేలా విద్యార్థులను తయారు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు ఉన్నట్టుగానే ఉపాధ్యాయులకూ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేస్తామన్నారు. పదోన్నతి పొందాలంటే ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి అని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత పదోన్నతులు, బదిలీలు చేపడతామని చెప్పారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులుంటాయని అన్నారు. ఈనెల 27న నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉందనీ, వచ్చేనెల నాలుగో తేదీన సాధారణ ఎన్నికల ఫలితాలుంటాయని చెప్పారు. దీంతో ఈనెల 27న, వచ్చేనెల మూడో తేదీన జరిగే టెట్ రాతపరీక్షల తేదీల్లో మార్పులుంటాయని వివరించారు. మిగిలిన పరీక్షల షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈనెల 20 నుంచి వచ్చేనెల మూడో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. విద్యార్థుల సంఖ్య ఎక్కువుండి ఉపాధ్యాయుల్లేని చోట అవసరమైతే విద్యావాలంటీర్లను నియమిస్తామని బుర్రా వెంకటేశం చెప్పారు.

ప్రయివేటు కంటే ఉత్తమ ఫలితాలు

- పది ఫలితాల్లో గురుకులాల ప్రభంజనం
- వెనుకంజలో సర్కారు బడులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ రంగంలోని గురుకుల పాఠశాలలు ప్రభంజనం సృష్టించాయి. ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయి. ప్రయివేటు పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు సాధించడం గమనార్హం. తెలంగాణ గురుకులాలు 98.71 శాతం ఉత్తీర్ణత సాధించి యాజమాన్యాల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది. ఆ తర్వాత బీసీ గురుకులాలు 98.21 శాతం, ఎస్సీ గురుకులాలు 98.02 శాతం, గిరిజన గురుకులాలు 97.16 శాతం, మైనార్టీ గురుకులాలు 96.82 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. ప్రయివేటు పాఠశాలల్లో 93.74 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇక ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో వెనుకంజలో ఉన్నాయి. జిల్లా పరిషత్ బడుల్లో 86.03 శాతం, ప్రభుత్వ పాఠశాలల్లో 80.18 శాతం ఉత్తీర్ణత వచ్చింది.

యాజమాన్యాల వారీగా ఉత్తీర్ణత వివరాలు

యాజమాన్యం	విద్యార్థుల హాజరు	ఉత్తీర్ణత	శాతం
తెలంగాణ గురుకుల	2,475	2,443	98.71
బీసీ గురుకుల	17,467	17,154	98.21
ఎస్సీ గురుకుల	18,063	17,706	98.02
గిరిజన గురుకుల	6,893	6,697	97.16
మైనార్టీ గురుకుల	10,076	9,756	96.82
మోడల్ స్కూళ్లు	17,592	16,723	95.06
ప్రయివేటు పాఠశాలలు	2,29,043	2,14,712	93.74
కేజీబీవీ	17,546	16,329	93.06
ఆశ్రమ పాఠశాలలు	7,913	7,093	89.64
ఎయిడెడ్	6,526	5,783	88.61
జిల్లా పరిషత్	1,38,272	1,18,962	86.03
ప్రభుత్వ స్కూళ్లు	22,341	17,914	80.18
మొత్తం	4,94,207	4,51,272	91.31

తెలంగాణ గురుకులాల సత్తా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి ఫలితాల్లో గురుకులాల్లోని విద్యార్థుల ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈ మేరకు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సిహెచ్ రమణకుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 35 గురుకుల పాఠశాలల్లో 2,475 మంది పరీక్షలకు హాజరుకాగా, 2,443 (98.71 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అందులో 24 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని పేర్కొన్నారు. 89 మంది విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించారని వివరించారు. అందులో 55 మంది అమ్మాయిలు, 34 మంది అబ్బాయిలున్నారని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో అగ్రగామిగా నిలిచినందున విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన అభినందించారని పేర్కొన్నారు.

60 మోడల్ స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత

రాష్ట్రంలో 60 మోడల్ స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు శ్రీనివాసాచారి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మోడల్ స్కూళ్ల నుంచి 17,592 మంది పరీక్షలు రాస్తే, 16,723 (95.06 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారని వివరించారు. 137 మంది విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించారని తెలిపారు. 2,987 మంది విద్యార్థులు ఏ1 గ్రేడ్, 5,747 మంది ఏ2 గ్రేడ్ సాధించారని పేర్కొన్నారు.

కేజీబీవీల్లో 93.06 శాతం ఉత్తీర్ణత

రాష్ట్రంలోని 475 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో 17,546 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే, 16,329 (93.06 శాతం) మంది విద్యార్థులు పాసయ్యారని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య బట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 177 కేజీబీవీల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైందని వివరించారు. పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థులు 32 మంది ఉన్నారని పేర్కొన్నారు. తొమ్మిది నుంచి 9.9 జీపీఏ సాధించిన విద్యార్థులు 2,152 మంది ఉన్నారని తెలిపారు.

రెండో పీఆర్సీ 40 శాతం ఫిట్మెంట్‌తో వెంటనే ప్రకటించాలి.

- తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు 2023 జులై 1 నుంచి రావలసిన రెండో పీఆర్సీని 40 శాతం ఫిట్మెంట్‌తో వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పీఆర్సీ కమిషన్ ఆహ్వానం మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఆ కమిటీ చైర్మెన్ ఎన్.శివశంకర్, సభ్యులు బి.రామయ్యను యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలిసి చర్చించింది. గతంలో ఇచ్చిన పీఆర్సీ నివేదికలో పేర్కొన్న అంశాలతో పాటు సమగ్ర నివేదికను కూలంకషంగా చర్చించి ఉద్యోగులకు న్యాయం చేయాలని బృంద సభ్యులు విజ్ఞప్తి చేశారు. కనీస వేతనం రూ. 30,400, గరిష్ట వేతనం రూ.2,58,980గా నిర్ణయించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖను మిగతా ప్రభుత్వ శాఖల మాదిరిగా చూడకూడదని వివరించారు. నిత్యం రకరకాల వ్యాధులతో ఉన్న రోగుల మధ్య పని చేస్తున్న నేపథ్యంలో రిస్క్ అలవెన్స్‌తో పాటు మెరుగైన వేతన సవరణ చేయాలని విన్నవించారు. ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ పథకాన్ని ప్రతి ఐదేండ్లకోసారి ఇవ్వాలనీ, సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 30శాతం, జిల్లా కేంద్రాల్లో 25 శాతం, ఇతర ప్రాంతాల్లో 20 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వడంతో పాటు గ్రాట్యూటీ రూ,16 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అడిషనల్ హెచ్ఆర్ఏ వైద్య ఆరోగ్య ఉద్యోగులందరికీ వర్తింప చేయాలనీ, దశాబ్దాల తరబడి పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలనీ, ఖాళీ పోస్టులను శాశ్వత పద్ధతిలో భర్తీ చేసి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయడంతో పాటు అలవెన్సులు వర్తింపజేయాలని కోరారు. అందరికీ ఆమోదయోగ్యమైన పీఆర్సీని రూపొందించి వీలైనంత త్వరగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని ఈ సందర్భంగా యూనియన్ నాయకులకు చైర్మెన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్,రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ఫసియుద్దీన్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బి.కిరణ్మయి, బైరపాక శ్రీనివాస్, జె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జేడీఎస్ పార్టీ నుంచి ప్రజ్వల్ బహిష్కరణ



బెంగళూరు : మాజీ ప్రధాని దేవెగౌడ మనుమడు ప్రజ్వల్ రేవణ్ణపై జెడిఎస్ వేటు వేసింది. హసన్ లోక్‌సభ స్థానానికి పోటీ చేసిన ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన అసభ్యకర వీడియోలు గత కొన్నిరోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారంలో జెడిఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజ్వల్ రేవణ్ణను, అతని తండ్రి హెచ్‌డి రేవణ్ణలను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మాజీ ముఖ్యమంత్రి హెడ్‌డి కుమారస్వామి మంగళవారం వెల్లడించారు. వారిని సస్పెండ్ చేయాలని సొంత పార్టీ నేతల నుంచే డిమాండ్లు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే ప్రజ్వల్‌ను పార్టీ నుంచి బహిష్కరించేందుకు నిర్ణయం తీసుకున్నామని, ఈ దీనిపై జెడిఎస్ కోర్ కమిటీ సమావేశంలో చర్చించి ప్రకటన చేస్తామని కుమారస్వామి పేర్కొన్నారు.

శ్రామిక మహిళలంతా ఏకమై

మేడే... ఎనిమిది గంటల పనికై సాగిన పోరాటానికి చిహ్నం. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కదం తొక్కిన కార్మికుల ఘన చరిత్ర. 138 ఏండ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ వీరోచిత పోరాటంలో మహిళల పాత్ర కీలకం. ఆనాడు బట్టల మిల్లుల్లో పెద్ద ఎత్తున పని చేసే మహిళలు సైతం ఈ పోరాటంలో తమ వంతు పాత్ర పోషించారు. త్యాగాలు చేసి ఎన్నో హక్కులు సాధించుకున్నారు. ఆ హక్కులన్నీ కాలరాయబడుతున్న తరుణంలో ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నాం. నేడు మన ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కొనేందుకు శ్రామిక మహిళలంతా ఐక్యతతో మరింత చైతన్యంతో పోరాడాల్సిన అవసరాన్ని ఈ మేడే గుర్తుచేస్తోంది.



భారత్ నేడు 140 కోట్లకు పైగా జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా చైనాను అధిగమించింది. ఇందులో 65శాతం జనాభా యువత కావడం వల్ల ఆర్థిక వృద్ధికి పూర్తి అవకాశాలున్నాయని నిపుణులు అంగీకరిస్తున్నారు. అయితే మహిళా ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండడం ఒక సమస్యగా మారింది. గత రెండు దశాబ్దాల్లో శ్రామిక మహిళల సంఖ్య రికార్డు స్థాయికి పడిపోయింది. శ్రామిక శక్తిలో మహిళలు 37శాతం మాత్రమే ఉన్నారు. అంటే భారతదేశ మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు తక్కువగానే ఉంది. అంటే ఐదుగురిలో ముగ్గురికి పైగా మహిళలు పనికి దూరంగా ఉంటున్నారు.

ఆధిపత్య కాంప్లెక్స్


భారతదేశం పురుషాధిక్య సమాజం. కారణంగా మహిళల మనుగడలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా గృహ హింస, భ్రూణహత్యలు, నిరక్షరాస్యత, వివక్ష వంటి అనేక సమస్యలను ప్రతిచోటా ఎదుర్కొంటున్నారు. ఎవరైనా దీని నుండి తప్పించుకుంటే ఆమెకు కార్యాలయంలో లైంగిక వేధింపులు తప్పవు. దీని వెనుక ఒక కచ్చితమైన కారణం ఉంది. ఇది ఉన్నత స్థానంలో కూర్చున్న మనిషిలో ఆధిపత్య కాంప్లెక్స్. ఇది అసంఘటిత రంగం లేదా స్థానిక స్థాయిలో పనిచేసే వ్యక్తుల విషయంలో మాత్రమే కాదు బహుళ జాతీయ కంపెనీలలో, సివిల్ సర్వెంట్ కార్యాలయంలో కూడా కనిపిస్తుంది. ఈ సమస్య ప్రత్యేకించి మన దేశంలో మాత్రమే లేదు. చాలా దేశాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి.

మరింత దిగజారిపోయింది

దేశంలో శ్రామిక శక్తిలో భాగమౌతున్న మహిళల్లో 95 శాతం మంది ఎటువంటి చట్టాలు వర్తించని అసంఘటిత రంగంలో పని చేస్తున్నారు. కరోనా తర్వాత శ్రామిక మహిళల స్థితి మరింత దిగజారిపోయింది. వర్క్ ఫ్రం హెూం ఫలితంగా పని గంటలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇటీవల కాలంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలలో పని చేసే వారిలో మహిళల సంఖ్య బాగా పెరిగిపోయింది. 8 గంటల పని విధానం చివరకు ప్రభుత్వ రంగ సంస్థలలో కూడా కనుమరుగైపోయింది. ఆర్టీసీ, బ్యాంకులు, విద్యా, వైద్యం ఇలా ఏ రంగంలో చూసినా మహిళలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. కొన్ని చోట్ల 24 గంటలు పని చేయాల్సిన పరిస్థితి కూడా వచ్చేసింది. కొందరికి కనీసం ప్రసూతి సెలవులు కూడా వర్తించడం లేదు. ఇక షాపుల్లో సేల్స్ గర్ల్స్‌గా పని చేస్తున్న మహిళల పరిస్థితి మరింత దారుణం. పని చేసినంత సేపు నిలబడే ఉండాలి. వీరి జీతాలు అత్యంత దుర్భరంగా ఉంటున్నాయి. ఇలాంటి వారికి కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు కూర్చునే హక్కును కల్పించాయి. అలా అన్ని రాష్ట్రాలు చేస్తే కొంతైనా వెసులుబాటు దక్కుతుంది.

చట్టాలు నిర్వీర్యం

నేడు దేశాన్ని పాలిస్తున్న మతోన్మాదులు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా కార్మికులు మరిన్ని సమస్యల్లోకి నెట్టివేయబడుతున్నారు. కార్పొరేట్లతో జత కట్టిన పాలకులు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. పోరాటాలు చేసి సాధించిన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారు. కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. అదే జరిగితే శ్రామిక మహిళలపై దీని ప్రభావం మరింత ఉంటుంది. కనుక అందరూ ఐక్యంగా కార్పొరేట్లకు తొత్తులుగా మారిన మతోన్మాద పాలకులను తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ■



ప్రభుత్వం ఆదుకోవాలి



నేను 24 ఏండ్లుగా స్వీపర్‌గా చేస్తున్నాను. నేను పర్మినెంట్ ఉద్యోగిని. విద్యానగర్లోని మసీదు రోడ్డులో పారిశుద్ధ కార్మికురాలిగా పనిచేస్తున్నాను. ఉద్యోగంలో చేరినప్పుడు నా జీతం 6000. ఇప్పుడు 18,000. అన్ని కటింగ్‌లు పోను 15,500 చేతికి వస్తుంది. నా భర్త మేస్త్రీగా పని చేసేవాడు. 13 ఏండ్ల కిందట బిపి ఎక్కువై చనిపోయాడు. అప్పటి నుండి ఎన్నో కష్టాలు పడుతూ పిల్లలను పెంచుకుంటూ వచ్చాను. కరోనా సమయంలో చాలా సమస్యలు ఎదుర్కొన్నాను. కుటుంబం నుంచి కూడా నాకు ఎటువంటి సహాయం అందలేదు. ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదు. ముఖ్యంగా ఉదయం పూట 5.30 గంటలకి పనిలో ఉండాలంటే ఆ సమయంలో బస్సులు అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఆటోలో వస్తే ఒక్కొక్కరికి 200 అవుతుంది. పండుగలు వచ్చినప్పుడు మమ్మల్ని కనీసం హాఫ్ డే అన్నా పంపిస్తే పండుగ చేసుకోగలుగుతాం. మంచి యూనిఫామ్ కూడా మాకు లేదు. ఇప్పుడు వాళ్ళు ఇస్తున్న కోటు మా ఆడవాళ్ళకి ఎందుకూ పనికిరాదు. అది వేసుకుంటే చాలా అసౌకర్యంగా ఉంటుంది. ఇలా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాం. పనికి సమయానికి రాకపోతే జీతంలో కోత విధిస్తారన్న టెన్షన్ అనుక్షణం అనుభవిస్తున్నాం. దయచేసి ప్రభుత్వం మాకు తగిన సహాయం చేయాలని కోరుకుంటున్నాం.

- హంస, హయత్‌నగర్

భయంతో బతుకుతున్నాం



కాంట్రాక్ట్ స్వీపర్‌గా ఐదేండ్ల నుండి చేస్తున్నాను. విద్యానగర్, మసీదు రోడ్డు, బ్యాంకు రోడ్డు నేను పని చేసే ప్రాంతాలు. పొద్దున 5:30 నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు వీధులు ఊడుస్తూ ఉంటాను. ఇన్ని రోజులుగా ఎంతో కష్టపడుతున్నాం, కానీ ప్రభుత్వం మాకు జీతాలు పెంచడం లేదు. నేను చేరినప్పుడు నా జీతం 12000/- ఇప్పుడు పదిహేను వేలు. పిల్లలకు మంచి చదువులు చెప్పించాలంటే మా జీతాలు సరిపోవడం లేదు. మాలాగా మా పిల్లల జీవితాలు అవ్వకూడదు అని కోరుకోవడం తప్పా? నాకు భర్త లేదు. కిందటి ఏడాది క్యాన్సర్‌తో చనిపోయాడు. నాకు ముగ్గురు కొడుకులు, ఒక బిడ్డ. ఎలా బతకాలి అని ప్రతి రోజూ భయంతో కూడుకున్న దిగులు. మేము రిటైర్ అయ్యాక పెన్షన్ వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మేము మనుషులమే. మాకూ కుటుంబం ఉంది. మా కష్టాన్ని చూసి ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు కల్పించాలి. కొందరు పనిలోకి ఎంతో దూరం నుంచి వస్తారు. బస్సులు అందుబాటులో లేకపోతే ఆటోలో రావాలంటే మా జీతం ఆటో కిరాయిలకే సరిపోతుంది. ఒక్కరోజు పనిలోకి వెళ్ళకుంటే జీతం కట్ చేస్తారు. ప్రభుత్వం ఇప్పటికైనా మా శ్రమను గుర్తించాలి.

- ఎస్.లలిత, అంబర్ పేట.

దండకారణ్యంలో మళ్లీ పేలిన తూటా

ఛత్తీస్‌గఢ్‌లో 10 మంది మావోయిస్టులు మృతి

- 15 రోజుల వ్యవధిలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్
- ఈ ఏడాదిలో 91 మంది హతం..

నారాయణపూర్ : ఛత్తీస్‌గఢ్‌లో 15 రోజుల వ్యవధిలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మంగళవారం ఉదయం జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళలతో కలిపి పది మంది మావోయిస్టులు మృతి చెందారు. నారాయణపూర్-కంకెర్ జిల్లాల మధ్య ఉన్న అడవిలో భద్రతా సిబ్బంది, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి విజయ్ శర్మ తెలిపారు. ఈ నెల 16న కంకెర్ జిల్లాలోని కల్పెర్ గ్రామంలో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. మంగళవారం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం కల్పెర్ గ్రామానికి దక్షిణంగా సుమారు 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌ను భారీ విజయంగా హోం మంత్రి విజయ్ శర్మ అభివర్ణించారు. మావోయిస్టులు ఇప్పటికైనా చర్చలకు ముందుకు రావాలని, హింసా మార్గాన్ని వీడాలని విజ్ఞప్తి చేశారు.

అభుజ్మాడ్ ప్రాంతంలోని టెక్మెత, కకూర్ గ్రామాల మధ్య ఉన్న అడవిలో మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. పోలీసులకు చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుందని చెప్పారు. ఈ ప్రాంతంలో సాయుధ నక్సలైట్లు ఉన్నారనే కచ్చితమైన సమాచారంతో సోమవారం రాత్రి నుంచి ఈ తనిఖీలు ప్రారంభించి నట్టు పోలీసు అధికారి తెలిపారు. ఎన్‌కౌంటర్ ముగిసిన తరువాత 10 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారని తెలిపారు. మృతి చెందిన వారిని ఇంకా గుర్తించాల్సి ఉందని అన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి ఒక ఎకె-47 రైఫిల్, ఒక ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్, ఇతర ఆయుధాలు, మందు గుండు సామగ్రి, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న భద్రతా సిబ్బందిని ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ అభినందించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా సిబ్బందికి ఎలాంటి హాని జరగలేదని చెప్పారు. 'ముఖ్యమంత్రి విష్ణు దేవసాయి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను మావోయిస్టులతో చర్చల ద్వారా పరిష్కరించాలని కోరుకుంటుంది. మావోయిస్టులు వ్యక్తిగతంగా కానీ, గ్రూపులుగా కానీ వీడియో కాల్ లేదా మధ్యవర్తి ద్వారా మాట్లాడాలనుకుంటే మేం సిద్ధంగా ఉన్నాం. వారికి మెరుగైన పునరావాసం కల్పిస్తాం. ఆయుధాలు వీడి ప్రధాన జీవన స్రవంతిలో చేరాలని మేం వారిని కోరుతున్నాం. బస్తర్‌లో శాంతి నెలకొనాలని, అభివృద్ధి చెందాలని మేం కోరుకుంటున్నాం' అని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

మరోవైపు నారాయణపూర్, కాంకెర్‌తో సహా మొత్తం ఏడు జిల్లాలు ఉన్న బస్తర్ ప్రాంతంలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 91 మంది మావోయిస్టులు హతమయ్యారని పోలీసులు చెప్పారు.

అబద్ధాల ప్రధానిది.. డంబాచారమే

'బీజేపీ బందిఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం' బుక్‌లెట్ ఆవిష్కరణలో బీవీ రాఘవులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదేండ్ల మోడీ పాలన ముదనష్టంగా ఉందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, టి జ్యోతి, డీజీ నర్సింహారావులతో కలిసి 'బీజేపీ బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ నాయకులు, ప్రధాని మోడీ మళ్లీ మూడోసారి గెలవాలని తాపత్రయ పడుతున్నారని చెప్పారు. కానీ..వారి మాటలు, వారి చేతలు చూస్తే..తీవ్రమైన భయాందోళనలో ఉన్నట్టు అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. అందుకే డంబాచారాలకు పోతూ, అబద్ధాలను వల్లె వేస్తూ మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఈ క్రమంలో బీజేపీ బండారాన్ని బయట పెట్టేందుకు తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రకరకాల రూపాల్లో దాని అబద్ధాల ప్రచారాన్ని ఎండగట్టాలని సూచించారు.

లోక్‌సభ ఎన్నికల్లో 370 నుంచి 400 సీట్లు గెలుస్తామని ఊదరగొట్టిన మోడీ.. ఇప్పుడా మాటలకు విరామమిచ్చారని గుర్తు చేశారు. 'మంగళసూత్రాలు కూడా గుంజుకుంటుందని, ముస్లింలకు రిజర్వేషన్లు తీసేస్తాం' అంటూ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను సెంటిమెంటుతోపాటు మతోన్మాదాన్ని రెచ్చగొట్టటం ద్వారా గెలవాలనుకుంటున్నారని విమర్శించారు. కానీ ఆ పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో పదేండ్ల పాలన చూస్తే అర్థమవుతోందని వివరించారు. దేశంలో మోడీ హయాంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. మొత్తం మీద 20 శాతం చదువుకున్న వారు నిరుద్యోగులుగా ఉన్నారని చెప్పారు. అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేండ్లలో రూ. 7వేల కోట్లకు పైబడి ఆస్తి కలిగిన బిలియనీర్ల సంఖ్య 60 మంది నుంచి 220 మందికి ఎలా పెరిగిందో చెప్పాలని ప్రశ్నించారు. పారిశ్రామికీకరణ పూర్తిగా స్తబ్దతలోకి పోయిందన్నారు. అవినీతి బాగా పెరిగిందని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్లలో సగం బీజేపీ దక్కించుకుందనీ, ఆ రకంగా ఇచ్చిన వారికి రాయితీలు ఇచ్చిందనీ, వారి అవినీతి ఈ దెబ్బతో మాఫీ అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాదాన్ని పాతి పెట్టేందుకు అది శతవిధాలా ప్రయత్నిస్తోందని చెప్పారు. ఇదంతా కేవలం ట్రైలరే..అసలు సినిమా ముందుందంటూ చెబుతున్నారని గుర్తు చేశారు. అసలు సినిమా అంటే ఏమిటి? మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తిరిగి రైతులపై బలవంతంగా రుద్దుతారా..? నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా అమలు జరిపి, కార్మికులపై భారం మోపుతారా? గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను అణచేస్తారా? సీఏఏను అమలు జరిపి, మైనార్టీలకు పౌరసత్వం లేకుండా, ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణిస్తారా..? ప్రజాస్వామిక హక్కులు కాలరాస్తారా? వన్‌నేషన్, వన్ ఎలక్షన్ ద్వారా ఏకవ్యక్తి పరిపాలనను అమలు చేస్తారా? చెప్పాలంటూ నిలదీశారు. వీటి కోసమే అయితే.. అలాంటి సినిమా మనకొద్దనీ, ఆ సినిమాను వదిలించుకోవడం మంచిదని సూచించారు. లేకపోతే దేశానికి భవిష్యత్తే లేదని ఆయన హెచ్చరించారు.

అలాగే సీపీఐ (ఎం) చూపే ప్రత్యామ్నాయ విధానాలను కూడా ప్రజలకు వివరించాలని రాఘవులు ఈ సందర్భంగా కోరారు. బీసీలకు కుల గణన కావాలి, అది చేయాల్సిన అవసముందని అన్నారు. 50 శాతం రిజర్వేషన్ సిలింగ్‌ను ఎత్తివేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని కోరారు. మైనార్టీలకు, మహిళలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. 'ఉపా'లాంటి చట్టాల్ని ఎత్తేయాల్సిన అవసరముందని చెప్పారు. ఇలాంటి ఒక ప్రత్యామ్నాయ ప్రణాళికతో సీపీఐ(ఎం) ప్రజల ముందుకు పోతోందని స్పష్టం చేశారు. మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలనీ, కార్మికులకు కనీస వేతనాలిచ్చి వారి కొనుగోలు శక్తి పెంచాలన్నారు. లౌకికత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే వారిని, అలాంటి వాటి కోసం పనిచేసే వారిని లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించాల్సిన అవసర ముందని చెప్పారు. బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భువనగిరి పార్లమెంట్‌లో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ పోటీ చేస్తున్నారనీ, ఆయన్ను గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని శాసన సభా, ఒక పార్లమెంట్ స్థానానికి సీపీఐ (ఎం) పోటీ చేస్తున్నదనీ, ఆయా స్థానాల్లో కూడా సీపీఐ(ఎం)ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



విద్యావేత్త చుక్కా రామయ్యకు బీవీ రాఘవులు పరామర్శ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్యను సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మంగళవారం పరామర్శించారు. హైదరాబాద్‌లోని విద్యా నగర్‌లో గల ఆయన నివాసానికి వెళ్లిన రాఘవులు..రామయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహ రావు కూడా ఉన్నారు.

మోడీ-షాకు నోటీసులివ్వాలి



రేవంత్‌రెడ్డిని జైల్లో పెట్టేందుకు బీజేపీ కుట్ర : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బదులుగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు నోటీసులివ్వాలని ఢిల్లీ పోలీసులను సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ కోరారు. కేంద్రం ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ఢిల్లీ, జార్ఖండ్ సీఎంలను ఇప్పటికే జైల్లో పెట్టారనీ, కొత్తగా రేవంత్ రెడ్డిని జైలులో పెట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నదని విమర్శించారు. ఆ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడే వారిని ఏదో పద్ధతిలో ఇబ్బందికి గురిచేస్తూ వారిని ఇరికించే ప్రయత్నం చేస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రత్యర్థులు లేకుండా బీజేపీ కొత్త పన్నాగం పన్నుతోందని విమర్శించారు. హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పోలీసులు రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడాన్ని ఖండించారు. బీజేపీకి వ్యతిరేకంగా కర్నాటక, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారనీ, ఆయన్ను నియంత్రించేందుకే నోటీసులు ఇచ్చారని చెప్పారు. ఇండియా కూటమి గెలిస్తే దేశానికి ప్రమాదమంటూ మోడీ చెప్పడం సరైంది కాదన్నారు. జాతి ఔన్నత్యానికి, లౌకికవాదానికి వ్యతిరేకంగా మోడీ, అమిత్ షా మాట్లడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేస్తే మోడీ పతనం మొదలవుతుందని చెప్పారు. ప్రధాని కక్షపూరితంగా వ్యవహరిస్తూ దిగజారి ప్రవర్తిసున్నారని నారాయణ ఈ సందర్భంగా విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత దిగజారిన ప్రధాని మరొకరు లేరన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఉండబోదనీ, హిట్లర్ తరహాలో నియంతృత్వ పాలన వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో ఓడిస్తామని చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటూ రాబోదని అన్నారు. రాష్ట్రంలో ప్రమాదకర బీజేపీ ఎదిగేందుకు బీఆర్ఎస్ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నర్సింహ పాల్గొన్నారు.

కొవిషీల్డ్‌తో ప్లేట్‌లెట్‌లు పడిపోతాయి

రక్తం గడ్డ కడుతుంది !

అంగీకరించిన ఆస్ట్రాజెనికా కంపెనీ

అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమేనని స్పష్టీకరణ

న్యూఢిల్లీ : కోవిడ్ కోసం తాము రూపొందించిన వ్యాక్సిన్ కొవిషీల్డ్ కారణంగా ప్లేట్‌లెట్‌ల సంఖ్య పడిపోవడం, రక్తం గడ్డ కట్టడం వంటివి సంభవించే అవకాశాలు వున్నాయని ఈ వ్యాక్సిన్ తయారీ సంస్థ, అంతర్జాతీయ ఔషధ రంగ దిగ్గజ కంపెనీ ఆస్ట్రాజెనికా అంగీకరించింది. అయితే అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే ఇవి చోటు చేసుకుంటాయని తెలిపింది. థ్రాంబోసిస్ విత్ థ్రాంబోసిటోపెనియా సిండ్రోమ్ (టిటిఎస్)గా పిలిచే వైద్య పరిస్థితికి తమ వ్యాక్సిన్‌కు సంబంధముందని కంపెనీ తొలిసారిగా అంగీకరించింది. ఆస్ట్రాజెనికా వ్యాక్సిన్ ఫార్ములాను పూనే కేంద్రంగా పనిచేసే వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ)కి అందచేశారు. దాంతో భారత్‌లో కోవిషీల్డ్ వ్యాక్సిన్లను 174కోట్ల డోసులకు పైగా వేశారు. వ్యాక్సిన్లు వేసిన నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు ఈ అంశం హఠాత్తుగా తెర మీదకు రావడానికి కారణం ఆస్ట్రాజెనికా కంపెనీ ఈ విషయాన్ని అంగీకరిస్తూ కోర్టుకు పత్రాలు అందచేయడమే. ఇద్దరు పిల్లల తండ్రి అయిన జేమీ స్కాట్ ఈ వ్యాక్సిన్ వేసుకున్న తర్వాత 2021 ఏప్రిల్‌లో తనకు బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టిందని, దాంతో రక్తస్రావం జరిగి శాశ్వతంగా మెదడులో కొంత భాగం గాయపడిందని, దాంతో పనేమీ చేయలేకపోతు న్నానని ఫిర్యాదు చేస్తూ కోర్టుకు వెళ్లారు. బ్రిటన్‌కు చెందిన టెలిగ్రాఫ్ ఈ కేసును వివరిస్తూ లండన్ హైకోర్టులో ఇటువంటివి 51 కేసులు నమోదయ్యా యని తెలిపింది. వారు కంపెనీ నుండి నష్టపరిహారాన్ని కోరుతూ కేసులు వేశారని పేర్కొంది. ఆ కేసుల విచారణ సందర్భంగా కంపెనీ ఈ విషయాలు వెల్లడించింది. అయితే, పది లక్షల కేసుల్లో నలుగురికి ఇలా సంభవించే అవకాశం వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. ఈవ్యాక్సిన్లు వేయడానికి ముందుగా అంటే 2021 జనవరిలో భారత ప్రభుత్వం కూడా ఒక డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. తక్కువ ప్లేట్‌లెట్‌ల సంఖ్య వుండేవారికి అత్యంత జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్ ఇవ్వాల్సి వుంటుందని నిర్దిష్టంగా చెప్పింది.

కాంగ్రెస్-బీఆర్ఎస్ తోడు దొంగలే..

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. మంగళవారం మెదక్ జిల్లా అల్లాదుర్గంలో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజక వర్గాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన ఎన్నికల ప్రచార జన సభలో మోడీ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అవినీతి పాలన చేపట్టి పాలన, విధానపరమైన నిర్ణయాలతో భ్రష్టు పట్టించాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పంచ సూత్రాలైన కుటుంబం, అవినీతి రాజకీయాలు, అబద్ధాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిలో నుంచి 55 శాతం అధిక ట్యాక్సులు వసూలు చేసే కుట్ర పన్నుతోందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోచుకున్నదని, వీరిద్దరూ ఒకరినొకరు కాపాడుకుంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేయకపోగా వంద రోజుల్లో రుణమాఫీ చేయలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం కఠినమైన కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిందని చెప్పారు. బేటీ పడావో బేటీ బచావో పేరుతో చదువుతో పాటు రక్షణ కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను కాలరాసిందన్నారు. ముస్లింలను ఓబీసీల జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. సామాజిక న్యాయం, భారత రాజ్యాంగాన్ని గౌరవించడంలో మోడీ మొదటి స్థానంలో ఉంటారని, గుజరాత్ నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికైన తర్వాత పార్లమెంట్ హాల్‌లో రాజ్యాంగానికి మోకరిల్లి నమస్కారం చేశానని చెప్పారు. అలాంటి తాను రాజ్యాంగాన్ని ఎందుకు మారుస్తానని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం, భగవద్గీత పవిత్ర గ్రంథాలని, వాటిని సమానంగా కొలుస్తానని అన్నారు. రాజ్యాంగం పట్ల దుష్ప్రచారం చేస్తున్న రేవంత్‌రెడ్డి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రాజ్యాంగాన్ని అవమానపరిస్తే సహించేది లేదని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తున్నారని హెచ్చరించారు. కేంద్రంలోని పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణ అభివృద్ధి సాధించిందన్నారు. నాలుగు జాతీయ రహదారులు, 40 రైల్వే స్టేషన్లకు ఆధునీకరణ, కొత్త ప్రాజెక్టులు మంజూరు చేసినట్టు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావు, జహీరాబాద్ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. సభలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, సంగారెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, గోదావరి అంజిరెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే ఎ.వెంకటరమణారెడ్డి, నాయకులు మురళీయాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886

తిరుమలగిరి ఆదర్శనగర్‌లో కార్డన్‌సెర్చ్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఆదర్శనగర్ కాలనీలో సోమవారం రాత్రి సూర్యాపేట ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట డీఎస్పీ రవి ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. తనిఖీలలో సరైన పత్రాలు లేకుండా ఉన్న 18 బైకులను, మూడు ఆటోలు, ఒక క్వాలిస్ వెహికల్‌ను స్వాధీనం చేసుకుఆన్నరు. అనంతరం డీఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ అందరూ శాంతిభద్రతలను కాపాడాలని, రాబోయే ఎలక్షన్లలో ఎలాంటి అవాంఛనీయ జరగ కుండా,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని, యువత చెడువ్యసనాలకు బానిస కాకుండా



దూరంగా ఉండాలని, గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి వివరాలు తెలియజేయాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు మీ ప్రాంతంలో సంచరిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని మరియు కొత్త వ్యక్తులు మీ ప్రాంతంలో అద్దెకు ఉంటే అట్టి ఇంటి యజమానులు వారి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్‌రెడ్డి, రుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ , అరవపల్లి ఎస్సై యాకుబ్, నాగారం ఎస్సై వెంకరెడ్డి, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, నాగారం సర్కిల్ పోలీస్ సిబ్బంది సుమారు 40 మంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

నవతెలంగాణ-సూర్యాపేట

అన్నదానం మహా ధానమని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికా ప్రకాష్ అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త గండూరి రామస్వామి 4వ వర్థంతి సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా గ్రంధాలయంలో పాఠకుల సౌకర్యార్థం కూల్ అండ్ హాట్ వాటర్ ఫ్రీజ్ అందజేయడంతో పాటు కల్నల్ సంతోష్బాబు చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గండూరి రామస్వామి జ్ఞాపకార్థంగా ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, గండూరి రామస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి మల్లేష్ గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును,వారు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు. మరలా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంటు నియోజక వర్గ సభ్యుడు క్యామ మల్లేష్ కు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈనెల 3న ప్రచార ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, వైస్‌ఎంపీపీ జక్కి పరమేష్ మండల నాయకులు గాజుల తిరుమలరావు, ఎర్రపహాడ్ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు, మాజీ సర్పంచులు చూడి లింగారెడ్డి, కొంపెల్లి రాంరెడ్డి,కొచ్చర్ల బాబు, నాయకులు బిక్కి బుచ్చయ్య, పులుసు లింగమల్లు, బత్తుల విద్యాసాగర్, వి.జయకుమార్, వెంకన్న, వీరుయాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు..

నవతెలంగాణ-చివ్వెంల

కాంగ్రెస్‌నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిఅన్నారు.మండలకేంద్రంలోని వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో కేసీఆర్, సూర్యాపేటలో జగదీశ్‌రెడ్డి, అనుచరులు ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. సూర్యాపేటలో ల్యాండ్, సాండ్, మైన్స్, వైన్స్ మాఫియాగా ఏర్పడి అరాచకం సృష్టించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో



ప్రజలందరూ తిరగబడి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపిన విధంగానే,కుల మతపరంగా విభజించి విద్వేషాలు రెచ్చగొట్టే నరేంద్ర మోడీ పాలనకు చరమగీతం పాడుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, సూర్యాపేట నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి ఇస్లావత్ రామచంద్రనాయక్ అన్నారు. మండలపరిధిలోని అనాజిపురం, దోసపహాడ్, జల్మాల్‌కుంటలలో మంగళవారం మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, మాజీ సర్పంచులు చెన్ను శ్రీనివాసరెడ్డి, దొంగరి సుధాకర్, రేచల్ నాగేందర్, నాయకులు తూముల ఇంద్రసేనారావు, ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి, పొదిలనాగార్జున, జూలకంటివెంకట్‌రెడ్డి, యగ్గడి మురళి, కొండ జానకిరాములు, మామిడి నాగయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, సర్పంచ్లు షేక్ షరీపుద్దీన్, ధారావత్ భిక్షం నాయక్, కొండేటి రజిని సుధాకర్ పాల్గొన్నారు.

పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా పటిష్టచర్యలు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట

తాగునీటికి నిధుల కొరత ఉండదని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బతుకమ్మ చౌరస్తా వద్ద గల ఫిల్టర్ బెడ్, వాటర్ ట్యాంక్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులకు త్రాగునీటి కొరత లేకుండా పటిష్టచర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మే మాసంలో నీటిని పొదుపుగా వినియోగించుకునేలా ప్రజలకు వివరించాలని సూచించారు. పట్టణంలోని సుమారు ఒక లక్షా అరవై ఆరువేల మంది జనాభా ఉన్నందున వార్డుల్లో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా వచ్చే మే మాసంలో స్పెషల్ సమ్మర్ యాక్షన్‌ప్లాన్ ప్రకారం నీటి లభ్యత, డిమాండ్ ప్రకారం త్రాగునీటిని ప్రజలకు అందించాలని కోరారు. అలాగే వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రత్యేక అధికారులు కూడా వారికి కేటాయించిన వార్డుల ప్రకారం పరిశీలన చేసి నివేదికలు అందించాలని సూచించారు. పులిచింతలలో లోలేవల్‌కి నీరు చేరడంతో హుజూర్‌నగర్ నియోజక వర్గంలో మట్టపల్లి, కృష్టాపురం ప్రాంతాల్లో మే మాసంలో నీటిఎద్దడి వచ్చే అవకాశాలు ఉన్నందున వ్యవసాయబావులు, బోరుబావులు నీటిని వినియోగంలోకి తేవాలని కోరారు. 90 అవాసాలలో నీటి సరఫరాపై మిషన్ భగీరథ ఇంజనీర్లతో ఈ సందర్భంగా ఆయన చర్చించారు.



పోలింగ్ కేంద్రాల పరిశీలన

అనంతరం ఆయన పాత వ్యవసాయ మార్కెట్ వద్ద గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో గల 84,85 పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు, లైటింగ్ అలాగే ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. 84వ కేంద్రం పరిధిలో 889 ఓటరు స్లిప్పులకు గాను 455 ఓటర్ స్లిప్పులు బీఎల్ఓలు అందచేసారని మిగిలినవి ఈ రోజు అందచేయాలని సూచిస్తూ ఫోన్ ద్వారా ఓటర్ స్లిప్పులపై కలెక్టర్ వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, మిషన్‌భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, డీఈ రాజేందర్, ఏఈ వరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్లాస్‌ల పోస్టర్ అవిష్కరణ

నవతెలంగాణ-మునగాల

ఈ నెల 3 నుంచి 11వరకు కోదాడ జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటి ఆధ్వర్యంలో కోదాడ లో సమ్మర్ క్యాంప్ లను నిర్వ హిస్తున్నట్లు డివిజన్ అడ్మిని స్ట్రేటివ్ అధోకారిణి దేవ కరుణ తెలిపారు.మం గళవారం సమ్మర్ క్యాంప్ బాల విజ్ఞాన మేళా పోస్టర్ ను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద యం 8.30నుండి10.30గంటల వరకు పాఠశాల స్థాయి లో బాల బాలికలకు సమ్మర్ క్యాంపు లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ తాహశీల్దారు సాయ గౌడ్,జన విజ్ఞాన వేదిక నాయకు లు చందొ శీను,ఎస్ కె జాఫర్,డి.ఎస్ స్వామి,బడుగుల సైదులు,రామ నర్స య్య,రామాంజనేయులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మంగళవారం విడుదల చేసిన పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభ చూపించారు. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం బీసీ గురుకుల పాఠశాల దోసపహాడ్ గ్రామంలో నిర్వహిస్తుండగా మేకల అంజలి, జ్యోతి పదికి పది(10/10) పాయింట్లు సాధించగా, మోడల్ స్కూల్‌కు చెందిన ధరావత్ తన్వి 9.8 పాయింట్లు, పెన్‌పహాడ్, అన్నారం ఎస్ పాఠశాలలకు చెందిన బి మనీష, టీ మహేష్ లు 9.7 పాయింట్లు సాధించారని మండల విద్యాధికారి ఎస్.రవి తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 11 పాఠశాలలో మూడు పాఠశాలలు మినహా ఎనిమిది పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.పదికి పది సాధించడంతో అంజలి, జ్యోతి ల కుటుంబాల్లో ఆనందాలు వెల్లివిరిశాయి.



కార్యకర్తలు అధైర్యపడొద్దు..అండగా ఉంటా

నవతెలంగాణ-మద్దిరాల

కార్యకర్తలు అధైర్యపడొద్దు..అండగా ఉంటాని మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటానని అన్నారు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ఏరజాక్, మాజీ సర్పంచ్ కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి,వైస్‌ఎంపీపీ శ్రీరాంరెడ్డి, వడ్డాణం మధుసూదన్‌రావు, పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఎ

నేడు కాంగ్రెస్ ర్యాలీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

నేడు తుంగతుర్తి మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగే ర్యాలీ కార్నర్ మీటింగ్ ప్రచారానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బూత్ కమిటీ ఇన్‌చార్జిల సమావేశం నిర్వహించారు.ఈ మేరకు ప్రతి బూత్ కమిటీ నుండి 100కు తగ్గకుండా హాజరుకావాలని సూచించారు.ఈ ర్యాలీ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,చామల కిరణ్‌కుమార్ ండ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ నాయకులు గుడిపాటి నర్సయ్య, భువనగిరి పార్లమెంట్ అసెంబ్లీ కోఆర్డినేటర్ సామ అభిషేక్‌రెడ్డి, తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తిరుమలప్రగడ కిషన్‌రావు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-చిలుకూరు

కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిమా ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కార్యదర్శి హనుమంతరావు,మాజీ ఎంపీ పీలు బొలిశెట్టి నాగేంద్రబాబు,బజ్జూరు వెంకట్‌రెడ్డి, రాయబారపు వెంకటేశ్వర్లు,కొండా ప్రభాకర్, బిట్టు రామకృష్ణ,పులగం లక్ష్మీనారాయణ, మండల యూత్ అధ్యక్షులు విజయభాస్కర్, రాజేష్‌నాయక్, కత్తి వీరబాబు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడం సమంజసం కాదు

నవ తెలంగాణ -కేతపల్లి

సీఎం, టీపీసీసీ అధ్యక్షుని హోదాలో రేవంత్ రెడ్డి కు ఢిల్లీ పోలీసులు గాంధీభవన్ కు వచ్చి మరో నలుగురు టీపీసీసీ సోషల్ మీడియా బాధ్యులకు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని టీపీసీసీ ముస్లిం మనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి యూసఫ్ జానీ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ 400 సీట్లు వస్తే భారతదేశంలో ఉన్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామనే విషయంలో నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని చెప్పారు. బీజేపీ మొదటి నుంచి కూడా మోడీ సర్కార్ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం అండ్ రైతుల వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు.

అదరగొట్టిన అమ్మాయిలు

- పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి
- జిల్లాలో 96.11 శాతం ఉత్తీర్ణత
- గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు
- ప్రైవేటుకు దీటుగా రాణించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పదో తరగతి ఫలితాల్లో జిల్లావ్యాప్తంగా అమ్మాయిలు అదరగొట్టారు. గత నెల 18 నుంచి 30వ తేదీ వరకూ నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం సోమవారం విడుదల చేశారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా బాలికలే పైచేయి సాధిం చారు. జిల్లా వ్యాప్తంగా 19263 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా 18513 మంది ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాది జిల్లా ఉత్తీర్ణత శాతం 89.59 కాగా ఈసారి అది 96.11 శాతానికి ఎగబాకడం విశేషం. రాష్ట్రంలో జిల్లా గత ఏడాది 17వ స్థానంలో నిలిస్తే ఈసారి 9వ స్థానంలో నిలిచింది. జిల్లాలో 10099 మంది బాలురు 96 15 మంది బాలురు పరీక్షల్లో పాసై 95.21 శాతం సాధించారు. 91 64 మంది బాలికలు పరీక్ష రాయగా 8898 మంది ఉత్తీర్ణులై 97.10 శాతం సాధించారు.జిల్లాలో ఈసారి సున్నా శాతం ఫలితాలు సాధించిన పాఠశాల ఒక్కటి కూడా లేకపోవడం విశేషం. ఈ పరీక్షల్లో మొత్తం 750 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. వీరికి జూన్ 3వ తేదీ నుండి 16వ తేదీ వరకూ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు రీ వెరిఫికేషన్, కౌం టింగ్ కు నేటి నుండి 15 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రత్యేక శ్రద్ధతో...

విద్యార్థుల ప్రగతిపై ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. బెస్ట్ జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్యాశాఖ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించింది. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఫోకస్ పెట్టి ప్రత్యేక తర్ఫీదు ఇచ్చారు. పాఠ్యాంశాలపై పట్టు సాధించేలా తీర్చిదిద్దారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి, తిరిగి రివిజన్ చేయడంతో విద్యార్థులు పాఠ్యాంశాలను సులువుగా గుర్తు పెట్టుకుని పరీ క్షల్లో రాసేలా శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులతో తరచుగా సమావేశమై, తగు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు ప్రతి నెలా పరీక్షలు నిర్వహించి, వారి ప్రతిభను గుర్తించారు. వెనుకబడవుతున్న వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నమూనా పబ్లిక్ పరీక్షలు నిర్వహించి, వాటిలో మార్కుల సాధనపై విద్యార్థులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఫలితంగా విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో మంచి పట్టు సాధించారు. ఇటువంటి చర్య లన్నీ మెరుగైన ఉత్తీర్ణతకు దోహదం చేశాయని ఉపాధ్యాయులు భావిస్తున్నారు.

పాఠశాల వారీగా వివరాలు...

నల్లగొండ జిల్లాలో మొత్తం 317 పాఠశాలలు ఉండగా అందులో 156 ప్రైవేట్ వి కాగా మిగతావి 161 పాఠశాలలు ఎయిడెడ్, రెసిడెన్షియల్, గురుకులాలు, కస్తూరిబా, మోడల్ స్కూల్ తదితర పాఠశాలలు ఉన్నాయి. అందులో ఎయిడెడ్ పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు సాధించినవి 1 ఉండగా, ఆశ్రమ పాఠశాలల్లో 1, బిసి గురుకుల పాఠశాలలు 13, ప్రభుత్వ పాఠశాల లు 3, కేజీబీవీ పాఠశాలలో 10, మోడల్ స్కూల్లో 4, మైనార్టీ గురుకుల పాఠశాలలు 4, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలు 8, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 6, జడ్పీ స్కూల్లు 84, ప్రైవేటు స్కూల్లు 97ఉన్నాయి. జిల్లాలో 100శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు 101 కాగా ప్రభుత్వ పాఠశాల్లో 10 జీపీఎస్ సాధించిన విద్యార్థులు 13 మంది ఉన్నారు. శాలిగౌరారం, చిట్యాల, మిర్యాలగూడ, తిరుమలగిరి, అనుముల, మండలాలకు చెందిన విద్యార్థులు 10 జీపిఎస్ సాధించారు.

రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ అవకాశాలు...

రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం మంగళవారం నుంచి 15 రోజుల్లోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని డీఈవో భిక్షపతి తెలిపారు. రీ కౌంటింగ్ కు రూ.500, రీ వెరిఫికేషన్ కు రూ. 1000 రుసుం నిర్ణయించారు. ఇది లా ఉండగా జూన్ 3 నుంచి సప్లి మెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పరీక్షల టైమ్ టేబులు విద్యాశాఖ సెక్రటరీ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ఫెయిల్ అయిన విద్యార్థు లు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు.

'ప్రజాస్వామ్య రక్షణకు బీజేపీని ఓడించాలి'

నవతెలంగాణ-బీబీనగర్

ప్రజాస్వామ్య రక్షణకు బీజేపీ కుటమిని ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మాదారం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాతున్న సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బండారి శ్రీరాములు, రాజేష్, నాయకులు శ్రీరామ్, అమృత, సత్యం, ఆండాలు, లక్ష్మమ్మ నరసమ్మ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూఢ శోభన్

నవతెలంగాణ-బీబీనగర్

మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మేడే సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, కట్ట శేఖర్, దండబోయిన శ్రీశైలం, యాదగిరి, విష్ణు, సంతోష్ కుమార్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా పట్ల వినతి

నవ తెలంగాణ రాజపేట

మండలంలో ఇసుక అక్రమ రవాణా పట్ల చర్యలు తీసుకోవాలంటూ ఎమ్మార్వో దామోదర్‌కు సోమవారం కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొడ్డుల నగేష్ కుమార్ వినతిపత్రం అందజేశారు. గత ఆరు నెలలుగా రేణికుంట గ్రామ శివారు రెవెన్యూ వాగుపై ఇతర గ్రామాలు మరియు అధికారుల సహకారంతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఇసుక అక్రమాన రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రేణికుంట గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రేణికుంట మాజీ ఎంపీటీసీ కోరేపేరయ్య, కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల శ్రీను, పుప్పాల కుమారస్వామి పాల్గొన్నారు.

రేవంత్ కంటే కేసీఆర్ పాలన నయం

మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నయమని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు సోమవారం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి దగ్గరికి కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారములు మాత్రమే వెళ్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ప్రభుత్వంపై మోత్కుపల్లి ఘాటుగా విసిరిన సవాళ్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయ్యాయి. జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి.

'చామలను గెలిపించాలి'

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీ గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కుక్కల నరసింహ కోరారు. మంగళవారం మండలంలో ఉమ్మడి చిల్లాపురం ఎంపీటీసీ పరిధిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ గెలుపు కోసము కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కరంటోతు బిక్షపతి నాయక్,మండల అధ్యక్షులు ఏపూరి సతీష్,శ్రీను నాయక్,మెరుగు పెద్ద జంగయ్య,పర్సనబోయిన నరసింహ, లింగంపల్లి రాజు,పగిళ్ల శేఖర్,కుమారు, నాను నాయక్,బన్సీ లాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలి

సీఐటీయూ మండల కన్వీనర్ సోములు

నవతెలంగాణ-రామన్నపేట

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడేను ఘనంగా నిర్వహించుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు పిలుపునిచ్చారు. స్థానిక కేజే భవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ ప్రభుత్వాలు అవలంభించే కార్మిక వ్యతిరేక చట్టాలపై సంఘటితంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల హనుమంతు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, టౌన్ అధ్యక్షులు రాసాల రమేష్, కంకల నర్సింహ్మ, గాదె నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆసియన్ ఉషు ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-భువనగిరి

సెప్టెంబర్ 24న నిర్వహించనున్న పదవ ఆసియన్ ఉషు ఛాంపియన్‌షిప్ పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం సంతోష్ నగర్‌కు చెందిన ఠాకూర్ నితీష్ సింగ్ ఎంపికయ్యారు. చివరి ప్రక్రియలో భాగంగా వచ్చే నెల 3, 4 తేదీలలో జమ్మూలో నిర్వహిస్తున్న ఫైనల్ సెలక్షన్స్ ట్రయల్‌కు సంబంధించిన కార్యక్రమానికి వెళ్తున్నట్లు నితీష్ సింగ్ తెలిపారు. బీద కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి ఇంతటి ఉన్నత స్థానానికి రాణించిన నితీష్‌ను తల్లిదండ్రులతో పాటు శిక్షకులు, నాయకులు అభినందించారు.

కోర్టు ఆదేశాలు అమలు చేయాలి..!

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉద్యోగ పదవీ కాల పరిమితి విషయంలో తనకు జరిగిన అన్యాయంపై ఉన్నతాధికారులను బాధ్యులను చేస్తూ న్యాయం కోసం కోర్టులో అప్పీలు చేయగా.. కోర్టు ఇచ్చిన ఆదేశాలను స్థానిక పోలీసులు అమలు చేయకుండా... జాప్యం చేయడం సమంజసం కాదని... తక్షణమే పోలీస్ అధికారులు స్పందించి కోర్టు ఆదేశాలు అమలు చేసి తనకు న్యాయం చేయాలని భారతీయ సామాజిక న్యాయ సమితి జాతీయ అధ్యక్షులు... పదవీ విరమణ పొందిన ప్రభుత్వ అధికారి కోదాటి శ్యాంసుందర్ కోరారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను 1963 లో జన్మిస్తే.. ఉద్యోగ సర్వీస్ బుక్ లో పొరపాటున 1960 సంవత్సరంగా నమోదయిందన్నారు. అయితే 1969 యాక్ట్ ప్రకారం తాను 1963లో పుట్టిన తేదీని నిర్ధారిస్తూ రెవిన్యూ డివిజన్ అధికారి ధ్రువీకరణ పత్రం జారీ చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ తాను ఆరేళ్ల సర్వీస్ కాలం.. కోట్ల రూపాయల వేతనం పొందే అవకాశాన్ని కోల్పోయినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం జరిగేలా చూడాలని శ్యాంసుందర్ కోరారు.

అంగన్వాడీ కేంద్రాల్లోనే నాణ్యమైన పౌష్టికాహారం

నవతెలంగాణ -పెద్దవూర

అంగన్వాడీ కేంద్రాలలోనే నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని అనుముల ప్రాజెక్టు మహిళా శిశు సంక్షేమ అధికారి గంధం పద్మావతి చలకుర్తి సెక్టార్ అన్నారు. మంగళవారం మండలం లోని కుంకుడు చెట్టు తండా అంగన్వాడీ కేంద్రం లోటీచర్లకు నిర్వహించిన సెక్టార్ సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా టీచర్లు రిజిస్టర్లు పరిశీలించి మాట్లాడారు.అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని తెలిపారు. అలాగే పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు, పాలు, మురుకులు, బాలామృతం, గుడ్లు, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామని అన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో ప్రాథమిక విద్య నేర్పాలని, పౌష్టికాహారం సమయానికి అందించాలని కోరారు.ఈ సమావేశంలో అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం,టీచర్లు శాంతమ్మ, యాదమ్మ నారాయణమ్మ, శారద, పద్మ, రమణ,ఉమ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చండూరు పట్టణ అధ్యక్షునిగా సతీష్

నవతెలంగాణ - చండూరు

బీఆర్ఎస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడిగా కొత్తపాటి సతీష్ ను నియమిస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చండూరులో మంగళవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించడం పట్ల నియోజవర్గ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో పాటు పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటూ పార్టీని మరింత బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

బొందుగులలో ఐదు ఇండ్లలో చోరీ

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని బొందుగుల గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి 5 ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోస్ట్ మాన్ ఉద్యోగ విరమణ సన్మానం

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన పోస్ట్ మాన్(ఏబీపీఎం) తీగల రవీందర్ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. 39 సంవత్సరాల కాలం పాటు నిరాటంకంగా ఆయన రాజపేట మండల కేంద్రంలో సేవలందించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎం శివ ప్రసాద్, ఎంఏఐ బాలకృష్ణ భువనగిరి హెడ్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు, కర్ణాకర్, మల్లేష్, బిక్షపతి, శేఖర్, ప్రసాద్, మురళి, మహేష్, లిఖిత, బిపిఎం ఏబీ పీఎం స్టాఫ్, రాజపేట ఊట్కూరు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

'క్యామ మల్లేష్‌ని గెలిపించండి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్‌ని గెలిపించండని బీఆర్ఎస్ ఆలేరు పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. క్యామ మల్లేష్ గెలుపునకు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్, దెయ్యాల సంపత్, దేవుడు ఉప్పలయ్య, ఆలేరు రైతు విభాగం అధ్యక్షులు చిన్న ఉప్పలయ్య పాల్గొన్నారు.

మేడే సందర్బంగా వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటించాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

కార్మికుల హక్కుల దినం సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటించకపోవడం



అన్యాయమని, వెంటనే సెలవు ప్రకటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మార్కెట్‌లో వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీకి మార్కెట్‌కు సెలవు ప్రకటించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ మేడే వారోత్సవాలు సందర్భంగా మొట్టమొదటి సారిగా సెలవు ప్రకటించాలని కోరడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో దడవాయి సంఘం అధ్యక్షుడు ఎల్గూరి శ్రీను, హమాలీ సంఘం అధ్యక్షుడు లింఘనాయక్, చంద్రయ్య, శ్రీను, సత్తానాయక్, తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.మంగళవారం మండలంలోని రావిపహాడ్ గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందన్నారు.కార్మికులకు పని గంటలు పెంచి



సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తుందన్నారు.సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగుమధు, చేగువేరా, సీఐటీయూ మండల నాయకులు బాపనపల్లి నాగయ్య, డీవైఎఫ్ఐ నాయకులు పొడపంగి ఈదయ్య, నాయకులు అలకుంట్ల నర్సింహ,సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎర్రబోయిన మల్సూర్, సీనియర్ నాయకులు ములకలపల్లిమాల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాలోనే అత్యధిక పదవ తరగతి విద్యార్థుల సంఖ్య 137 గల ప్రభుత్వ పాఠశాల బాలుర ఉన్నత పాఠశాల 137 మందికి గాను 136 మంది పరీక్షకు హాజరు కాగా 123 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంఈఓ సలీం షరీఫ్ తెలుపుతూ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 90.5% ఉత్తీర్ణత సాధించి ప్రతిభను చాటుకుందన్నారు.కాగా ఇందులో ఐదుగురు విద్యార్థులు 9 గ్రేట్ పాయింట్ కంటే ఎక్కువగా సాధించగా 9.3 గ్రేట్ పాయింట్ ఇద్దరు విద్యార్థులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సలీం షరీఫ్ అభినందించారు. అదేవిధంగా మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ చూపారు. మొత్తం 47 మంది విద్యార్థులు ఉండగా 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు.ఇద్దరి విద్యార్థులుబాలేబోయినపావని, ఆమ్ర 9.7జీపీఏ పాయింట్లు సాధించారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,గ్రామస్తులు అభినందించారు.

మేడేను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మేడేను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడుచర్లలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకోవాలన్నారు. కార్మిక హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున కార్మికులు మేలుకొని కార్మిక వ్యతిరేక మతోన్మాద బిజెపిని 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.వాడవాడలా మేడే జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి,సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, రైతుసంఘం జిల్లా నాయకులు పాతూరి శ్రీనివాసరావు, కార్మికులు, హమాలీలు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-మునగాల

అసెంబ్లీ ఎన్నికల్లో అమలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించి అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలను నయవంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 4న కోదాడలో నిర్వహించే రోడ్డు షో కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్యకర్త లు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలోపార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తొగరు రమేష్,సొసైటీ చైర్మెన్లు కందిబండ స త్యనారాయణ, తొగరు సీతారాములు, మండలకార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, కోలా ఉపేందర్‌రావు,ఉడుం కృష్ణ, నాగిరెడ్డి,ఎల్పీ రామయ్య గన్నా నర్సింహారావు, బుషి వెంకన్న, ప్రతాపరెడ్డి, పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి భారీ మెజార్టీకి కృషి'

నవతెలంగాణ-పాలకవీడు

కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ వికలాంగుల విభాగం చైర్మెన్, విజయ సంకల్పయాత్ర రాష్ట్ర కన్వీనర్ ముత్తినేని వీరయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి, విజయ సంకల్పయాత్ర హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మీసాల ఉపేందర్ తెలిపారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం చైర్మెన్, వృద్ధులు,వితంతువులు, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముత్తినేని వీరయ్య అధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయసంకల్ప యాత్ర హుజూర్ నగర్ నియోజక వర్గానికి విచ్చేసిన సందర్భంగా యాత్రకు మీసాల ఉపేందర్ ఘనంగా స్వాగతం పలికారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడానికి తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు గెలవడానికి యాత్ర చేస్తున్నట్లు తెలిపారు.రఘువీర్‌రెడ్డికి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వృద్ధులు,వితంతువులు వికలాంగులు,తదితర కుటుంబాల ఓట్లు హస్తం



గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు,వైస్ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావు,కాంగ్రెస్ నాయకులుకీత శ్రీనివాస్, అందెరాజు,అందె రామకృష్ణ,సుబ్బుగౌడ్, అందె శేషగిరి పాల్గొన్నారు.

వరికొయ్యలకు నిప్పంటించడంతో అనేక అనర్థాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

వరికొయ్యలకు నిప్పు అంటించడంతో అనేక అనర్థాలు సంభవిస్తాయని మండల వ్యవసాయ అధికారి పాలెం రజిని తెలిపారు.మంగళవారం మండలపరిధిలో క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు అవగాహనా సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరికొయ్యలకు నిప్పుపెట్టడం వలన గ్రామాల్లో హరితహారం మొక్కలు,పండ్ల తోటలు వ్యవసాయ మోటార్లు తగలబడు తున్నాయని, వ్యవసాయ వ్యర్థలకు నిప్పులు పెట్టి భవిష్యత్ తరాలకు భూమిలో సారాన్ని లేకుండా చేస్తున్నారని తెలిపారు.కోత అనంతరం గడ్డిని కొందరు మోపులు కట్టుకుంటుండగా మరికొందరు పొలంలోనే కాల్చి వేస్తున్నారని తెలిపారు. అయితే రైతులు నాటు పెట్టే ముందు వేస్ట్ డీ కంపోజర్‌ను నీటిలో వదిలితే పొలాల్లో ఉన్న గడ్డి 20రోజుల్లో కుళ్లిపోతుందన్నారు.వరి కోసిన అనంతరం ఉన్న కొయ్యకాళ్లకు, గడ్డికి నిప్పు పెట్టడం ద్వారా భూమిలో కార్బన్ శాతం తగ్గుతుందని తెలిపారు. దీంతో మొక్కలకు అందాల్సిన పోషకాలు అందడం లేదన్నారు.ఈ కార్బన్‌లోనే మొక్కకు కావాల్సిన అన్ని పోషకాలు లభిస్తాయని,రైతులు కల్లం చేసిన తర్వాత మిగిలిన గడ్డిని



కోదాడలో...

తగలబెట్టకూడదన్నారు.రోటోవేటర్‌తో దున్ని సూపర్‌పాస్పేట్ చల్లితే మురిగిపోతుందని లేదా డీకంపోజర్ వాడితే సరిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

పాలకవీడు: రైతులు తమ పొలాల వద్ద వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని ఎస్సై లక్ష్మీనరసయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆ పని చేయటం వలన రైతాంగానికి అపార నష్టం కలుగుతుందని, కరెంటు మోటార్లు, స్టార్టర్లు వైర్లు, పైపులైన్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బొత్తలపాలెం, పాలకీడు, జానపాడు, కోమటికుంట తదితర గ్రామాల్లో రైతులు నష్టపోయారని తెలిపారు. రైతులు తమ పంట పొలాల వద్ద గల విద్యుత్ మోటార్లను అప్రమత్తంగా ఉంచుకోవాలన్నారు.వేసవికాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించి, రైతులు ముందస్తుగానే ఆ మోటార్లను, స్టాటరు సంబంధించిన సామగ్రితో పాటు పంట పొలాల్లో వద్ద గల విలువైన వస్తువులను భద్రపరుచుకోలని సూచించారు.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుండి విద్యుత్ సరఫరా కాకుండా నిలిపివేయాలని, విద్యుత్ వైర్లు వేలాడిన, కింద పడిన వైర్లను తొలగించాలని కోరారు.

శిక్షణా తరగతులు హాజరుకాని వారిపై కఠినచర్యలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

షోకాజ్ నోటీసులు స్వీకరించిన 38 మంది ఓపీఓలకు విచారణ నిర్వహించిన కలెక్టర్ ఎస్ వెంకట్రావు.మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏప్రిల్ ఆరవ తేదీన నిర్వహించిన శిక్షణాతరగతులకు హజరుకాని 38 మందిని కలెక్టర్ వారి వివరణను స్వీకరించారు. దానిలో కొంతమంది విధులకు హాజరవుతామని తెలిపారు. కారణం లేకుండా రాని వారిపై సివిల్ ,క్రిమినల్ కేసులు అలాగే అట్టి వారి పేర్లను ఎలక్షన్ కమిషన్‌కు పంపబడుతాయని సెక్షన్ 28 ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

విద్యుద్ఘాతంతో రూ.60వేల ఆస్తినష్టం

నవతెలంగాణ-అర్వపల్లి



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివారులో ఉన్న సార్ల శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రం వద్ద మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో అకస్మాత్తుగా సంభవించడంతో మంటలు చెలరేగి 200 మోపుల గడ్డివాము,150 కేజీల సుట్ల పైపు,25 తెల్ల పైపులు అగ్నికి ఆహుతయ్యాయి.అలాగే పక్కనే ఉన్న పశువుల కొట్టడానికి మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది.ఆ సమయంలో కొట్టంలో ఉన్న పశువులు మేతకు వెళ్లడంతో పెనుప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో సుమారు రూ.60వేల ఆస్తి నష్టం జరిగిందని,ప్రభుత్వం ఆదుకోవాలని బాదిత రైతు శ్రీనివాస్ కోరాడు.

మాదిగల మద్దతు రఘువీర్‌రెడ్డికే

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ అన్నారు. మంగళవారం పట్టణంలో పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలం అంతా ఐక్యంగా ఉండి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కునుకు జానయ్య మాదిగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-మోతె

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కోట మధుసూదన్‌రెడ్డి మాతృమూర్తి కోట సరోజనమ్మ ఇటీవలఅనారోగ్యంతో మృతి చెందారు.కాగా కుటుంబసభ్యులను సీపీఐ(ఎం) రావిపహాడ్ గ్రామ శాఖ పరామర్శించింది.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు మాట్లాడుతూ రావిపహాడ్ గ్రామంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నడిపించడంలోకోట వెంకటరెడ్డి,సరోజనమ్మ పాత్ర మరువలేనిదన్నారు.వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ కోట మధుసూదన్‌రెడ్డి నిరంతరం రైతాంగ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, డీవైఎఫ్ఐ మోతే మండల అధ్యక్షులువెలుగు మధు చేగువేరా,సీఐటీయూ మండల నాయకులు బాపనపల్లి నాగయ్య,డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు పొడపంగి ఈద య్య తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి : ఎస్పీ

నవతెలంగాణ- నల్లగొండ టౌన్
తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ చందన దీప్తి తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సమస్యలు తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్ఐ లు గౌసుద్దీన్,ప్రేమ్ కుమార్, ఏ.యస్.ఐ లు మారయ్య,అమీద్ మోయినోద్దీన్,హెడ్ కానిస్టేబుల్ పెద్ద సైదులు లను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించి వారి చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించి పూర్తి ఆరోగ్యంతో నేడు పదవి విరమణ పొందడం అభినందనీయం అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్,ఏ.ఓ శ్రీనివాస్,సూపర్డెంట్ లు సబిత,షబిర్, ఎస్బి సీఐ రాఘవరావు,ఆర్ఐ సురప్పా నాయుడు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు,సోమయ్యతదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఏప్రిల్ 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి చందనా దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు.

చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ- శాలిగౌరారం
భువనగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మునుగోడు ఎమ్మెల్యే ,భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్‌చార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. ఆదివారం రాత్రి శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో ,కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ మునుగోడు కంటే శాలిగౌరారంలో ఎక్కువ మెజారిటీ వస్తే స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద ఎమ్మెల్యే సామేల్ ,తమ్ముడు కిరణ్ కుమార్ రెడ్డి నేను కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి వద్దకు వెళ్లి 100 కోట్లు తీసుకొస్తా అని మాట ఇచ్చారు. ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే విభజన హామీల ప్రకారం మనకు రావాల్సిన నిధులను తీసుకొచ్చి ఎమ్మెల్యే సామేలు గారికి తోడుగా నియోజకవర్గా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పున్నా కైలాస నేత, అధికార ప్రతినిధి బాలలక్ష్మి,సుధాకర్, శంకర్ రెడ్డి , కిరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ,మహిళా కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు నియోజకవర్గ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాల విజయ దుందుభి

నవతెలంగాణ -చండూర్
స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో 2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 9.5,9.2 హైయెస్టు జీపీ లతో జిల్లాలోని అన్ని కేజీబీవీలలో మూడో స్థానంలో నిలిచి విజయ దుందుభి మోగించారు.ఈ పదవ తరగతి ఫలితాలలో డి.ఇందు 9.5 జిపి సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, వి . అంజలి 9.2 జిపి తో ద్వితీయ స్థానంలో నిలిచింది.ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా సాధించిన ఈ ఫలితాలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసినట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి సి.హెచ్.మంజుల తెలిపారు . ఈ సందర్భంగా సి.హెచ్. ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు అయినప్పటికీ,ప్రభుత్వం ద్వారా పాఠశాల అందించిన వనరులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఇలాంటి మంచి ఫలితాలు సాధించారు. పాఠశాల సిబ్బంది సహకారం తో టీం వర్క్ చేయడం వల్లనే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ
పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ చాటింది. పట్టణంలోని బకాల్వడి పాఠశాల విద్యార్థిని సయ్యద్ సానియా 10 జిపిఎస్ సాధించింది. పరీక్షల్లో 92%ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు.ఇంగ్లీష్ మీడియం లోని 116 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 106 మంది విద్యార్థులు ఉత్తీర్ణతలై అత్యుత్తమ ఫలితాలను సాధించారు. తెలుగు మీడియంలో 18 విద్యార్థులు గాను 16 మంది విద్యార్థులు పాసయ్యారు.ఇందులో ప్రధానంగా మిర్యాలగూడ పట్టణంలో ఎఫ్సీఐ కాలనీకి చెందిన పేద కూలి బిడ్డ సయ్యద్ రఫీ , హలీమాల కూతురు సయ్యద్ సానియా 10 జీ పిఎతో ప్రథమ స్థానంలో నిలిచింది. తర్వాత 9.8 9.7 ,9.5, 9.3,9.2 గ్రేడులలో సుమారు 20 మంది విద్యార్థిని విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతోపాటు పాఠశాల హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్స్ నారాయణరెడ్డి, కస్తూరి ప్రభాకర్, రాజు, శ్రీనివాసరావు, అనిల్ కుమార్, వెంకట్రెడ్డి పద్మావతి నాగరాణి , పద్మజలు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పైసా ఖర్చు లేకుండా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తమ పాఠశాలలో పిల్లలు చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

నవతెలంగాణ మిర్యాలగూడ
కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారుమిర్యాలగూడ మండల పరిధిలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 1234 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలకు హాజరు కాగా 1187 ఉత్తీర్ణులయ్యారన్నారు. 96%ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.15 విద్యార్థులు 10/10 జిపిఏ సాధించి ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. బాలుర కంటే బాలికలది పై చేయి అని చెప్పారు.

96శాతం సాధించిన జెడ్పిహెచ్ఎస్ కుర్మేడు

నవతెలంగాణ -చింతపల్లి
గత మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో జెడ్ పి హెచ్ ఎస్ కుర్మేడు పాఠశాల విద్యార్థులు మంచి ఉత్తిర్ణత సాధించటం జరిగింది..పాఠశాల నుండి 123 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 117 మంది విద్యార్థులు ఉత్తిర్ణత చెందటం తో పాటు మంచి %ఱూ% లు సాధించటం జరిగింది మొదటి ర్యాంక్ గూటం శివప్రసాద్ (9.7), చిక్కొండ శివాని (9.5), గౌని శ్రీలత (9.5) వీరితో పాటు 11 మంది విద్యార్థులు 9 %+జుఖు% పైన సాధించటం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెట్టు స్వర్ణ కుమారి, పిఈటి తస్లీం తెలిపారు.

92 శాతం ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థులు

నవతెలంగాణ-మర్రిగూడ
రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం విడుదలైన 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి ఫలితాలలో మండల వ్యాప్తంగా 292 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 270 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 92% పాస్ పర్సంటేజ్ ను నమోదు చేశారని మండల విద్యాశాఖ అధికారి గురువారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని మాధగోని కావ్య 9.7 జిపిఎ సాధించి మండల మొదటి ర్యాంకు సాధించి గా,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విక్టోరియా స్టెల్లా,మోడల్ స్కూల్ విద్యార్థి చాట మేఘన 9.5 జిపిఎ తో మండల రెండవ ర్యాంకు,మోడల్ స్కూల్ విద్యార్థి బోయపల్లి చరణ్ కుమార్ 9.3 జిపిఏ సాధించి మండల మూడవ ర్యాంకు సాధించారు.మండల టాపర్స్ ని పలువురు అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సీత రాహుల్

నవతెలంగాణ - చండూరు
కాంగ్రెస్ పార్టీ చండూరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పుల్లెంల గ్రామానికి చెందిన సీత రాహుల్ నియమితులయ్యారు. ఈ నియామకానికి సంబందించి మంగళవారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి,రాష్ట్ర సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ నవీన్ ,మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం ,మాజీ అధ్యక్షుడు కోడి గిరిబాబు కు ధన్యవాదాలు తెలిపారు.

కిరణ్ కుమార్ గెలుపు కోసం గడప గడపకు ప్రచారం చేపట్టండి

నవతెలంగాణ -మునుగోడు
కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు గ్రామాలలో ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోను తో ప్రజలకు అవగాహన కల్పించి ప్రచారం నిర్వహించాలని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి చామల వాసుదేవ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని చల్మెడ గ్రామంలోని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేంరెడ్డి జితేందర్ రెడ్డి నివాసంలో కార్యకర్తలతో కలిసి ప్రచార తీరును అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుమారుడు గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒకరిని కాపాడుకునే బాధ్యత మాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి , యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జంగిలి నాగరాజు , మండల కాంగ్రెస్ నాయకులు పగిల శ్రీరాములు , కొంక శంకర్ , ఉప్పసర్పంచ్ గాదపాక యాదయ్య ,కర్నాటి రామ కృష్ణ తదితరులు ఉన్నారు.

కవులు,రచయితలపై మతోన్మాదుల, ఎబివిపి, బిజెపి దాడిని ఖండించండి

నవతెలంగాణ-మిర్యాలగూడ
వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ లో "లౌకిక విలువలు- సాహిత్యం" అనే అంశంపై "సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్" సదస్సులో పాల్గొన్న కవులపై ఎబివిపి మతోన్మాద ఆరాచకశక్తులు దాడి చేయడాన్ని ఖండించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాల మేరకు, భావ ప్రకటనా స్వేచ్ఛ లో భాగంగా, అభిప్రాయాలను పంచుకోవడం,వెల్లడించడంలో భాగంగా,రోజు రోజుకు పతన మవుతున్న రాజ్యాంగ లౌకిక విలువలను కాపాడుకోవాలన్నారు. సమావేశం ముగిసి హాలు బయటకు వచ్చిన తర్వాత కూడా పోలీసుల సాక్షిగానే డా.పసునూరి రవీందర్,నరేష్ కుమార్ సూఫీ, మెర్సీమార్గరెట్ ,ప్రొఫెసర్ క్యాతాయిని ,భూపతి వెంకటేశ్వర్లతో లతో పాటు ఇతరులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ చర్యలన్నీ కూడా మనువాద భావజాలంతో కూడిన,మతోన్మాద,ఫాసిస్టు దాడులుగానే భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో నాయకులు పతని శ్రీను, బాబు,నాగేందర్,వినోద్, పల్లా బిక్షం, వదుద్, శ్రీను,ఆశీర్వాదం, నాగేశ్వరావు,తదితరులు ఉన్నారు.

ఎన్జీ కళాశాలను సందర్శించిన తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్
నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మంగళవారం నల్గొండ పట్టణంలో పర్యటించారు. నాగార్జున జూనియర్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల లోని అధ్యాపక బృందాలను కలిసి వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అనంతరం బీసీ సంఘాలను, విద్యార్థి సంఘాలు, విద్యావంతులను ఓటు అభ్యర్థిస్తూ తన గెలుపుకు సహకరించాలని కోరారు. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి, సీఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డి సహకారం తనకు ఉందని నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డి సహకారం తనకు ఉందని, తన విజయం తధ్యమని తనకు ప్రత్యర్థులు కూడా లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అనుమానా స్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ -పెద్దవూర
అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం వారం మృతి చెందిన సంఘటన ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. పెద్దవూర ఎస్ ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోని పూల్యా తండా కు చెందిన ధనావత్ బిచ్చు (62) అను అతడు అదే గ్రామ పంచాయతీ పరిధిలోని ఊరబావి తండాకు చెందిన అంగోతు స్వామి అను అతని వద్ద జీతం ఉంటూ పాలేరుగా జీవిస్తున్నాడు. ఈ నెల 29 సోమవారం సాయంత్రం బిచ్చు ఇంటి నుండి వెళ్లి ఊరబావి తండా శివారులోని వరద కాలువ పక్కన చెట్టుకు ఎలక్ట్రికల్ వైర్ తో ఉరేసుకుని చనిపోయిఉన్నాడు. మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన వారు అటువైపు వెళ్తా గమనించి తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృత దేహాన్ని చూసి సాగర్ ఆస్పత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు. మృతుడి మరణం లో అనుమానం ఉందని కుటుంబ సభ్యులు తెలుపగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నగదు ఆధారాలు వెంట ఉంచుకోవాలి

ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైన 50 వేల కు పైబడి నగదు, బంగారం, ఇతర సామగ్రి కొనుగోలు చేసి ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి తీసుకెళ్లవలసి వస్తే సరిఅయిన ఆధారాలు తమవెంట ఉంచుకోవాలని జిల్లా ఎస్పి చందనా దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ఓటర్లను ప్రభావితం చేసే నగదు,మద్యం, గోల్డ్ ఇతర వస్తువులు సరఫరా కాకుండా 24/7 నిఘా పెడుతూ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా ప్రజలు ఎవరైన శుభ కార్యాలకు కావలసిన గోల్డ్,మరియు ఇతర 50 వేలకు మించి ఉన్న సామాగ్రిని తీసుకొని వెళ్ళేటప్పుడు సరియైన ఆధారాలు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకొని తనిఖీ చేయు అధికారులకు చూపించగలరని పేర్కొన్నారు. లేని యెడల సీజ్ చేయబడుతుందని అన్నారు.పై ఉల్లంఘనలు అధికమిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ప్రజా ప్రాతినిధ్య చట్టం,1951 సెక్షన్ 123 , భారతీయ శిక్షా స్మృతి,సెక్షన్ 171బి/171ఇ మరియు ఇతర చట్టాలు ప్రకారం కేసులు నమోదు చేయబడును అని అన్నారు.

నేడు కష్టజీవుల పండగ మేడే

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు
కనీస వేతనాలు అమలు చేయని వైనం
చట్టాలున్నా కాగితాలకే పరిమితం
నవతెలంగాణ-సూర్యాపేట

పొట్టకూటి కోసం పలుగు పారలెత్తి చెమటను చిందించిన శ్రమజీవులకు పండుగ రోజు మేడే...దోపిడీదారుల దురాగతాలకు వ్యతిరేకంగా శ్రామికులు పిడికిలెత్తిన రోజు మేడే.. హక్కుల కోసం పోరాటాన్ని మరింత శక్తివంతం చేసేందుకు కార్మికవర్గం నినదించిన రోజు మేడే.. పోరుబాటలో అసువులు బాసిన అమరవీరులకు వసంతం నివాళులర్పించిన రోజు ప్రపంచ కార్మికులు ఐక్యమత్యంతో పోరాడి హక్కులు సాధించుకున్నా రోజు మేడే. ఎనిమిది గంటల పని చేయించుకోవాలని అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 1న జరిగిన కార్మిక వర్గ ప్రదర్శనపై ప్రైవేట్ యాజమాన్యాల ప్రోద్బలంతో ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించింది. ఆ పోరాటంలో ఎంతో మంది కార్మికులు ప్రాణాలర్పించారు.ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది. అ రక్తంలో తడిచిన గుడ్డని ఎర్రజెండా గా కార్మికులు ఎగరవేశారు. ఇది కార్మికులకు అండగా నిలిచి నాటి నుండి నేటి వరకు పోరాడుతుంది.అప్పటి నుండి ప్రతి సంవత్సరం మే 1న కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నారు. పోరాడి కార్మికులు సాధించుకున్న హక్కులు నేడు పెట్టుబడిదారులు వారి తొత్తులుగా పనిచేస్తున్న పాలకవర్గాల కబంధహస్తాలలో లో నలిగి పోతున్నాయి. శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదని అన్నాడు మహాకవి శ్రీశ్రీ. ఈ రోజుల్లో ప్రపంచంలో కష్టజీవుల శ్రమకు సరిపడా వేతనం ఇచ్చే యాజమాన్యాలు లేవు. శ్రమ చేసినవారికి హక్కులు కల్పించే పాలకులు లేరు.వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు కూడా కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయి. ప్రభుత్వ విధానాల వల్ల కార్మికుల శ్రమదోపిడీకి గురవుతున్నారు.రాజ్యాంగం కార్మికులకు ఎన్నో చట్టాలను కల్పించినప్పటికీ ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో



నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కార్మికులు తమ హక్కుల కోసం పోరాడితే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికుల తో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయి. కూలి పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అనేకసార్లు ఆందోళన చేసిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని కార్మిక సంఘ నాయకులు వాపోతున్నారు. లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులు జిల్లాలో పని చేస్తున్నారు. మున్సిపాలిటీలలో ఎనిమిది వందల మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు.వారికి నెలకు ఎనిమిది వేలు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారు.12000 వేతనం చెల్లించాలని జీవో వచ్చినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. అదేవిధంగా నాలుగు వేల మంది భవన నిర్మాణ కార్మికులు, మూడు వేల మంది పెయింటర్లు, 5 వేలకు పైగా హమాలీలు, నాలుగు వేలమంది అంగన్వాడీలు, 3500 మంది మధ్యాహ్నం భోజన కార్మికులు, రెండు వేల మంది ఆశావర్కర్లు జిల్లాలో పని చేస్తున్నారు. సంఘటిత కార్మికులు కొన్ని హక్కులు పొందుతున్న అసంఘటిత రంగ కార్మికులు మాత్రం అభద్రతా భావంతో పని చేస్తున్నారు. చాలీచాలని వేతనాలతో జీవితాన్ని గడుపుతున్నారు. ఆశా వర్కర్లు, మధ్యాహ్నా భోజన కార్మికులు వెట్టిచాకిరిచేస్తున్నారు.జిల్లాలో మాత్రం రోజూవారీ కూలీల పరిస్థితి అధ్వానంగా మారింది. 2004లో కేంద్రంలో యూపీఏ-1ప్రభుత్వం ఏర్పాటు అయినప్పుడు అసంఘటిత రంగ కార్మికులను గుర్తించి, రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన యూపీఏ ప్రభుత్వం దాని ఊసే ఎత్తలేదు. అదేవిధంగా ఎన్డీఏ ప్రభుత్వం సైతం అదేబాటలో నడుస్తుంది .వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి చేయగా కార్మికులకు కొన్ని హక్కులు కల్పించారు. పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర రాష్ట్రాలలో మాదిరిగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలని వామపక్షాలు పోరాటాలు చేశాయి. కానీ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించిన పాపాన పోలేదు. పైగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్మికులను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రయివేట్ పెట్టుబడులను ఆహ్వానిస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయి. 8 గంటల పని విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదు. ప్రభుత్వ శాఖలలో పనిచేసే కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీసవేతన సౌకర్యాన్ని కల్పించడం లేదు.దీంతో ప్రయివేట్ పరిశ్రమల యాజమాన్యాలు యథేచ్ఛగా కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నారు.ఈ విధానాలు జిల్లా కార్మికవర్గం, ఉద్యోగుల పై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో రెగ్యులర్ ఉద్యోగులు నియమించకుండా కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పని చేయించుకుంటున్నారు. అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశ వర్కర్లు ,గ్రామ సేవకులు, మెడికల్ అండ్ హెల్త్, మున్సిపల్, గ్రామపంచాయతీ, విద్యుత్‌లాంటి రంగాలలో సేవల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థల ముసుగులో బడా కంపెనీలకు అప్పగించి కార్మికులను రోడ్డుపాలు చేయడానికి కుట్ర పన్నుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా 300 కు పైగా భారీ మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో 50 వేల మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. అసంఘటిత రంగ కార్మికులు రెండు లక్షల మంది వరకు ఉన్నారు. అటు పరిశ్రమలోనూ అసంఘటిత రంగ కార్మికులు యాజమాన్యాలు ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వమే ఉద్యోగులను శ్రమ దోపిడీకి గురిచేస్తుంది. కార్మిక ఉద్యోగుల హక్కుల పై ప్రభుత్వాలే నేరుగా దాడి చేస్తున్నాయి.కార్మికులంతా ఐక్యంగా ప్రభుత్వాలకు యాజమాన్యాలకు వ్యతిరేకంగా మేడేస్ఫూర్తితో పోరాడి హక్కుల సాధనకై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

కార్మికుల హక్కుల సాధనకై పోరాటాలు
సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

మేడే పర్వదినాన్ని శ్రామికులు, కార్మికులు, కష్ట జీవులు, కర్షకులు పండగల వాడవాడలా జరుపుకోవాలి.జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగాలలో దాదాపుగా రెండు లక్షలకు పైగా కార్మికులు వివిధ రంగాలలో పని చేస్తున్నారు.యజమానుల నుండి వచ్చే వ్యతిరేకతను ఎదుర్కొని కార్మికుల హక్కుల సాధనకై పోరాడుతాం. కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘాలు, ఫెడరేషన్ ,సంఘటిత, అసంఘటిత కార్మికులు అన్ని వర్గాల ప్రజలు, సంస్థలు ఘనంగా మేడే జరుపుకోవాలి.

కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి
సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనచట్టం అమలు చేయాలి. నెలకు రూ.18 వేల వేతనం చెల్లించాలి. పలు రంగాలకు చెందిన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఇది గాక కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రైవేటు యాజమాన్యాలు కార్మికుల హక్కులను కాలరాయడాన్ని మేడే స్ఫూర్తితో అన్ని రంగాలలో ఉన్న కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలి.



పోలీస్ కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం

ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని తెలిపారు.జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ గుండెపోటుతో మరణించిన యల్లా రెడ్డి గారి సతీమణి దివ్య కి భద్రతా పార్ట్ ఫైనల్ కింద 800000/- రూపాయల చెక్ ,నార్కెట్ పల్లి పోలీసు స్టేషన్లో హెూం గార్డ్ గా పనిచేస్తూ బి.ఆర్.యస్ పార్టీ మీటింగ్ లో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెూ గార్డ్ యం.నవ కిషోర్,సతీమణి అనుషా కి బ్యాంకు ద్వారా ప్రమాద బీమా కింద ముప్పై లక్షల రూపాయల చెక్కులను అందజేసి మాట్లాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, డియస్పీ శ్రీనివాస్,హెూం గార్డ్ ఆర్.ఐ వి.నరేష్ , అడ్మిన్ ఆర్. ఐ సంతోష్, విశాల్ బటియా, బ్యాంక్ సర్కిల్ హెడ్,అనూప్,కుమార్, క్లస్టర్ హెడ్,మేనేజర్ శ్రవణ్ కుమార్, యన్. శ్రీను, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మేడే ను జయప్రదం చేయండి

నవతెలంగాణ -చింతపల్లి

138వ మే డే ను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం పోస్టర్‌ను మండలంలోని కురుమేడు దగ్గర ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల ను రద్దుచేసి వాటి స్థానంలో 4 నాలుగు లేబరు కోడ్లను తెచ్చింది . కార్మిక హక్కులను కాలరాస్తుందని, శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలకోశాధికారి సంబారి శంకర్ , వట్టి కోట శ్రీకాంత్ ,జిపి కార్మిక సంఘం నాయకులు జనార్ధన్, శేఖర్ ,ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు కురుమేటి సైదులు, గోరటి రాజు, ఏకుల మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన నేరడ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పదవ తరగతి 2024 మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరడ కు చెందిన విద్యార్థునులు కందగట్ల కీర్తన, పొట్టబత్తిని ఫణిశ్రీ లు 10 జీపీఏ సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు కనబరిచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుత్తా రామ్మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థునుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిట్యాల మండలంలో నేరడ గ్రామం 100 శాతం ఫలితాలు సాధించినందుకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

6 .2 కిలోల కణితిని తొలగింపు

నవతెలంగాణు- నార్కట్‌పల్లి

మానసిక పరిపక్వత లేని, తీవ్రమైన సమస్యలతో బాధపడుతున్న 23 ఏళ్ల యువతి ఉదరం నుంచి 6.2 కిలోల ఫైబ్రాయిడ్‌ను కామినేని హాస్పిటల్స్, నార్కట్ పల్లి వైద్యులు తొలగించినట్లు మంగళవారం ప్రకటించారు. గర్భాశయ ముఖద్వారం వద్ద మొదలైన ఈ భారీ ఫైబ్రాయిడ్.. మొత్తం గర్భాశయాన్ని నొక్కేస్తూ, దానివల్ల తీవ్రమైన నడుంనొప్పి కూడా కలగజేస్తోంది. నార్కట్ పల్లి పరిసర ప్రాంతానికి చెందిన మానసిక రుగ్మత గల 24 ఏళ్ల యువతి అనూష తీవ్రమైన నడుంనొప్పి రావడంతో నొప్పి నివారణ మందుల కోసం వివిధ హాస్పిటల్స్ ని సంప్రదించారు. అయినప్పటికీ నొప్పి తగ్గకపోవడం తో నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్స్ గైనకాలజి వైద్యులను సంప్రదించారు. వివిధ వైద్య పరీక్షల అనతంరం అండాశయంలో 6.2 కిలోల భారీ కణితి (ఫైబ్రాయిడ్) ఉన్నట్లు తెలిసింది. రోగి పరిస్థితిని గుర్తించి, ఆమెకు శస్త్రచికిత్స నిర్వహించాలని వైద్యులు నిర్ణయించి, వెంటనే ఛస్త్రచికిస్త ద్వారా కణితిని తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం యువతి ఆరోగ్యం మెరుగుపడింది.అనూష కుటుంబసభ్యులు కామినేని హాస్పిటల్స్, వైద్య బృందానికి,యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి గర్భసంచి అండాశయ నొప్పితో, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కామినేని హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. ఎలాంటి సమస్యలకు కామినేని హాస్పిటల్స్, నార్కట్ పల్లిలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.



కేవీపీఎస్ మండల కార్యదర్శి దండు రవి తల్లి లింగమ్మకు శ్రద్ధాంజలి

నవతెలంగాణ-నార్కట్ పల్లి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నార్కట్ పల్లి మండల కార్యదర్శి దండు రవి తల్లి అయినా దండు లింగమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున జె వి వి రాష్ట్ర కార్యదర్శి ఎన్ వి రెడ్డి కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శిలు గాదె నరసింహ బొల్లు రవీందర్ లు మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆమె స్వగృహంలో మృత దేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు . వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పదవ తరగతి ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం

నవతెలంగాణ- చండూరు

తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు విజయకేతనం ఎగరవేసి ప్రభజనం సృష్టించారు.47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు ఏ. ప్రణయ్ కుమార్, కే.సాత్విక లత,10/10 జిపిఏ సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచారు. ఐదుగురు విద్యార్థులు ఐ. స్నేహిత రెడ్డి, ఎం. పల్లవి శ్రీ, కే. అశ్విని,బి. భానుప్రియ,వి. చరణ్ తేజ 9.8/10 జిపిఏ సాధించి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ జి. చంద్రశేఖర్ విద్యార్థులను సన్మానించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్కే.మహబూబ్ అలీ మాట్లాడుతూ ఇంతటి పెద్ద విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ.మిల్కీ రాజు, పాఠశాల ఇన్చార్జెస్ జి.స్వప్న,సిహెచ్. సరిత,ఉపాధ్యాయులు వి. శేఖర్ ఎస్డీ తాజుద్దీన్,జి. భీష్మాచారి పాల్గొన్నారు.

దాడులు, ఊచకోతలకు మోడీ గ్యారంటీ..

- వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కావ్యకు సీపీఐ(ఎం) మద్దతు : సీపీఐ(ఎం) వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో.. కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య
- హాజరైన కడియం శ్రీహరి, కావ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మోడీయే గ్యారంటీ అని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారని, గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు 2 వేల మంది ముస్లీం మైనార్టీలను ఊచకోత కోసిన మాదిరిగా వారిపై దాడులు చేయడానికి మోడీ గ్యారంటీ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. మంగళవారం హన్మకొండ పట్టణంలోని డీ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన సీపీఐ(ఎం) వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశానికి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు నాగయ్య హాజరై మాట్లాడారు. దేశంలో మతోన్మాద పార్టీ బీజేపీని ఓడించే ఏకైక లక్ష్యంగా తమ పార్టీ ఇండియా కూటమిలో చేరిందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో 16 పార్లమెంటు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) భేషరతుగా మద్దతునిస్తున్నట్టు చెప్పారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని తెలిపారు. 2014, 2019 ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ.. పదేండ్లు దేశాన్ని అంధకారంలోకి నెట్టిందని ఆరోపించారు. బీజేపీ మళ్లీ గెలిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతులుండవని, భారత దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తన పదేండ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసింది ప్రధాని మోడీనని అన్నారు. ఈడీ, సీబీఐ.. లాంటి స్వతంత్ర సంస్థలను ఉపయోగించి ఢిల్లీ, జార్ఖండ్ సీఎంలు కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌ను మోడీ జైల్లో పెట్టారని తెలిపారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కూడా ఉచ్చులో బిగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

పేదల గుడిసెలను కాపాడే బాధ్యత నాదే : కడియం శ్రీహరి

ప్రభుత్వ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలను కాపాడే బాధ్యత తనదేనని, పేద వర్గం నుంచి వచ్చిన బిడ్డగా, వామపక్షాల పక్షపాతిగా సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పి పట్టాలిప్పిస్తానని కాంగ్రెస్ నాయకులు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీనిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, అవి బలంగా ఉండాలంటే వామపక్షాలు బలంగా ఉండాలన్నారు. లేదంటే నియంత పాలన వస్తదని తెలిపారు. 25-30 ఏండ్ల క్రితం ఇలాంటి సమావేశాల్లో పాల్గొన్నానని, నాడు ఐక్య ఉద్యమాలు చేశామని, సీపీఐ(ఎం) నాయకులు వెంకటయ్య, జి. నాగయ్య, సీపీఐ నాయకులు భగవాన్‌దాస్, కాళిదాస్ వంటి నేతలతో కలిసి ఐక్యంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. హయగ్రీవాచారి భూములు పేదలకు పంచాలని పోరాడామన్నారు. ఐక్య ఉద్యమాల వల్లనే ప్రజా సమస్యలపై తనకు అవగాహన వచ్చిందన్నారు. నాగయ్య, తాను కలిసి 3 వేల మందికి పట్టాలిప్పించామన్నారు. జనగామ నెల్లుట్ల వద్ద సీపీఐ(ఎం) నాయకత్వంలో వెయ్యి గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగించడానికి తీవ్రమైన ప్రయత్నం జరిగిందని, నాడు గుడిసెలు తొలగిస్తే బాగుండదని జనగామ కలెక్టర్‌కు తానే చెప్పానని తెలిపారు. కమ్యూనిస్టులు క్రమశిక్షణ కలిగిన వారని, ఊరూరు తిరిగి నా బిడ్డ కావ్యను గెలిపించాలని కోరారు. తన రాజకీయ జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదని, నిజాయితీగా పనిచేశానన్నారు. అదే నిజాయితీతో నా బిడ్డ పనిచేస్తుందని మాట ఇస్తున్నానన్నారు.

అందరికీ పట్టాలిప్పిస్తా : డాక్టర్ కడియం కావ్య

ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న మీ అందరికీ పట్టాలిప్పిస్తానని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. తాను ఈ రోజు ఈస్థాయికి ఎదిగానంటే అందుకు తన తండ్రితో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చలవేనన్నారు. ఇక్కడ పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి భూములు కనిపించినా, గుట్టలు కనిపించినా మింగేస్తాడన్నారు. వరంగల్, హన్మకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల కార్యదర్శులు సిహెచ్.రంగయ్య, బొట్ల చక్రపాణి, మోకు కనకారెడ్డి, బందు సాయిలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేశ్, నాయకులు వాసుదేవరెడ్డి, నలింటి రత్నమాల, టి ఉప్పలయ్య, ముక్కెర రామస్వామి, గుమ్మడిరాజుల రాములు, వాంకుడోతు వీరన్న పాల్గొన్నారు.



పోరాటాలకు ఊతమిచ్చే కవిత్వం రావాలి

- శ్రీశ్రీ కవిత్వం... పునర్జీవన ఇంధనం...
- కవిత్వం... వర్గ సంఘర్షణకు ఉత్సాహమివ్వాలి
- శ్రామిక కవి సమ్మేళనంలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మనుషులను కలిపి ఉంచే పోరాటాలకు ఊతమిచ్చే కవిత్వం పెద్ద ఎత్తున రావాల్సిన అవసరముందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.శ్రీశ్రీ జయంతి, మేడే సందర్భంగా తెలంగాణ సాహితీ నగర అధ్యక్షులు ఏబూషి నర్సింహ అధ్యక్షతన మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రామిక కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. కవి యాకూబ్ ముఖ్య అతిథిగా, ప్రముఖ కవయిత్రి మహెజబీన్ విశిష్ట అతిథిగా, తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. కవయిత్రులు నస్రీన్ ఖాన్, ఎస్.కె.సలీమా ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు. శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలతో వక్తలు, నిర్వాహకులందరూ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మహెజబీన్ మాట్లాడుతూ వనరుల దోపిడీ పాలనలో ఒక భాగంగా మారిపోయిన తరుణంలో శ్రీశ్రీ వారసత్వాన్ని కొనసాగించడమే ఆయనకు అర్పించే నివాళి అని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సమూహ సమ్మేళనంపై ఏబీవీపీ దాడి జరిగాక, గతంలో యూనివర్సిటీల్లో జరిగిన దాడులు గుర్తుకొచ్చాయని తెలిపారు. రచయితలు, కవులు కూడా కార్మికులేనని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో విద్యార్థి, యువతను మరింత చైతన్యం చేయాల్సిన అవసరముందని సూచించారు. వర్తమాన రాజకీయ నేపథ్యంలో అనేక ఉద్యమాలను ఐక్యంగా ముందుకెళ్లాల్సిన అవసరముందన్నారు. తాను రాసిన ' ప్రశ్నే దేశద్రోహమైంది' అనే కవితను చదివి వినిపించారు.

కవి యాకూబ్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికోద్యమం, శ్రీశ్రీ జీవితం సమాంతరంగా సాగాయని గుర్తుచేశారు. మనుషులంతా వేరు వేరుగా అవుతున్న కాలంలో, స్వేచ్ఛ, లౌకికవాదం ప్రస్తావన తీస్తే ఒప్పుకోని కాలంలో వస్తున్నాయ్ వస్తున్నాయ్ జగన్నాథుని రథ చక్రాలొస్తున్నాయ్... అంటూ శ్రీశ్రీ మానవాళికి ఒక నిరీక్షణనిచ్చారని చెప్పారు. మనుషులందర్నీ స్నేహితులుగా చేసుకునే దగ్గరి నుంచి మనుషుల్లో వేషభాషలను చూసి మనవారిని ఎంచుకునే రోజులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో పునర్జీవనం కావడానికి ఉపయోగపడే ఇంధనమే శ్రీశ్రీ కవిత్వం అని తెలిపారు.

కె.ఆనందాచారి మాట్లాడుతూ మార్క్స్ చెప్పిన సారాంశాన్నే శ్రీశ్రీ అందించారని తెలిపారు. ఫాసిజం ప్రపంచమంతా, ముఖ్యంగా మన దేశంలో విస్తరించేందుకు యత్నిస్తున్న తరుణంలో శ్రీశ్రీ కవిత్వం మరింత అవసరమైందని తెలిపారు. మనుషులను విభజిస్తున్న ఈ పరిస్థితిలో వర్గ సంఘర్షణతోనే మనిషి మనిషిగా మారతాడని తెలిపారు. హిందూ - ముస్లీం ఘర్షణ జరిగిన ముజఫర్‌నగర్‌లో రైతు ఉద్యమంతో వర్గ సంఘర్షణ వారిని కలిపిందని చెప్పారు. అలాంటి సంఘర్షణకు ఉత్సాహమిచ్చే కవిత్వం రావాలని ఆకాంక్షించారు. సంపద సృష్టికర్తలు శ్రామికులేననే విషయాన్ని జగమంతా చెప్పాలని పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలో సమూహ సమావేశంపై జరిగిన దాడిని సమ్మేళనం తీవ్రంగా ఖండించింది. కార్యక్రమంలో హనీఫ్, జ్వలిత, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు కవితలను చదివి వినిపించారు.

ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్టేషన్ ఘన్‌పూర్, భద్రాచలం ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావులపై అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు ఇవ్వాలనే కేసులో హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ విజయసేనరెడ్డి విచారించారు. ప్రతివాదులైన కడియం, తెల్లం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయ, శాసనసభ కార్యదర్శి, కేంద్ర ఎన్నికల సంఘాలకు నోటీసులు ఇచ్చింది. విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ చేసేందుకు వెళితే అసెంబ్లీలోకి అనుమతివ్వలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు చెప్పినట్టుగా ప్రభుత్వ ప్లీడర్ ద్వారా ఫిర్యాదులను స్పీకర్ ఆఫీసుకు అందజేశామని ఏజీ చెప్పారు. దీంతో హైకోర్టు ప్రతివాదులకు నోటీసులిచ్చింది.



శ్రీనివాసరావు



నామవరపు రాజేశ్వర్‌రావులు

హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ జగన్నగారి శ్రీనివాసరావు, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావులతో మంగళవారం హైకోర్టులో ప్రమాణస్వీకారం చేయిస్తున్న చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే.

ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం

- ఐదు కిలోమీటర్ల మేర వెదజల్లుతున్న లావా, బూడిద
- వేలాదిమంది ప్రజల తరలింపు

మనడో (ఇండోనేషియా) : ఇండోనేషియాలోని మౌంట్ రువాంగ్ అగ్నిపర్వతం బద్దలై పెద్ద మొత్తంలో బూడిదను, లావాను వెదజల్లుతోంది. ఐదు కిలోమీటర్లకు పైగా లావా ప్రవహిస్తోంది. ఈ నెల్లోనే ఈ అగ్నిపర్వతం పలుసార్లు విస్ఫోటనం చెందిందని, ఉన్నత స్థాయి అలర్ట్‌ను జారీ చేశామని అధికారులు తెలిపారు. దీంతో ఆ సమీప ప్రాంతాల నుండి 6వేల మందికి పైగా ప్రజలను ఖాళీ చేయించారు. ఇంకా వేలాదిమందిని తరలించాల్సి వుంది, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి అబ్దుల్ ముహారి పత్రికా సమావేశంలో తెలిపారు. సైన్యం, పోలీసులు ఈ తరలింపు కార్యక్రమంలో పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజలు, అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని, అగ్నిపర్వతం ముప్పు పూర్తిగా తొలగిపోలేదని అగ్నిపర్వత అధ్యయన వ్యవహారాల సంస్థ హెచ్చరించింది.

ఇండోనేషియాలోని ఉత్తర సులవేశి ప్రావిన్స్‌లో వున్న రువాంగ్ అగ్నిపర్వతం స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారు జామున 1.15 గంటలకు విస్ఫోటనం చెందింది. ఆ తర్వాత రెండుసార్లు కూడా లావా, బూడిదను వెదజల్లిందని ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఆకాశంలో దాదాపు ఐదు కిలోమీటర్లకు పైగా ఎత్తున బూడిద మేఘాలు తయారయ్యాయని పేర్కొంది.


పిటిషన్లు డిస్మిస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి లోక్‌సభ సీట్లకు నామినేషన్లు దాఖలు చేస్తే ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారంటూ దాఖలైన మూడు పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పులు చెప్పింది. మెదక్‌లో కల్లు నర్సింలు గౌడ్, నల్లగొండలో వీరబ్రహ్మ రవి, మల్కాజ్‌గిరిలో షేక్ తౌఫీక్ వేసిన నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించడాన్ని ఆ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా పైతీర్పులు వెలువడ్డాయి.

నవచిత్రం

మెప్పించే యాక్షన్ ఎంటర్‌టైనర్



ఆనంద్ దేవరకొండ

"బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్‌లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం.

ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈనెల 31న సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. సరికొత్త కంటెంట్‌తో ఈ సమ్మర్‌లో అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఈ సినిమా ఎంటర్‌టైన్ చేయనుందని, ఈ సమ్మర్‌లో మరో బ్లాక్‌బస్టర్ మూవీ అవుతుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేశారు. ఆనంద్ దేవరకొండ, ప్రగతి శ్రీవాస్తవ, కరిష్మా, వెన్నెల కిషోర్, జబర్దస్త్ ఇమాన్యుయల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కాస్ట్యూమ్ డిజైనర్ : పూజిత తాడికొండ, ఆర్ట్: కిరణ్ మామిడి, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్, సినిమాటోగ్రఫీ: ఆదిత్య జవ్వాడి, సంగీతం - చేతన్ భరద్వాజ్, కొరియోగ్రఫీ: పొలాకి విజయ్, కో-ప్రొడ్యూసర్ -అనురాగ్ పర్వతనేని

సర్‌ప్రైజ్ చేసే కంటెంట్ ఉంది



జె.ఎస్.మణికంఠ

సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ప్రసన్న వదనం'. డైరెక్టర్ సుకుమార్ అసో సియేట్‌గా పని చేసిన అర్జున్ వై కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జెఎస్ మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈనెల 3న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో నిర్మాత జెఎస్ మణికంఠ మీడియాతో ముచ్చటించారు.

"కలర్ ఫోటో, ఫ్యామిలీ డ్రామా' చిత్రాలకు సహ నిర్మాతగా చేశాను. ఓ స్నేహితుడి ద్వారా ఈ కథ నా దగ్గరకి వచ్చింది. సుకుమార్ దగ్గర దర్శకుడు అర్జున్ పని చేశారు. తను చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. సుహాస్‌కి వినిపిస్తే ఆయనకి కూడా నచ్చింది. అలా ప్రాజెక్ట్ మొదలైంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చేలా సినిమా చేశాం. నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. బిజినెస్ పరంగా లాభాల్లో ఉన్నాం. మైత్రీ, హోంబలే లాంటి పెద్ద సంస్థలు ఈ సినిమాని విడుదల చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా ఫేస్ బ్లైండ్ నెస్ కాన్సెప్ట్‌తో వస్తుంది. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ సినిమాలో ఇప్పటికీ రాలేదు. ఇది అన్నీ వర్గాల ప్రేక్షకులని అలరించేలా ఉంది. చివరి వరకూ సర్‌ప్రైజ్ అయ్యే కంటెంట్ ఉంది. ఇలాంటి కాన్సెప్ట్ సినిమాలు ఇతర భాషల్లో కూడా విడుదల చేస్తారు. మేం కూడా అదే ప్రయత్నాల్లో ఉన్నాం. తమిళంలో ఓ పెద్ద సంస్థ నుంచి మంచి ఆఫర్ వచ్చింది. డబ్బింగ్ చేయాలా లేక రిమేక్ చేయాలా అనేది చర్చిస్తున్నాం. సుహాస్ తెలుగు పరిశ్రమకి అదృష్టం. తనపై కొత్తకథలు వర్క్ అవుట్ అవుతున్నాయి. తను చాలా క్రమశిక్షణ గల నటుడు. నిర్మాతలకు, దర్శకులకు కంఫర్టబుల్‌గా ఉంటాడు. తనతో వర్క్ చేయడం చాలా మంచి అనుభవం. ఈ సినిమా తప్పకుండా మా అందరికీ మంచి సినిమా అవుతుంది' అని తెలిపారు.

బ్రహ్మచారి రిలీజ్‌కి రెడీ



మల్లేశం, స్వప్న

అద్వితీయ ఎంటర్‌టైనర్స్ బ్యానర్‌పై రాంభూపాల్ రెడ్డి నిర్మాతగా నర్సింగ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'బ్రహ్మచారి'. ఏఎన్నార్, కమల్ హాసన్ లాంటి మహామహులు నటించిన 'బ్రహ్మచారి' టైటిల్‌తో వచ్చిన సినిమాలు బాగా సక్సెస్ అయినట్లే తెలంగాణ యాసలో వస్తున్న పర్‌ఫెక్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందింది. యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే మల్లేశం హీరోగా నటించిన ఈ చిత్రం ఈనెల 10న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర్‌శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని చిత్ర యూనిట్‌కు విషెస్ తెలియజేశారు. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, సీనియర్ డైరెక్టర్ చంద్ర మహేశ్ తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

హీరో గుంట మల్లేశం మాట్లాడుతూ, 'నేను ఒగ్గుకథ కళాకారుణ్ణి. అలాంటి నన్ను నర్సింగ్ ఆర్టిస్ట్ చేశాడు. ఇలాంటి మంచి కామెడీ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు. ఈనెల 10న విడుదలయ్యే ఈ సినిమా ఎలా ఉంటుందో చెప్పేందుకు ఇదొక శాంపిల్ మాత్రమే. మా సినిమా టీమ్‌ను ఆశీర్వదించాల్సిందిగా ప్రేక్షకులందరినీ కోరుతున్నా' అని అన్నారు. 'ఈ సినిమా తీయడానికి కథ చెప్పేటప్పుడు చాలా నేచురల్‌గా అనిపించింది. ఊళ్లో రచ్చబండ వద్ద మాట్లాడుకునేలా ఉంది. సినిమా తీశాక చాలా అద్భుతంగా వచ్చింది. ఈ చిత్రాన్ని నాలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నాం. ఈ సినిమా మంచి హిట్ అయితే మరిన్ని సినిమాలు తీసే ప్రోత్సాహం లభిస్తుంది. ప్రేక్షకులంతా ఈ సినిమాను హిట్ చేయాలని కోరుతున్నా' అని నిర్మాత రాంభూపాల్ రెడ్డి చెప్పారు.

ఆటలు

ఐపీఎల్‌లో నేడు
చెన్నై X పంజాబ్
వేదిక : చెన్నై, రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

పంత్‌కు పిలుపు

- దూబె, శాంసన్, చాహల్‌కు చోటు
- టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టు ఎంపిక

ఐసీసీ టైటిల్ వేటలో దశాబ్ది నిరీక్షణకు తెరదించగల గెలుపు గుర్రాలు సిద్ధం. 2024 టీ20 ప్రపంచకప్‌లో పోటీపడే భారత జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనుండగా.. రిషబ్ పంత్, సంజు శాంసన్, శివం దూబె, చాహల్‌లు జట్టులో చోటు సాధించారు. ఈ మేరకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ మంగళవారం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది.





నవతెలంగాణ-అహ్మదాబాద్

ఉత్కంఠ వీడింది. నిరీక్షణకు తెరపడింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన భారత టీ20 ప్రపంచకప్ జట్టును మంగళవారం ప్రకటించారు. అహ్మదాబాద్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన సీనియర్ సెలక్షన్ కమిటీ, బోర్డు కార్యదర్శి జై షా వరల్డ్‌కప్ గెలుపు గుర్రాలను ఎంపిక చేశారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో భారత్‌ను ఫైనల్స్‌కు చేర్చిన రోహిత్ శర్మకే మరోసారి సారథ్య పగ్గాలు దక్కాయి. హార్దిక్ పాండ్య వైస్ కెప్టెన్సీ బాధ్యతలు చూసుకోనున్నాడు. తీవ్ర రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకున్న యువ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్.. సుమారు రెండేండ్ల తర్వాత భారత జట్టులోకి వచ్చాడు. యువ ఆల్‌రౌండర్ శివం దూబె సహా సంజూ శాంసన్, మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ వరల్డ్‌కప్ జట్టులో నిలిచారు. వెస్టిండీస్, అమెరికా సంయుక్త ఆతిథ్యంలో ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ జూన్ 2 నుంచి ఆరంభం కానుండగా.. టీమ్ ఇండియా వేట జూన్ 5న ఆరంభం కానుంది. గ్రూప్ దశలో ఐర్లాండ్, పాకిస్థాన్, యుఎస్‌ఏ, కెనడాలతో భారత్ ఢీకొట్టనుంది.

ఐపీఎల్ స్టార్స్‌కు దక్కని చోటు : ఐపీఎల్ 17వ సీజన్లో వీరోచితంగా ఆడుతున్న కుర్రాళ్ల ప్రదర్శనను సెలక్షన్ కమిటీ పరిగణనలోకి తీసుకోలేదు. యుఎస్‌ఏ, కరీబియన్ దీవుల పిచ్‌ల స్వభావం, అక్కడ రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలను బేరీజు వేసుకుని 15 మంది ఉత్తమ ఆటగాళ్లను ఎంపిక చేశారు. బ్యాటింగ్ లైనప్‌లో



కెప్టెన్ రోహిత్ శర్మకు తోడుగా యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా రానున్నాడు. విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌లో రానున్నారు. రెండో వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ ఎంపికయ్యాడు. పేస్ ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్య, శివం దూబె జట్టులో నిలువగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా నిలిచారు. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ ఎంపికయ్యారు. జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ స్పెషలిస్ట్ పేసర్లుగా జట్టులో నిలిచారు. రిజర్వ్ ఆటగాళ్లుగా నలుగురిని ఎంపిక చేశారు. ప్రత్యామ్నాయ ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్, లోయర్ ఆర్డర్‌లో రిజర్వ్ ప్లేయర్‌గా రింకూ సింగ్ నిలువగా.. ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్‌లు రిజర్వ్ పేస్ బౌలర్లుగా ఎంపికయ్యారు.

మే 2న మీడియా ముందుకు! : ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో పోటీపడే భారత జట్టుపై మాట్లాడేందుకు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ మీడియా ముందుకు రానున్నారు. మే 3న వాంఖడేలో ముంబయి ఇండియన్స్, కోల్‌కత నైట్‌రైడర్స్ మ్యాచ్ ఉండగా.. ముందు రోజు మే 2న ముంబయిలో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు మీడియా సమావేశం ఉంటుందని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజు శాంసన్, హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శివం దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్. (రిజర్వ్ ప్లేయర్స్ : శుభ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్).

ఆదుకున్న నేహల్, డెవిడ్

- విజృంభించిన లక్నో బౌలర్లు
- ముంబయి ఇండియన్స్ 144/7

లక్నో : లక్నో సూపర్‌జెయింట్స్ బౌలర్లు పంజా విసిరారు. పవర్‌ప్లేలోనే విజృంభించిన బౌలర్లు ముంబయి ఇండియన్స్ టాప్ ఆర్డర్‌ను కకావికలం చేశారు. నెహాల్ వదేరా (46, 41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు), టిమ్ డెవిడ్ (35 నాటౌట్, 18 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) ఆదుకోవటంతో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 144 పరుగులు చేసింది.

తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన ముంబయి ఇండియన్స్‌కు నిప్పులు చెరిగే బంతులతో సూపర్‌జెయింట్స్ బౌలర్లు స్వాగతం పలికారు. రోహిత్ శర్మ (4), సూర్యకుమార్ యాదవ్ (10), తిలక్ వర్మ (7) సహా హార్దిక్ పాండ్య (0) తొలి ఆరు ఓవర్లలోనే డగౌట్‌కు చేరుకున్నారు. ఓపెనర్



ఇషాన్ కిషన్ (32)తో కలిసి నేహల్ వదేరా (46) ఐదో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నిర్మించాడు. డెత్ ఓవర్లలో టిమ్ డెవిడ్ (35 నాటౌట్, 18 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) మెరవటంతో ముంబయి ఇండియన్స్ గౌరవప్రద స్కోరు సాధించింది. లక్నో బౌలర్లలో మోషిన్ ఖాన్ (2/36), స్టోయినిస్ (1/19), నవీన్ ఉల్ హక్ (1/15), మయాంక్ యాదవ్ (1/31), రవి బిష్ణోయ్ (1/28) రాణించారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886